PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రతి శుక్రవారం | కొత్త సీరియల్స్‌తో వ్యంగ్య చిత్రాలతో తాజా సమీక్షలతో వెలువడుతున్నది. | తప్పక చదవండి

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ప్రముఖ సాంఘిక పత్రిక
భారతి
చదవండి

ANDHRA PATRIKA — Regd. No H/HD 221—Licenced to Post without Prepayment — హైదరాబాదు — గురువారం — 14-10-82 — సంపుటం: 69 — సంచిక: 191 — పుటలు: 8 — వెల: 50 పైసలు — ★ HYDERABAD EDITION

ప్రాంతీయభావోద్వేగాలు దేశ ప్రగతికి అవరోధం: రాజీవ్

విశాఖపట్టణం, అక్టోబరు 13:
దేశం ప్రగతిపథంలో ముందుకు సాగటానికి కావలసిన శక్తులన్నీ మెరుగైన, బలీయమైన ప్రభుత్వాన్ని సమకూర్చగలిగినది ఇందిరా కాంగ్రెస ఒక్కటే అని పార్లమెంట్ సభ్యుడు శ్రీ రాజీవ్‌గాంధీ అన్నారు.

ఇక్కడి రైల్వే స్టేడియం మైదానంలో జరిగిన పెద్దబహిరంగ సభలో ప్రసంగిస్తూ దేశప్రగతిని దెబ్బతీసే ప్రాంతీయ భావోద్వేగాలకు లొంగిపోరాదని ప్రజలను ఆయన ఉద్బోధించారు.

ముఖ్యమంత్రి శ్రీ విజయ భాస్కర రెడ్డితో కలిసి ఇక్కడికి వచ్చిన శ్రీ గాంధీకి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది.

స్వాగతం ఇచ్చిన ప్రముఖులో రాష్ట్ర మంత్రులు శ్రీ రోశయ్య, సన్యాసి వాయుడు, విశాఖజిల్లాపరిషత్ అధ్యక్షుడు ద్రోణంరాజు సత్యనారాయణ మొదలైన వారున్నారు.

విమానాశ్రయం నుంచి స్టేడియం వరకూగల రోడ్డు కిరుప్రక్కల పెద్ద సంఖ్యలో జనం నిలబడారు. వారు రాజీవ్‌కి జయజయధ్వానాలతో స్వాగతం పలికారు.

దేశం ముందుకు సాగాలంటే ఇంటా బయటా ప్రశాంతమైన వాతావరణం అవసరమని శ్రీ రాజీవ్ తమ ప్రసంగంలో అన్నారు.

దేశంలో అరాజకం వ్యాపించడానికి, ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆయన విమర్శించారు.

సమస్యల పరిష్కారానికి వక్రమార్గాల నవలంబించాలని విధులపేట పడరాదని ఆయన ప్రతిపక్షాలకు హితవు చెప్పారు.

దేశ ప్రగతికి అడ్డొస్తున్న ప్రధాన సమస్య జనాభా సమస్య అని ఆయన అన్నారు.

గత30ఏళ్ళలో దేశంఎంతో ప్రగతిసాధించినజనాభా రెట్టింపు కావడంతో పరిస్థితి యథాతథంగానే వున్నదని ఆయన వివరించారు. కటుంబ నియంత్రణను పాటించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజలంతా సమైక్యంగా నిలిచి, దేశాన్ని సరైన పథంలో ముందుకు నడిపించాలని ఆయన కోరారు.

రాత్రింబవళ్ళు కరువు పరిస్థితులను ప్రస్తావించి, కరువు పరిస్థితిని ఎదుర్కొనేందుకు అవసరమైన సహాయమంతా వస్తుందని, సహాయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన అన్నారు.

విశాఖ ఉక్కు కర్మాగారంలో స్థానికులకు ఉద్యోగాల విషయం ప్రస్తావించి, స్థానికులకు తగినంతగా ఉద్యోగాలివ్వడంలేదని తమకు చెప్పారని, శిక్షణపొందిన వారు లభించనందున బయటివారికి ఉద్యోగాలిచ్చామంటే తాము అర్థం చేసుకోగలమని అయితే ఎక్కువ ఉద్యోగాలు స్థానికులకు లభించాలని శ్రీ రాజీవ్‌గాంధి అన్నారు.

విశాఖలో పెద్ద ఓడరేవు, యితర పరిశ్రమలు వున్నాయని, పారిశ్రామికంగా ఈ ప్రాంతాన్ని శీఘ్రగతిని అభివృద్ధి పరచవచ్చునని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కర రెడ్డి మాటాడుతూ, ప్రధాని శ్రీమతి గాంధికి, ఇందిరాకాంగ్రెస అండగా నిలిచిన సామాన్య ప్రజల అభ్యున్నతికి శీఘ్రగతిని 20 అంశాల కార్యక్రమాన్ని అమలు జరిపేందుకు తోడ్పడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి రాష్ట్రంలో కరువుపరిస్థితిని ప్రస్తావించి, ఆగస్టువరకు వర్షాలే పడలేదని, నవంబరు, డిశంబరు మాసాలలో వర్షాలు పడకపోతే కరువుపరిస్థితి చాలా తీవ్రరూపం దాలుస్తుందన్నారు. రాయలసీమ కరువుప్రాంతాలను దిద్దుబాటుపని, అక్కడ మంచినీరు లభించడం. పశువులకు మేత సమస్యగా వుందని, ఈ సమస్యను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ఈ ఏరికే పెద్దఎత్తున దిద్దుబాటుచర్యలు చేపడుతుంది. రైతుల నుండి బుణాల వసూలును వాయిదా వేయడం జరిగిందన్నారు.

ప్రజల కష్టాలను తగ్గించేందుకు ప్రభుత్వం సాధ్యమైనదంతా చేస్తుందని ముఖ్యమంత్రి హామీయిచ్చారు.

ఈనెలాఖరకు మంచినీటి పథకాన్ని కల్పించేందుకు రు 2 న్నర కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ రాజీవ్‌గాంధి ఆంగ్ల ప్రసంగాన్ని రాష్ట్ర హోంమంత్రి శ్రీ కె. రోశయ్య తెలుగులోకి అనువదించారు.

ముఖ్యమంత్రి శ్రీ విజయ భాస్కర రెడ్డి, శ్రీ రాజీవ్‌గాంధి ప్రభృతులు యిక్కడి నుండి హెలికాప్టర్‌లో తునికి బయలుదేరి వెళ్లారు.

తుని బహిరంగసభలో మాట్లాడుతూ, దేశాభివృద్ధికి ప్రజలు ప్రభుత్వంలో కలిసి మెలసి పని చేయాలని శ్రీ రాజీవ్‌గాంధీ ఉద్బోధించారు. 100 ఏండ్లుగా దేశసేవ చేస్తున్న కాంగ్రెసు పార్టి ప్రారంభించిన సంక్షేమ కార్యక్రమాలపట్ల ప్రజలు అసక్తి చూపాలని ఆయన అన్నారు.

అంతకుముందు శ్రీ రాజీవ్ గాంధి అమలాపురం సభలో ప్రసంగించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో, 28 లక్షల ఎకరాల బంజరు భూములు బలహీనవర్గాల వారికి పంపిణీ చేయడం జరిగిందని, రాష్ట్రంలో పేదలకు ఇళ్లు నిర్మించామని అన్నారు.

శ్రీ రాజీవ్ గాంధి (ఎం. పి.), ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కర రెడ్డి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ వి హనుమంతరావు తదితరులు బుధవారం జంట నగరాల లోని మురికి వాడలలో పాదయాత్ర జరిపినప్పటి చిత్రం.

సంజయ్ విచార్‌మంచ్‌లో చేరేందుకు పలువురు మాజీ మంత్రుల యోచన?

హైదరాబాదు, అక్టోబరు 13:
ప్రస్తుత రాష్ట్ర మంత్రులు కొందరు, మాజీ మంత్రులు కొందరు సంజయ్ విచార్‌మంచ్‌లో చేరనున్నట్లు మంచ్ అధ్యక్షుడింగ్ కన్వీనర్ శ్రీ యస్. జె. మిశ్రా బుధవారం నాడు ఇక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు. శ్రీ మిశ్రా గత మూడు రోజులుగా నగరంలో మకాం చేసి వున్నారు.

కొందరు మంత్రులు, మాజీమంత్రులు తమకు సంప్రదించారని, తమను కలిసిన కొందరు మంత్రులు కాంగ్రెస్ (ఐ)లో తమకు స్వేచ్ఛ లేనందున ఊపిరాడనట్లు అనిపిస్తున్నదని చెప్పారని శ్రీ మిశ్రా తెలిపారు. "మంచ్" సాగిస్తున్న కార్యకలాపాల దృష్ట్యా వారు తమలో చేరుతారని ఆయన అన్నారు.

ఈ మూడు రోజుల్లో శ్రీ అంజయ్య, శ్రీ వెంకటాస్ ప్రభుత్వంలో మంత్రులుగా వున్న పలువురు తనను సంప్రదించారని, "మంచ్"కు తమ మద్దతు ప్రకటించారని ఆయన చెప్పారు.

శ్రీమతి మేనకాగాంధీ వచ్చేనెల మధ్యలో హైదరాబాద్, రెండు లేదా మూడు తెలంగాణా జిల్లాలో పర్యటిస్తారని, అక్కడ్నుంచి రాయలసీమలో కరువు బాధిత ప్రాంతాలను సందర్శిస్తారని శ్రీ మిశ్రా ప్రకటించారు. శ్రీమతి మేనక పర్యటన అనంతరం రాష్ట్రంలో "మంచ్" బలపడగలదని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వము, ఉత్తరాది రాష్ట్రాల్లోని కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వాలు "మంచ్"కార్యకలాపాలను వేధిస్తున్నాయని అయితే ఇందువల్ల తమకు ప్రజల సానుభూతి పెరుగుతున్నదని శ్రీ మిశ్రా అన్నారు.

"రాష్ట్రంలో లోక్‌దల్ స్థాపన ఉద్దేశ్యం లేదు"

లోక్‌దళ్ (చరణ్‌సింగ్) ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. యస్. మిశ్రా బుధవారంనాడు నగరంలో ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో తమపార్టీ విధానం నెలకొల్పే ప్రతిపాదనలేదని, శ్రీ లచ్చన్న నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ లోక్‌దళ్‌కు పూర్తి మద్దతు ఇస్తామని తమపార్టీ నిర్ణయించిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌దళ్ స్థాపన సంకల్పం తమకు లేదని, ఆంధ్రప్రదేశ్‌లో తమ పార్టీ ఏర్పడుతుందని ఆయన అన్నారు.

దేశంలో కాంగ్రెస్ (ఐ) పాలన అంతరించి ఆంధ్రప్రదేశ్ మాదిరి ఇతరుకు మారుతుందని శ్రీ మిశ్రా జోస్యం చెప్పారు. రాష్ట్రంలో సమ్మిశ్రప్రభుత్వాలు ఏర్పడేందుకు ప్రధాన కారణం వ్యక్తిగతమైన కలహాలు, వ్యక్తిగత వాయకత్వాలకు రాష్ట్రం ఆవాసస్థానమని ఆయన అన్నారు.

1980 నుండి లో జరిగే కాంగ్రెసు శతవార్షికోత్సవాలలో పార్టీ పాతకాపులకు స్థానం లేకపోవడాన్ని శ్రీ మిశ్రా విమర్శించారు. కాంగ్రెస్ (ఐ) పార్టి పాతికేళ్ళపండుగలో ఈ ఉత్సవాలను నిర్వహించి తలపెట్టిందని ఆయన అన్నారు. వీరు తమదోరణి మార్చుకొనకపోతే అనేకానేక పార్టీలలోవున్న కాంగ్రెసు వాదులందరిలో కలవికట్టుగా ఈ ఉత్సవాలను తామే నిర్వహించవలసి రావచ్చునని శ్రీ మిశ్రా అన్నారు. కాంగ్రెసు శతవార్షిక ఉత్సవాలు పార్టి ఉత్సవాలు కాదని, జాతియోత్సవాలని ఆయన చెప్పారు.

మండల్ నివేదికపై నిర్ణయానికి త్వరలో ముఖ్యమంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 13
మండల్ కమిషన్ నివేదిక అమలులో ప్రభుత్వం జాప్యం చేస్తున్నదనే అనుమానం అక్కర్లేదని హోంమంత్రి శ్రీ పి.సి. సేథి రాజ్యసభలో హామీ ఇచ్చారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేసి ఈ నివేదికపై ఒక తుది నిర్ణయం గైకొంటామని ఆయన చెప్పారు.

ఈ అంశంపై రాజ్యసభలో అందు గాటలపాటు బుధవారం నాడు చర్చ జరిగింది. శ్రీ సేథి తమ సమాధానంలో కలేల్కర్ కమిషన్ నివేదికలో రెండు వేల వెనుకబడిన కులాలున్నట్లు పేర్కొనగా, మండల్ తన నివేదికలో 3,743 వెనుకబడిన కులాలున్నట్లు పేర్కొన్నారని ఈ విషయంలో రాష్ట్రాల నుండి స్పష్టీకరణలు అందవలసి వున్నదని అన్నారు.

మండల్ కమిషన్ పేర్కొన్న కులాలకు, అనేక రాష్ట్రాలు పేర్కొన్న కులాల జాబితాలకు పొంతన లేకుండా వున్నదని కూడా మంత్రి చెప్పారు.

కొన్ని రాష్ట్రాలు వెనుకబడినతనాన్ని విస్మరించడానికి ఆర్థికసోమతుసూత్రాన్ని పరిగణనలోకి తీసుకున్నాయని మండల్ కమిషన్ దీనిని గుర్తించలేదని, ఈ అంశంకూడా పరిశీలించవలసి వున్నదని శ్రీ సేథి అన్నారు. మండల్ నివేదిక అమోదంలో జాప్యం చేయడంలేదని, సాధ్యమైనంత త్వరలో వారి అభిప్రాయాలు తెలుసుకోనేందుకే రాష్ట్రాలకు వ్రాయడమేగాక, మరొకసారి గుర్తు కూడా చేశామని ఆయన తెలిపారు, అంగీకరించనని ఆయన అన్నారు.

రాజ్యసభలో కూడా బీహార్ ప్రెస్ బిలు ప్రసారానికు ప్రతిపక్షం ప్రయత్నించింది. బిల్లుకు ఆమోదం తెలుపవలసిందిగా ప్రభుత్వం రాష్ట్రపతికి సలహా ఇచ్చిందా అని ఆ పక్షం ప్రశ్నించింది. అయితే దీనికి సమాధానం రాలేదు.

లోక్‌సభలో హోంశాఖ సహాయ మంత్రి శ్రీ వెంకటసుబ్బయ్య ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ 1979-1982 మధ్యకాలంలో ఢిల్లీలో 21393 మంది పిల్లలు తప్పిపోయారని, వీరిలో 10909 మంది మాత్రమే దొరికారని చెప్పారు.

పిల్లల అపహరణపట పక్షులు పెరిగిపోవడం ఆందోళనతో ప్రధాని కూడా పాలుపంచుకున్నారు. పిల్లలనే విక్రయిస్తే నిషేధిస్తే పరిస్థితి మెరుగుపడవచ్చునని ఆమె సూచించారు.

ఉన్నతవిద్యాలయాలలో ఆ వి పీ తి, అక్రమ పక్షపాతం, కులతత్వం, రాజకీయాలు పెరిగిపోవడంపట్ల లోక్‌సభలో ఒక తీర్మానంపై జరిగిన చర్చలో సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు.

లోక్‌సభలో వాకౌట్

బీహార్ ప్రెస్‌బిల్లుకు నిరసనగా పార్లమెంట్‌లో మంగళవారం జరిగిన ఘర్షణల పర్యవసానంగా వస్తున్న ఒక ప్రతిపక్షయం, పి. కే చెట్టిలు తగిలినందుకు నిరసనగా లోక్‌సభనుంచి బుధవారం యావత్తు ప్రతిపక్షం వాకౌట్ చేసింది.

ఈ అంశాన్ని ప్రస్తావించనందుకు స్పీకర్ అనుమతించలేదు. హోంమంత్రితో తాను ఈ సంగతి మాటాడతానని, ఇది ఒక రాష్ట్ర వ్యవహారమయినందున చర్చకు విరుద్ధంగలదు అన్నారు.

విశాఖ ఉక్కు కర్మాగారంలో స్థానికులకు ఉద్యోగాల విషయం ప్రస్తావించి, స్థానికులకు తగినంతగా ఉద్యోగాలివ్వడంలేదని తమకు చెప్పారని, శిక్షణపొందిన వారు లభించనందున బయటివారికి ఉద్యోగాలిచ్చామంటే తాము అర్థం చేసుకోగలమని అయితే ఎక్కువ ఉద్యోగాలు స్థానికులకు లభించాలని శ్రీ రాజీవ్‌గాంధి అన్నారు.

విశాఖలో పెద్ద ఓడరేవు. యితర పరిశ్రమలు వున్నాయని, పారిశ్రామికంగా ఈ ప్రాంతాన్ని శీఘ్రగతిని అభివృద్ధి పరచవచ్చునని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కర రెడ్డి మాటాడుతూ, ప్రధాని శ్రీమతి గాంధికి, ఇందిరాకాంగ్రెస అండగా నిలిచిన సామాన్య ప్రజల అభ్యున్నతికి శీఘ్రగతిని 20 అంశాల కార్యక్రమాన్ని అమలు జరిపేందుకు తోడ్పడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి రాష్ట్రంలో కరువుపరిస్థితిని ప్రస్తావించి, ఆగస్టువరకు వర్షాలే పడలేదని, నవంబరు, డిశంబరు మాసాలలో వర్షాలు పడకపోతే కరువుపరిస్థితి చాలా తీవ్రరూపం దాలుస్తుందన్నారు. రాయలసీమ కరువుప్రాంతాలను దిద్దుబాటుపని, అక్కడ మంచినీరు లభించడం. పశువులకు మేత సమస్యగా వుందని, ఈ సమస్యను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ఈ ఏరికే పెద్దఎత్తున దిద్దుబాటుచర్యలు చేపడుతుంది. రైతుల నుండి బుణాల వసూలును వాయిదా వేయడం జరిగిందన్నారు.

ప్రజల కష్టాలను తగ్గించేందుకు ప్రభుత్వం సాధ్యమైనదంతా చేస్తుందని ముఖ్యమంత్రి హామీయిచ్చారు.

ఈనెలాఖరకు మంచినీటి పథకాన్ని కల్పించేందుకు రు 2 న్నర కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ రాజీవ్‌గాంధి ఆంగ్ల ప్రసంగాన్ని రాష్ట్ర హోంమంత్రి శ్రీ కె. రోశయ్య తెలుగులోకి అనువదించారు.

ముఖ్యమంత్రి శ్రీ విజయ భాస్కర రెడ్డి, శ్రీ రాజీవ్‌గాంధి ప్రభృతులు యిక్కడి నుండి హెలికాప్టర్‌లో తునికి బయలుదేరి వెళ్లారు.

తుని బహిరంగసభలో మాట్లాడుతూ, దేశాభివృద్ధికి ప్రజలు ప్రభుత్వంలో కలిసి మెలసి పని చేయాలని శ్రీ రాజీవ్‌గాంధీ ఉద్బోధించారు. 100 ఏండ్లుగా దేశసేవ చేస్తున్న కాంగ్రెసు పార్టి ప్రారంభించిన సంక్షేమ కార్యక్రమాలపట్ల ప్రజలు అసక్తి చూపాలని ఆయన అన్నారు.

అంతకుముందు శ్రీ రాజీవ్ గాంధి అమలాపురం సభలో ప్రసంగించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో, 28 లక్షల ఎకరాల బంజరు భూములు బలహీనవర్గాల వారికి పంపిణీ చేయడం జరిగిందని, రాష్ట్రంలో పేదలకు లక్షలాది ఇళ్ళు నిర్మించామని అన్నారు.

వారాంతంలో ఆస్పత్రి నుండి రాష్ట్రపతి డిశ్చార్జి

న్యూయార్క్, అక్టోబరు 13:
టెక్సాస్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్సానంతరం కోలుకుంటున్న భారత రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్‌ను ఈ వారాంతంలో ఆస్పత్రి నుండి డిశ్చార్జి చేస్తారని తెలుస్తోంది.

శ్రీ జైల్‌సింగ్ హూస్టన్ హోటల్‌లో 10 రోజులు గడుపుతారని భారత అధికారి ఒకరు చెప్పారు.

రాష్ట్రపతి ఆరోగ్య పరిస్థితి యిప్పుడు నిలకడగా వుందని ఆస్పత్రి ప్రతినిధి చెప్పారు

సార్వత్రిక సమ్మె: ప్రభుత్వరంగ సంస్థల సిబ్బంది నిర్ణయం

హైదరాబాద్, అక్టోబరు 13:
కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సార్వత్రికసమ్మెకు పిలుపు ఇచ్చాలని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగుల యూనియన్ అఖిలభారత సమన్వయ కమిటీ నిర్ణయించింది. నగరంలో మంగళ, బుధవారాలు జరిగిన ఈ సమన్వయ ఎ ఐ. టి. యు సి., బి. యం. ఎస్ రాష్ట్రీయ సమితి కాంగ్రెస్, హిందూ మజ్దూర్ సభ వాయకులు పాల్గొన్నారు.

నవంబరు 2న ఢిల్లీలో జరిగే కార్మికసంఘాల జాతీయ ఉద్యమకమిటీ సమావేశం "సమ్మె" తేదీ నిర్ణయిస్తుంది.

నోబుల్ శాంతి బహుమతి

ఓస్లో, అక్టోబరు 13:
1982 నోబుల్ శాంతి బహుమతిని స్వీడన్‌కు చెందిన శ్రీమతి అల్వామిర్ దాల్‌కు, మెక్సికో మాజీ విదేశాంగ మంత్రి శ్రీ అల్ఫాన్సో గార్సియా రోబుల్స్‌కు యిస్తున్నట్లు నార్వేజియన్ నోబుల్ కమిటి ప్రకటించింది.

బహుమతి మొత్తాన్ని వీరిద్దరు పంచుకుంటారు. ఇద్దరూ అణ్వస్త్ర నిరాయుధీకరణకు ప్రచారం చేసిన వారే.

రక్షణ రంగంలో భారత్-ఫ్రాన్స్ సహకారం

న్యూఢిల్లీ అక్టోబరు 13
ఫ్రెంచి రక్షణమంత్రి శ్రీ చార్లెస్ హెర్ను రక్షణరంగంలో సహకారానికాలవై కేంద్రనాయకులతో రెండు రోజుల చర్చలు జరిపిన అనంతరం ఈ రోజు ఉదయం బెంగుళూరువెళ్ళారు.

విమానాశ్రయంలో ఆయన విలేకరులతో మాటాడుతూ రక్షణ రంగంలో సహకారంగురించి తాను అత్యంత స్నేహపూర్వకమైన చర్చలు జరిపినట్టు చెప్పారు.

అయితే ఉభయదేశాలు సహకరించుకోగల క్షేత్రాలేమిటో చెప్పడానికి ఆయన నిరాకరించారు.

రక్షణమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్, రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కె. పి. సింగదేవ్, త్రివిధదళాధిపతులు రక్షణమంత్రిత్వశాఖ సీనియర్ అధికారులు తదితరులు శ్రీ హెర్నుకు విడ్కోలిచ్చారు.

శ్రీ వెంకట్రామన్ తర్వాత పి.టి.ఐ, విలేకరితో మాట్లాడుతూ శ్రీ హెర్ను పర్యటన అత్యంత ఫలప్రదమైనట్టు చెప్పారు.

రక్షణ రంగంలో అనేక విషయాలలో ముఖ్యంగా మిరేజ్ విమానాలు, ఆయుధాలు మందుగుండు సామాగ్రి సేకరణకు సంబంధించిన విషయాలలో సహకారానికి ఉభయులు దేశాలు అంగీకరించినట్టు శ్రీ వెంకట్రామన్ తెల్పారు.

రక్షణ రంగంలో భారత్‌కు సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడంపై పరస్పరం సమాచారాన్ని తెలియజేసుకోవడం జరిగిందని, ఇందులో మిరేజ్ విమానాలు, భారత్ కావాలనుకునే ఇతర ఫ్రెంచి విమానాల సేకరణ గురించి మాటాడుకోవడం జరిగిందని ఆయన చెప్పారు.

మిరేజ్ విమానాలే కాకుండా భారత నౌకాదళానికి సూపర్ హ్యూమా శేతిక రకం హెలికాప్టర్లను కూడా సరఫరా చేయడానికి ఫ్రాన్సు ప్రతిపాదన చేసినట్టు తెలుస్తున్నది.



పోలీసు ఎస్కార్టు ఇవ్వడం చాలా కష్టం అంటున్నారు. పోని నడగలు లేకుండా ప్రయాణం చేయకూడదూ!

★ స్వేచ్ఛావిపణిలో పురుష వీర్యం

పురుష శుక్రాన్ని బాంకుల ద్వారా నంపిణీ చేస్తే అది వ్యాపారంగా మారి మగపురుగులు అవసరం లేకుండా పోతుందని కొలంబియా విశ్వవిద్యాలయం జూలజీ ప్రొఫెసర్ అయిన ప్రగాఢమ్ హెచ్చరించారు. ఈ విధమైన బాంకు వ్యాపారాన్ని ఆర్థికపరంగా ఏం జరుగుతుందో తెలుసా? అడవళ్ళు బజారుకి పెడుతున్నట్టుగా వెళ్ళి బాంకులో దూరి వారికి కావలసిన లక్షణాలతో ఏ కనుపు కావాలో అందుకు తగిన వీర్యాన్ని కొని పెంచనే కృత్రిమ గర్భోత్పత్తి చేయించుకొని వచ్చారని ప్రొఫెసర్ ప్రగాఢం శ్రీలంక హేతువాదుల సభలో అందరినీ హడలగొట్టారు.

★ డయేరియాకి తల్లిపాలు

పిల్ల విరేచనాలు (డయేరియా) అని చెప్పి పిల్లలను పస్తు పెట్టడం అంత మంచిదికాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. కరువు కాలంగా ఉంటే సరి ఏ మందూ అక్కర్లేదనే నమ్మకానికి శాస్త్రీయ శాస్త్ర కృత్యాధారం లేదుపొమ్మన్నాడు ఓ పుణుడు. అసలు పౌష్టికాహారం లోపం వల్లనే డయేరియా రావడానికి కారణం అంటున్నారు. సరియైన ఆహారం ఇవ్వడం వల్ల ఎన్నో ఇతర లోపాలు సవరించబడితాయి డయేరియా వచ్చిన పిల్లలకి తల్లిపాలు శ్రేయం తల్లి పౌందర్యపోషణకంటే బిడ్డసంరక్షణ ముఖ్యం.

★ స్వర్గానికి వీసా కల్పిస్తారా

ఆహార పదార్థాలు "ఏ నూనెలో చేశారు, ఏ వస్త్రం వాడారు" అనే విచికిత్స లేకుండా హోటళ్ళలో నానా గడ్డీ తింటూ ఉంటాయి కొన్ని సరవృక్షాలు అట్లానే ఇటులు ముందు నీలు వీసా విస్తరించిలో జాప్యానికి కూడా సహించడానికి ఓర్పులేని దోసు టాబులు ఏ సారాయి ఎటా తయారయిందో అని ఆలోచిస్తూ కూర్చోరు అలిపార్ జిల్లాలో 20 గ్రామాల్లో వంతర్వణకి అన్నటు సారా తయారుచేసే అటిలు ఉన్నాయి ఏది ఎక్కువ మత్తు కలిగిస్తుందో దానిని విచక్షణబుద్ధి లేకుండా కలుపుతారు. అక్కడి డి. డి. టి. లాంటి హానికరమైన రసాయనాన్ని రంగరించి సీసాల కెక్కిస్తారట. అది రాగినవాళ్ళలో చాలామంది స్వర్గంలో విహరిస్తూ అక్కడే ఉండిపోయారట.

★ ప్రేయసి భర్త శత్రుతుల్యుడు

వర్షపరీ 18 కి. మీ. దూరాన వున్న మర్‌ఫర్‌లో 18 సంవత్సరాల నవవధువు పాలిమా భర్త అయూబ్‌ని ఆమె ప్రేమికుడు ముగ్గురు హోంగా హత్యచేసిన సహచారం అందింది.

అందిన సమాచారం ప్రకారం ఈ ముగ్గురు హంతకులలో వివాహానికి పూర్వం పాలిమా అక్రమ సంబంధం కలిగివుండేదనీ, వీళ్ళంతా ఇరవై సంవత్సరాలవారేనని, హతుడు పాలిమా భర్తకూడ ఇరవై సంవత్సరాలవారేనని తెలిసింది. పోలీసులు హంతకులని అరెస్టుచేశారు. (హి.స.)

నవభారత యువ నాయకుడు

రాజీవ్‌గాంధి

రాష్ట్ర పర్యటన
కార్యక్రమం వివరాలు

★

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ కె. విజయభాస్కర రెడ్డి
అధ్యక్షత వహించెదరు.

15 అక్టోబరు 1982
శుక్రవారము

★ సూర్యాపేట
బహిరంగ సభ ఉదయం 10 గంటలకు

★ వరంగల్
బహిరంగ సభ మధ్యాహ్నం 2-30 గం.కు

★ హైదరాబాదు
నగరంలో పాదయాత్ర
సాయంత్రం 5 గం. నుండి 6-30 గం. వరకు

సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని సభలను జయప్రదం చేయ ప్రార్థన!
కాంగ్రెసు కార్యకర్తలు వెంటనే కార్యోన్ముఖులు కావాలని మనవి చేస్తున్నాము.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి (ఐ)

పోస్టు నెం. 863

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — రహదార్లు మరియు భవనముల శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు (ర - భ), కర్నూలు సర్కిలు, కర్నూలువారి కార్యాలయం

టెండరు నోటీసు నెం. 14/82.83 తేది 1-10-82

ఈ దిగువ తెలిపిన పనుల నిమిత్తం లంప్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపైన సూపరింటెండింగ్ ఇంజనీరు (ఆర్. & బి.) కర్నూలు వారిచే అర్హత గల రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లు మరియు పేరు ప్రఖ్యాతులు గల కంపెనీల నుండి ఆయా పనులకు ఎదురుగా తెలిపిన తేదీలలో మధ్యాహ్నం 3-00 గంటల వరకు సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. టెండర్లు అదేరోజు సాయంత్రం 3-30 గంటలకు సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి చేతగాని, వారి అనుమతి పొందిన వారిచేత గాని తెరవబడును. టెండరుదారులు లేదా టెండరుదారులచే నియమించబడిన ప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడుదురు.

: గమనికలు :

1. ఈ క్రింద కనబరచిన టెండరు షెడ్యూల్స్ కొరకు టెండరు పెట్టుకొనే దరఖాస్తు ఫారము ధరకే టెండరు చేయడానికి అర్హతలు నిరూపించే కాంట్రాక్టర్‌గా నమోదైయిన ధృవ పత్రము జతపరచవలెను.

2. టెండరు షెడ్యూల్ కొరకు పంపబడ్డ దరఖాస్తులను 7వ కాలములో ఆయా పనులకు ఎదురుగా ఉదహరించిన సైకమును 5వ కాలములో కనబరిచిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ర. భ.) డివిజన్ పేరిట "882 ప్రజాపనుల రెండవ సెక్షన్ III" జమలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ట్రెజరీలో జమ కట్టి పత్రరు వారు వారి దరఖాస్తులలో తప్పకుండా జతపరచవలయును. టెండరు పత్రములు ఖరీదు కాల్ డిపాజిట్లు రూపములో గాని మరియు ఇతరత్రైన డిపాజిట్లు రూపములో గాని అంగీకరించబడవు. ఏ పరిస్థితులలోను ఒకసారి చెల్లించిన టెండరు షెడ్యూల్స్ పైకము వాపసు చేయబడదు.

3. ప్లాన్‌లు మరియు స్పెసిఫికేషన్‌లతో టెండరు డాక్యుమెంట్లను సదరు క్రింది సంతకందారుని కార్యాలయంనుండి ఆఫీసు పని వేళల యందు 9వ కాలములో కనబరచిన రేటులో పొందవచ్చును. టెండరు షెడ్యూల్స్ ఎట్టి పరిస్థితులలోనూ పోస్టు ద్వారా పంపబడవు.

4. (3) వ కాలములో కనబరిచిన దరావత్తు సొమ్మును 5వ కాలములో పైన ఉదహరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ర. భ.) పేరిట "843 సివిల్ డిపాజిట్సు — I అదర్ డిపాజిట్సుకు జమ కట్టి వచ్చిన చలాన్‌ను టెండరుకు జతపర్చవలయును. చెక్కులు అంగీకరించబడవు. 4వ కాలములో కనబరిచిన సొమ్మును కాన్సు డిపాండు డ్రాఫ్టు ద్వారా గాని ప్రథమ శ్రేణి బ్యాంకు గ్యారంటీ ద్వారా గాని అగ్రిమెంటు వ్రాయు సమయమున జమపరచ వచ్చును. రహదారి పనులకు గాను చీఫ్ ఇంజనీరు, రహదార్లు గారికి గాని, బిల్డింగు పనులకుగాను చీఫ్ ఇంజనీర్, బిల్డింగు శాఖ వారికి గాని ఒకేసారిగా 1,00,000 రూపాయల దరావత్తు సొమ్ము కట్టి తదనుగుణ పనులపాలాలు పొంది వున్నవారు, 3వ కాలములో కనబరిచిన దరావత్తు సొమ్ములో 2/3 వ వంతు కట్టిన చాలును.

5. ఆలస్యమయినగాని ప్రథమ దరావత్తు జతకుండా కాని సమర్పించబడిన టెండర్లు భద్రపరచబడి నిరాకరించబడును.

6. ఏ అవాంతర కారణములచేతనైనను టెండర్లు స్వీకరించు తేదీన కార్యాలయము మూయబడిన యెడల టెండర్లు తిరిగి కార్యాలయము పని చేయు రోజున నిర్దేశింపబడిన వేళ ముందు స్వీకరింపబడును.

7. సూపరింటెండింగ్ ఇంజనీరు (రహదార్లు మరియు భవనముల శాఖ), కర్నూలు వారు ఏ టెండరు అంగీకరించు లేక అన్ని టెండర్లను యే కారణము నుదహరింపకయే నిరాకరించుటకు సర్వాధికారము కలిగి యున్నారు.

వరుస నెం.	పని పేరు	ధరావత్తు సొమ్ము మొత్తం: టెండరులో పాటు చలాన లేదా డి. డి.	ధరావత్తు సొమ్ము మొత్తం: అగ్రిమెంటు సమయంలో చలాను లేదా డి.డి. లేదా బ్యాంకు గ్యారంటీ	టెండరు షెడ్యూలు ఖరీదు & దరావత్తు సొమ్ము డిపాజిట్ చేయవలసిన ఎగ్జిక్యూటివు ఇంజనీర్	పని పూర్తి చేయవలసిన కాలము	సేల్సుటాక్సుతో సహా పాటు ఒకటింటికి టెండరు డాక్యుమెంటు ఖరీదు	టెండర్లు అంగీకరించుటకు గడువు తేదీ	టెండరు డాక్యుమెంట్లు అమ్మకం తేదీ	టెండర్లు స్వీకరించు తేదీ	టెండరు చేయుటకు అర్హులైన తరగతి సివిల్ కాంట్రాక్టర్సు
1	2	3	4	5	6	7	8	9	10	11
1)	కాల్వ బేతంచెర్ల బనగానపల్లి రహదారి నందు కాలక్రమముగా మరల చేయు మరమత్తులు కి.మీ. 0/0 నుండి 16/0.	రూ. 13500	రూ. 9000	ఎగ్జిక్యూటివు ఇంజనీరు (ఆర్ & బి) నంద్యాల.	9 నెలలు	రూ. 52.15	9.11.82	16.11.82 & 17.11.82	23.11.82	II తరగతి & అపైన తరగతులు
2.	కాల్వ బేతంచెర్ల బనగానపల్లి రహదారి నందు కాలక్రమముగా మరల చేయు మరమత్తులు కి. మీ. 16/0 నుండి 36/2.	7650	5100	—డిటో—	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
3.	నెల్లూరు బళ్లారి బాంబే రహదారి నందు కాలక్రమముగా మరల చేయు మరమత్తులు కి. మీ. 220/2 నుండి 234/0.	13500	9000	—డిటో—	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
4.	నెల్లూరు బళ్లారి బాంబే రహదారి నందు కాలక్రమముగా మరల చేయు మరమత్తులు కి. మీ. 234/0 నుండి 248/0.	12000	8000	—డిటో—	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
5.	కోయిలకుంట్ల జమ్మలమడుగు రహదారి నందు కాలక్రమముగా మరల చేయు మరమత్తులు కి. మీ. 15/0 నుండి 30/8.	7500	5000	—డిటో—	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	III తరగతి & అపైన
6.	చిత్తూరు కర్నూలు రహదారి నందు కాలక్రమముగా మరల చేయు మరమత్తులు కి. మీ. 249/0 నుండి 265/0.	8550	5700	—డిటో—	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
7.	ఒంగోలు నంద్యాల రహదారి నందు కాలక్రమంగా మరల చేయు మరమత్తులు కి. మీ. 159/0 నుండి 182/6.	9000	6000	—డిటో—	డిటో	డిటో	10.11.82	18.11.82 & 19.11.82	24.11.82	II తరగతి & అపైన
8.	చిత్తూరు కర్నూలు రహదారి నందు కాలక్రమంగా మరల చేయు మరమత్తులు కి. మీ. 291/0 నుండి 307/0.	9000	6000	—డిటో—	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
9.	నంద్యాల తిమ్మనాయుని పేట రహదారి కి.మీ. 51/4 నుండి 53/8 నందు మళ్లింపు రహదారిలో కి. మీ. 0/0 నుండి 2/280. అత్యవసరమైన మరమత్తులు చేయుట.	4500	3000	—డిటో—	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	III తరగతి & అపైన
10.	నంద్యాల తిమ్మనాయుని పేట రహదారి నందు కాలక్రమముగా మరల చేయు మరమత్తులు కి. మీ. 21/0 నుండి 35/0.	5250	3500	—డిటో—	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
11.	కర్నూలు గుంటూరు రహదారినందు కాలక్రమంగా మరల చేయు మరమత్తులు కి. మీ. 50/0 నుండి 70/0.	4500	3000	—డిటో—	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
12.	బనగానపల్లి పాణ్యం రహదారినందు కాలక్రమంగా మరలచేయు మరమ్మత్తులు కి. మీ. 0/0 నుండి 26/6.	13500	9000	—డిటో—	డిటో	డిటో	11.11.82	19.11.82 & 20.11.82	25.11.85	II తరగతి & అపైన
13.	ప్యావలి బనగానపల్లి గౌరాలపల్లి రహదారి నందు కాలక్రమముగా మరల చేయు మరమత్తులు కి. మీ. 28/0 నుండి 56/0.	10500	7000	—డిటో—	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
14.	అళ్లగడ్డ అహోబిలం రహదారి నందు కాలక్రమముగా మరల చేయు మరమత్తులు కి. మీ. 0/0 నుండి 15/0.	3000	2000	—డిటో—	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	IV తరగతి & అపైన
15.	అళ్లగడ్డ అహోబిలం రహదారి నందు కాలక్రమముగా మరల చేయు మరమత్తులు కి. మీ. 15/0 నుండి 31/2.	6000	4000	—డిటో—	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	III తరగతి & అపైన
16.	ముక్కనూల్ జోకు రహదారినందు కాలక్రమంగా మరలచేయు మరమత్తులు కి. మీ. 0/0 నుండి 16/8.	7500	5000	—డిటో—	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
17.	బనగానపల్లి కొలిమిగుండ్ల రహదారి నందు కాలక్రమముగా మరల చేయు మరమత్తులు కి. మీ. 10/0 నుండి 36/0.	6750	4500	—డిటో—	డిటో	డిటో	12.11.82	20.11.82 & 22.11.82	26.11.82	డిటో
18.	అళ్లగడ్డ నుద్దవల్లి రహదారి నందు ఉపరితలము బాగు చేయుట కి. మీ. 0/0 నుండి 7/2.	5400	3600	—డిటో—	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
19.	సిమెంటు నగరు అమ్మరాజుపల్లి రహదారి నందు కాలక్రమముగా మరల చేయు మరమ్మత్తులు కి.మీ. 0/0 నుండి 6/8.	4950	3300	—డిటో—	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
20.	నంద్యాల మహానంది రహదారి నందు కాలక్రమముగా మరల చేయు మరమ్మత్తులు కి.మీ. 0/0 నుండి 14/0.	7500	5000	—డిటో—	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
21.	నంద్యాల తిమ్మనాయుని పేట రహదారి నందు కాలక్రమముగా మరల చేయు మరమ్మత్తులు కి. మీ. 35/0 నుండి 39/2.	7500	5000	—డిటో—	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
22.	నంద్యాల తిమ్మనాయుని పేట కి మీ. 46/4 నుండి 47/4 నందు లోడ్డు డామ్‌కు అత్యవసర మరమ్మత్తులు.	3000	2000	—డిటో—	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	IV తరగతి & అపైన

(సం) కె. వెంకటనారాయణ,
సూపరింటెండింగు ఇంజనీరు, (ర. భ.) కర్నూలు.

DIPR No. 1907/Advt/C2/82

వరంగల్ జిల్లాలో తెలుగుదేశం జోరు

వరంగల్, అక్టోబరు 13: తెలుగుదేశం నాయకుడు శ్రీ ఎన్.టి. రామారావు వరంగల్ జిల్లాలో మూడు రోజులపాటు జరిపిన పర్యటన ఈ జిల్లలో తెలుగు దేశం పార్టీకి ఒక ఊపు ఇచ్చింది. కాంగ్రెస్ (ఐ) పార్టీ నాయకులు తమ తమ బలాబలాల సమీక్షలు జరపడానికి చొరవ చూపాయి.

గ్రామాలలో కాంగ్రెస్ (ఐ) పార్టీకి ఉన్న ఆదరణ తగ్గిన భావాలేవీ తెలియకుండా శ్రీ ఎన్టీఆర్ పర్యటన సమావేశాలకు విపరీతంగా హాజరైన జనసమ్మర్దం ఇం. కాం. మద్దతుదారులలో గుబులు రేపింది.

ఈ రకమైన పాత్రికి మంచి స్పందన లభించిన తెలుగు దేశంలో చేరడం ములుగులో ఇం. కాం. కార్యకర్తల్ని ఏ. వెంకట్ రెడ్డి రామారావు పార్టీలో కలిపేసింది. వరంగల్ జిల్లాలో చెప్పుకోతగ్గ సంఘటన.

ఆయా ప్రాంతాల ప్రజలను ఆకట్టుకోవడానికి వీలైన వివాదాస్పద అంశాలను ఎన్టీఆర్ ప్రస్తావన సాగింది. మూడవ రోజులో అగి వ్యవసాయ కూలీలతో మాట్లాడుతూ మద్యపాన నిషేధంతోనూ ముప్పుటి చదువు గీతకార్మికుల బాగోగులు పరిరక్షించడం వంటి హామీలు చేశారు. ఈ పర్యటనలో ఎన్టీఆర్ ప్రసంగాలు ప్రజలను ఆకట్టుకున్నవి. ఇందులో ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ఆడవారు పాల్గొనడం విశేషం. ఈ సమావేశాలకు ప్రజల సంఖ్యను మించి పోయింది. శ్రీమతి ఇందిరా సమావేశాలకు ప్రజల సంఖ్యను మించి పోయింది. శ్రీమతి సంఖ్య పెరగడం మరో విశేషం.

రామప్ప ఎత్తిపోతల్లో శ్రీ సమ్మయ్య ఇం. కాం. పార్టీకి అధ్యక్షుడు పనిచేస్తూ ఉండగా కొండపల్లి సత్యనారాయణ ఏ. పి. సి. సి (ఐ) అధ్యక్షుడు శ్రీ అమీనుద్దీన్ (పార్టీ మెంబర్ పిట్టుకు) కు లభించిన ఆహ్వానం మేరకు తిరుగుతున్నారు. ఏదో ఏమైనా అధికారం లేకపోయినా శ్రీ హనుమంతరావు కాంగ్రెస్ (ఐ) ల ఒక పెద్ద బలం అన్న నానుడి ఇంకా నెలకొని ఉన్నదని కార్యకర్తలు అంటున్నారు.

తెలుగుదేశంలో చేరిక

హైదరాబాద్, అక్టోబరు 13: నగరంలోని కార్వాన్ నియోజకవర్గంలోని దహింపురి నుండి తెలుగు దేశం కార్యకర్తలు యువకుడు అయిన శ్రీ మేకల రాజేందర్ ఆధ్వర్యంలో సుమారు 400 లకు పైగా తెలుగు దేశంలో చేరారు.

ఈ సందర్భంగా దహింపురి తెలుగు దేశం లోకి కార్యకర్తలు ఎన్నడూ గా ఎన్నికయ్యారు.

శ్రీ ఆనంద్, పురుషోత్తం ఆధ్వర్యంలో శ్రీ తెలుగుదేశం ఉపాధ్యక్షుడు శ్రీ రాజేందర్ కార్యకర్తల్ని శ్రీ ఈశ్వర్‌లాల్ కోశాధికారి.

వేలం ప్రకటన

గురుజానపల్లి సాల్ట్ ఫ్యాక్టరీ, గురుజానపల్లి పోస్టు (వయా) కాకినాడ, తూ.గో. జిల్లా పిన్-607003 లో దిగువ తెల్పిన విధంగా డిపార్టుమెంటులో అదికంగా వున్న/నిరుపయోగమైన బిల్డింగ్స్ కొనంగోలుకై బహిరంగ వేలం సూపరింటెండెంట్ ఆఫ్ పోల్టు, పెనుగూడూరు సర్కిల్ వారిచే తమ ఆఫీసులో 25-10-1982 నాడు ఉ 11 గం.కు జరుగును.

1. వర్కింగ్ ఆఫీసు బిల్డింగ్ సెమీ పక్కా ట్యాంక్ లాట్రిన్ తోపాటు.
2. ఫ్యాక్టరీ ఆఫీసుకు జంటించివున్న డ్రైయింగ్ షెడ్ లాట్రిన్.
3. ప్లాట్‌ఫారం-II పై గల చెక్ వెయిమెంట్ కం మెషిన్ షెడ్.

ఆసక్తిగల పాటదారులు ధరావత్తు సొమ్ము క్రింద రూ. 500 ను వేలంలో పాల్గొనకముందే జమకట్టవలెను. విజయము పొందిన పాటదారుడుషాటమొత్తంలో 50% సొమ్ముకు పాట ముగిసిన వెంటనే జమకట్టవలెను. ఇతర వివరాలు మరియు వేలం నెబుక్కు ఇతర షరతులు సూపరింటెండెంట్ ఆఫ్ పోల్టు, పెనుగుదురు పోల్టు వర్కిల్, గురుజానపల్లి పోస్టు (వయా) కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా నుండి పని దినాలలో 23-10-82 వరకు పొందవచ్చును.

davp 563(209)82

కదిరి మునిసిపాలిటీ వేలము నోటీసు

కదిరి మునిసిపాలిటీ వారి సంత మార్కెటు వద్ద గల మునిసిపల్ షాపు రూములు 1, 2, 5, 6 మరియు 11 నెంబర్లు గలవి 3 సం.ములు అనగా 1.11.82వ తేది నుండి 31.10.85వ తేది వరకు గుత్తకు తీసుకొను పాక్కునను 20.10.82 తేదీన ఉదయం 11గం.కు మునిసిపల్ ఆఫీసునందు మునిసిపల్ కమిషనరు గారిచే గాని లేదా వారి అనుమతి పొందినవారిచే గాని బహిరంగముగా వేలము వేయబడును. వేలము నందు పాల్గొను వారు ఒక్కొక్క రూముకు రూ 100లు ధరావత్తును వేలమునకు ముందుగా పురపాలక సంఘ కార్యాలయమునందు చెల్లించి తగు పత్రాన్ని ధృవ పత్రములను 3 దినముల ముందుగా దాఖలు చేసి వేలమునందు పాల్గొనవలెను. నష్టపు వేలమునకు సంబంధించిన వివరములు ఈ కార్యాలయము పని చేయు వేళలందు తెలిసికొనవచ్చును.

కదిరి 4-10-82 (సం) జె. బూషన్న కమిషనర్.

నేవల్ సైన్సు అండ్ టెక్నాలాజికల్ లేబొరేటరీ

విశాఖపట్నం - 530003.

బహిరంగ టెండరు నెం. NSTL/301/ST/OT/EE/19.

"డీజిల్ కంట్రోల్ వాటర్ జనరేటర్ సెట్టు"ను స్థాపించుటకు డిజిసి & డి/ మిలిటరీ మరియు ఇతర ప్రభుత్వ శాఖల జాబితాలో గల అనామతు కాంట్రాక్టర్లు నుండి డైరెక్టరేట్ సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు డాక్యుమెంట్లకు గాను రు.10ను డైరెక్టర్, నేవల్ సైన్సు & టెక్నాలాజికల్ లేబొరేటరీ, విజ్ఞాననగర్, విశాఖపట్నం - 530006 పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మురాలీనగర్, విశాఖపట్నం పై డిమాండు డ్రాఫ్టు గా పంపి పొంది వెళ్లగలరు. 30.10.82 తేదీ వరకు పొందవచ్చును.

davp 681(96)/82

ది ఆల్ ఇండియా ఆర్య వైశ్య సమాజంవారి ప్రకటన

రిజిస్టర్డు ఆఫీసు: 123, నేతాజీ సుభాష్‌చంద్ర బోస్ రోడ్, మద్రాసు-600001

ఆర్య వైశ్య భగవత్ భక్తులందరకు తెలియజేయడం విమనగా పై సమాజంవారు (తిరుపతి) తిరుమలలో లేదా 17-10-82 మొదలు 25-10-82 వరకు జరుగు శ్రీవారి 2వ బ్రహ్మోత్సవమును తదియారాధన (లేక) సమారాధన 17.10.82 ఆదివారం మొదలు 25.10.82 సోమవారం వరకు పై సమాజంవారి రామానుజకూటము నందు 9 రోజులు రెండు వేళలు జరుపబడును. గాన ఆర్యవైశ్య స్త్రీలు, పురుషులు యావన్మంది విచ్చేయ వలసిందిగా కోరుచున్నాము.

వందలు పనులు చేయుటకు ఐయిటి ఉద్యోగులకు సమాజం గుమాస్తాలను గాని, మరి మా ఇలాకాలోని ఎవ్వరినీ పంపించ లేదు.

ప్రస్తుతము ఉండు సామగ్రి ధరలు విపరీతముగా పెరిగి ఉన్నవి. కొంటెట్టి భక్తులు విరాళములు ధారాళముగా ఇవ్వగోరుదము. కనుక విరాళములు నొసంగుదలచి పై అడ్రసుకు పంపించవలెను.

గౌరవ కార్యదర్శి: నాదెళ్ళ ఆనందంశెట్టి
అధ్యక్షులు: డా. చీతిరాల రంగనాథ శెట్టి
గౌరవ కార్యదర్శి: నాదెళ్ళ అదికేశవులు గుప్త

భారత ప్రభుత్వము — దేశీయాంగ మంత్రిత్వ శాఖ

సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమి

హైదరాబాదు — 500052.

ఈ అకాడమి లో 13 మంది సీనియర్ ఉద్యోగాలకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ఉద్యోగాలు తాత్కాలికమైనవి. అయితే నిరవధికంగా కొనసాగవచ్చును. షెడ్యూల్డ్ కులాల/తెగల వారి ఒక్కొక్కరికి నాలుగు చోప్పున ఖాళీలు కేటాయించబడినవి. వయస్సు: 18 నుండి 25 సం. వరకు ఎస్.టి / ఎస్ తెగల విషయంలో నిబంధనల ప్రకారం గరిష్ట వయో పరిమితి సడలించవడ్డది. జీతపు స్కేలు: రు. 196-232. అన్ని చేరి షుమారు రు. 495 80 (హెచ్ ఆర్ ఎ లో చేరి) వస్తుంది. ఏ విధమైన విద్యార్హత అర్హతలు నిర్దేశించబడలేదు. పదిన మరియు అపర్యాప్తగల అభ్యర్థులు తిన్న కాగితం పై దరఖాస్తులు అడిషనల్ ఎస్.పి. పి. పి. పోలీసు అకాడమీ, హైదరాబాదు 500252 వారికి 1982 అక్టోబరు 20 నాటికి చేరునట్లు పంపవలెను. ఆ పిమ్మట ఏ విధమైన దరఖాస్తు తీసుకోబడదు.

davp 561(312)/82

THE FERTILIZER CORPORATION OF INDIA LIMITED

Ramagundam Unit
(A Govt. of India Undertaking)

Advt. No. R/2/82

కావలెను

షెడ్యూల్డు కులం/షెడ్యూల్డు తెగలకై కేటాయించబడివున్న ఈ క్రింది ఉద్యోగాలకు తగిన అభ్యర్థులు కావలెను.

క్ర. నెం.	ఉద్యోగము పేరు	జీతం స్కేలు	కేటాయించబడిన ఖాళీల సంఖ్య: షె. కు.	షె. తెగ
1.	సీనియర్ ఆపరేటర్	700-1140	—	1
2.	జూనియర్ ఆపరేటర్	500-805	—	1*
3.	స్టోర్ కీపర్ (స్త్రీలు)	500-805	—	1
4.	క్లెరికల్ గ్రేడు III	410-604	—	1
5.	ఆపరేటర్ ట్రెయినీ	నెలకు స్టయిఫండ్ రు. 250	21	11
6.	టెక్నీషియన్ ట్రెయినీ (Instn.)	-డిటో-	—	3
7.	సైరో క్లర్క్ ట్రైనీ	-డిటో-	3	2

* ఒక్క షె. తెగ అభ్యర్థులు లభించని పక్షంలో షె. కులం వారిచే భర్తీ చేయబడును.

అర్హతలు, అనుభవం మరియు వయస్సు:

ఉద్యోగం నెం. 1:

పిఎస్ కెమిస్ట్రీ మరియు లెక్కలతో బి ఎస్‌సి. లేదా మొదటి తరగతి బాయిలర్ అటెండెంటు సర్టిఫికేటుతో పాటు మెకానికల్ / ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ నందు డిప్లొమా. అభ్యర్థులు ఆటోమాటిక్ కంబస్షన్ కంట్రోల్‌తో హైప్రెషర్ వర్కింగ్ కోల్ ఫైర్డ్ బాయిలర్స్ నిర్వహణ యందు కనీసం 3 ఏండ్ల అనుభవం గల్గి వుండవలెను. యూనిట్ కంట్రోల్ బోర్డ్ మరియు ఆటోమేటిక్ స్వయంగా నిర్వహించుటలో అనుభవం గలవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. డిమినరలైజేషన్ ప్లాంటు మరియు వాటర్ ట్రీట్‌మెంటు ప్లాంటు నిర్వహణలో అనుభవము వుంటే మంచిది. అయితే తప్పనిసరిగా వుండవలసిన అవసరం లేదు.

గమనిక: 1) అభ్యర్థులు తాము పని చేస్తున్న బాయిలర్లు టాలుకు పూర్తి స్పెసిఫికేషన్ వివరాలు, మరి వీటిని నిర్వహణల స్వభావం తాలూకు సంక్షిప్త వివరాలు తెలపవలెను.

2) తక్కువ ప్రెషర్ గల బాయిలర్లో పని చేస్తున్న వ్యక్తులు పరిగణనలోకి చేయబడవలసిన లేదు.

స్టీమ్ జనరేషన్ ప్లాంటులో మొదటి తరగతి బాయిలర్ అటెండెంట్ సర్టిఫికెట్ అప్ కాంపిటెంసీ కలిగి వున్నవారు ప్రత్యేక అలవెన్సు పొందడానికి అర్హులు.

వయస్సు: 40 ఏండ్ల లోపు.

ఉద్యోగం నెం. 2;

కాపర్స్ / లేథ్రు / ప్లాస్టిక్స్ నందు పట్టభద్రులై టూల్రూమ్, కౌంటర్, స్టోర్ కీపింగ్ నందు బి. టి. ఎం / బి. టి. యూనిట్ మెకానిక్ / వెల్డింగ్ నందు. అనుభవం రికార్డింగ్ మెషిన్ విషయంలోను. 2/3 మంది అభ్యర్థులు అనుభవం. కంప్యూటింగ్ & అకౌంటింగ్ మెషిన్‌పై అనుభవం వున్నచో ప్రాధాన్యత వుంటుంది. టైపరైటింగ్/స్టెనోగ్రఫీ మరియు ఆఫీసు మాన్యువల్ పనిలో పరిచయం కోరబడినది.

వయస్సు: 40 యేండ్లకు లోపు.

ఉద్యోగం నెం 3:

అభ్యర్థులు సరిగంగలో గ్రేడ్ "ఎ" సర్టిఫికేటు పొంది వుండాలి. లేదా తమ పేర్లను ఏదైనా స్టేట్ నర్సింగ్ రిజిస్టర్‌లో నమోదు చేసుకుండాలి. మిడ్‌వైఫరీ శిక్షణ పొందిన నర్సులకు మరియు ఆపరేషన్ థియేటర్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత యివ్వబడును.

వయస్సు: 30 యేండ్లకు లోపు.

ఉద్యోగం నెం. 4:

అభ్యర్థులు తెలుగు/హిందీ/ఉర్దూ మాట్లాడగలిగి వుండాలి. లేదు హెవీ వెహికిల్ డ్రైవింగు లైసెన్స్ పొంది వుండాలి. కనీసం ఆయిదు ఏండ్ల అనుభవము వుండవలెను.

ఉద్యోగం నెం. 5:

బి. యస్‌సి. ఎం. పి. సి./మెకానికల్ ఇంజనీరింగులో డిప్లొమా / ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు నందు డిప్లొమా / కెమికల్ ఇంజనీరింగులో డిప్లొమా.

వయస్సు: 29 యేండ్లకు లోపు.

ఉద్యోగం నెం. 6:

బి. ఎస్‌సి. (ఎం పి సి)లేదా ఎలెక్ట్రికల్ లేదా ఇన్‌స్ట్రుమెంటేషన్ లేదా ఎలెక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగు నందు డిప్లొమా.

వయస్సు: 29 యేండ్లకు లోపు.

ఉద్యోగం నెం. 7:

అభ్యర్థి పట్టభద్రుడై వుండాలి. షార్ట్‌హ్యాండ్ నందు పరిజ్ఞానం వుంటే ప్రాధాన్యత ఇవ్వబడును.

వయస్సు: 35 యేండ్లకు లోపు.

నెంబరు 1 నుండి 4 వరకు గల ఉద్యోగాలకు జీతం కాకుండా నిబంధనల ప్రకారం కాంట్రిబ్యూటరీ ప్రావిడెంట్ ఫండ్, రిటైర్‌మెంట్ గ్రాట్యుయిటీ, ఫామిలీ పెన్షన్ స్కీమ్, లీవ్ ట్రావెల్ కన్సెషన్ వంటి సౌకర్యాలు కూడా వుండును. అర్హత గల్గి ఈ రంగంలో అనుభవం గలవారి విషయంలో హెచ్చు ప్రారంభ జీతం ఇవ్వబడును.

పైపు చేసిన దరఖాస్తు నందు (ఎ) దరఖాస్తు చేసిన ఉద్యోగం. (బి) పూర్తి పేరు. (సి) తండ్రి పేరు (డి) ప్రస్తుతపు చిరునామా (ఇ) శాశ్వత చిరునామా (ఎఫ్)వయసు, పుట్టిన తేది, (జి) అర్హతలు (హెచ్)అనుభవం, నిర్వహించిన పనుల వివరాలు (తేదీలతో సహా) మరియు పొందిన జీతంతో సహా. (ఐ) ఎస్. సి/ఎస్.టి.లకు చెందినవారా? (జె) నివాస రైల్వే స్టేషన్ తెలుపుతు సర్టిఫికేట్ల/పోస్టు వోయర్స్ తో కూడ ఆటెస్టెడ్ కాపీలతో పాటుగా ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారికి ఫెర్టిలైజర్ సిటీ పోస్టాఫీసు నందు చెల్లింపబడుచున్న రు. 1.25 లకు క్రాసు చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరును జతపర్చి చీఫ్ పర్సనల్ ఆఫీసర్, ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, రామగుండం యూనిట్ పి. ఒ. ఫెర్టిలైజర్ సిటి 505210జిల్లా: కరీంనగర్, ఆంధ్రప్రదేశ్ వారికి తేది 11-11-1982 నాటికి చేరునట్లు పంపవలెను.

ప్రస్తుతం పనిచేస్తున్న అభ్యర్థులు సరియైన మార్గంలో దరఖాస్తు పంపగలరు. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులకు నివాసమార్గంలో రానుపోను రెండవ తరగతి రైలు చార్జీలు చెల్లింపబడును. కవరు పై భాగాన దరఖాస్తు చేసిన ఉద్యోగం పేరు స్పష్టంగా వ్రాయబడిన దరఖాస్తులు మాత్రమే పరిగణనలో పరిశీలించబడతాయి.

లభిస్తున్న అధికారి యొక్క నిర్ణయం మేరకు నిర్ణయించిన అర్హతలు మరియు అనుభవం యొక్క కాల పరిమితి సడలించబడును.

గమనిక:

(క్రమసంఖ్య నెం. 5 నుండి) 7వరకు గల ఉద్యోగాలకు ట్రయినీగా నియమించబడిన అభ్యర్థులు ఒక యేడాది శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత అపరేటర్ గ్రేడు II, టెక్నీషియన్ గ్రేడు II (ఇన్స్ట్రుమెంట్) మరియు స్టెనోగ్రాఫర్లుగా క్రమంగా స్కేలు 500-775 మరియు 500-805 నందు నియమించబడుదురు.

సాలిడారిటీ సహా అన్ని కార్మిక సంఘాలు రద్దు: పార్టీ ఆధిపత్యం పునరుద్ధరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 13

పోలాండ్ పార్లమెంటు గురువారం ఆమోదించిన చట్టంప్రకారం సోలిడారిటీ సహా కొత్త కార్మిక సంఘాలను బహిష్కరించడమే కాకుండా సోలిడారిటీ నాయకులు తమ సభ్యులకు పిలుపునిచ్చారు, విరిండరిసి ప్రభుత్వం నిర్బంధంలో ఉంచింది.

జైలు లేదా జైల్లో నిర్బంధంలో ఉన్నా సోలిడారిటీ నాయకులు ఏమంటి సంతకం చేసి రహస్యంగా బయటికి వచ్చిన లేఖలో ఈ పిలుపు ఇవ్వబడింది. కొత్త యూనియన్‌లలో పాల్గొనే సోలిడారిటీ రద్దును ఆమోదించినట్లే కాగలదని వారన్నారు.

మరికొందరు నాయకులు సమ్మెను 10న సమ్మె జరపాలని, ప్రదర్శనలు నిర్వహించాలని కోరారు.

ఆ లేఖపూర్తి పాఠం మీద సంతకాలు లేవు. అది ఎలా బయటికి వచ్చిందో వెంటనే తెలియరావడంలేదు. అయితే సోలిడారిటీ రద్దును అజ్ఞాతంగా ఉన్న నాయకులు దాదాపుగా ఆమోదించారని అనిపిస్తోంది.

సమ్మెను 10 సోలిడారిటీ యూనియన్ రిజిస్టరయిన రోజు. ఆరోజున సోలిడారిటీ రద్దును విరసంగా సాయంత్రం ఒక గంట సమ్మె చేయాలని, దాని నాయకులు పిలుపునిస్తారు సోలిడారిటీ సభ్యత్వం దాదాపు 10 లక్షలు దాకా ఉంటుంది, ఇంతవరకు వారు పెద్దగా విరసన తెలపలేదు.

ఇద్దరు అధికారుల మధ్య వివాదానికి దారితీసిన పిలేరు హాస్టల్ తనిఖీ

హిందూపట్నం, అక్టోబరు 13

పిలేరులోని ఒకటవ షెడ్యూల్ కులాల వారి హాస్టల్ తనిఖీకి సంబంధించి చిత్తూరు జిల్లా సామాజిక సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ జిల్లా కలెక్టరుకు పంపిన వివేదికపై సబ్ కలెక్టరు శ్రీ వి. తద్భవరావు విమర్శించారు. ఈ హాస్టల్‌ను సబ్ కలెక్టరే సెప్టెంబర్ 22న తనిఖీ చేశారు.

తనిఖీ సమయంలో తాను గ్రామీణ ఉన్నానని, అక్కడివారు బూతులు ప్రయోగించారని డిప్యూటీ డైరెక్టరు చేసిన ఆరోపణలో ఎంత మాత్రం విజం లేదని, ఈ విషయాన్ని రుజువు చేయలేకపోతే ఆయన తమ పదవికి రాజీనామా యిస్తారా అని శ్రీ రావు కలెక్టరుకు పంపిన ఒక వేదికలో ప్రశ్నించినట్లు తెలుస్తోంది. తమపై ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తూ రికార్డులు తిరిగి వార్డెన్‌కు ఇవ్వవలసిందని ఆయన కోరడం హాస్యాస్పదమని పేర్కొన్నారు.

ఈ తనిఖీ వ్యవహారాన్ని సబ్ కలెక్టరు వివరిస్తూ గత 22న ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొని తిరిగి వస్తూ పిలేరులోని హాస్టల్‌ను తనిఖీ చేశారు. రెసిడెన్షియల్ స్కూల్ సహాయంతో తనిఖీ చేశామన్నారు. ఆ సమయంలో వార్డెన్ పిలవలేదు, సర్టిఫికేట్ గాని లేకుండా గైర్‌హాజరయ్యాడని హాస్టల్‌లోని విద్యార్థులు వార్డెన్‌పైకొన్ని ఫిర్యాదులు చేయడంతో అలెగ్జాండర్ సస్పెండ్ చేశారు, ఇతర రికార్డులను తేవలసిందని చెప్పారనీ, కాని రికార్డు ఉన్నగది తాళం తనవద్దలేనని అతడు చెప్పాడని, అందువల్ల అందరి సమక్షంలోను తాను తాళం వగలగొట్టి రికార్డు తనిఖీచేయగా లెక్కకుమించి హెచ్చుగా తియ్యం పిల్లలున్నాయని అన్నారు. హాస్టల్ విద్యార్థులకు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిన పాఠ్యపుస్తకాలు, పెన్సిళ్లు, స్లేటు దుస్తులు మొదలయినవి ఐట్యూడా చేయకుండా వార్డెన్ ఒకముూల పడవేశారన్నారు. ఇదువల్ల వార్డెన్‌పై పొత్తులను దుర్వినియోగం చేశాడనడానికి ఆస్కారం రెర్పరిచినట్లు భావించి అతనిని ఉద్యోగం నుంచి సస్పెండ్ చేస్తూ, జిల్లా కలెక్టరు ఆమోద నిమిత్తం నివేదిక పంపామన్నారు.

ప్రజల సమస్యల గురించి కాక, సొంత విషయాలు తెలుపుకునే నెపంతో తమ బంగాళాలోకి వేళకాని వేళలో ప్రవేశించడానికి అనుమతి ఇవ్వడం లేదనీ, ఆఫీసు వేళలలోనే గాక అవసరాలనుబట్టి రాత్రి వేళ 2 గంటల వరకు వని చేస్తున్నప్పుడు ఆఫీసు విషయాలు చర్చించడానికి గోదరూకి బంగళాలోనికి రావలసినవని లేదనీ, వేళకాని వేళలో వ్యక్తిగత విషయాలు చర్చించడానికి బంగళాకు వచ్చినవారి జాబితా, వారు చర్చించిన విషయాలు, ఇచ్చిన చీటీలు తమవద్ద ఉన్నాయనీ తమ ఈ వైఖరి కొందరు ప్రముఖులకు ఇష్టంలేక అభాండాలు వేస్తున్నారనీ ఆయన అన్నారు. తమ విధిని తాము త్రికరణశుద్ధిగా నిర్వహిస్తున్నామనీ, ఎవరి బెదిరింపులకు, ఒత్తిడులకు లొంగమనీ చెప్పారు.

కడపజిల్లా కరువు గ్రామాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ

కడప, అక్టోబరు 13:

ప్రస్తుత తీవ్రమైన కడప జిల్లాలో విమోచనమూలాల గ్రామాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ సంతృప్తికరంగా సాగుతున్నందుకు రాష్ట్ర నిత్యావసర వస్తువుల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ సీతల్‌సింగ్‌లన్నపై వ్యక్తంచేశారు. దాణీంపేటలోని హాబిటేషన్, గిరిజన సహకార సంఘం గజపీయమైన పని చేస్తోందని ఆయన అభినందించారు. మంచినీటి సమస్యను పరిష్కరించడానికి 600 కొత్త బోరుబావులు తవ్వడానికి ఆదేశాలు ఇచ్చారు. కడప జిల్లాకు మంజూరీ అయినందుకు కూడా ఆయన అనందించారు.

పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వదీక్ష

రాయలసీమలో పరిశ్రమలు అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం దీనతో ఉందని, లైసెన్సులు, పెర్మిట్లు ఇవ్వడంలో జరుగుతున్నజాప్యాన్ని అరికట్టడానికి కాలిసెట్ ఉపసంఘం ఏర్పడిందని లఘుపరిశ్రమల మంత్రి శ్రీ బి. సత్యయ్య ఇక్కడ పత్రికలవారికి తెలియజేశారు.

ప్రాంతీయపారిశ్రామికవేత్తల కేంద్రాన్ని పెంచాల్సిదానికి తాము కృషిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. లింగనవల్లి అప్పిరాయర్ ఎవి ప్రారంభించడానికి అనిసిద్ధంగా ఉన్నాయని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఈసమావేశంలో చెప్పారు. జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజరు శ్రీ బి. ఆర్. సోమయాజులు పర్యటనలో పాల్గొన్నారు.

వ్యక్తుల కంఠస్వరాన్ని గుర్తించే టెలిఫోన్

స్టాక్‌హోం, అక్టోబర్ 13

హడావిడిగా పనిచేసే ఉన్నతాధికారి జీవితం కాస్త సుకరం చేయడానికి ఒక క్రొత్త రకం టెలిఫోన్ తయారు గాడు. సంభాషణ గుర్తుంచుకోవాల్సిన అవసరం వుండదు. తాటిని పెళకిడం కోసం సమయం వృధా చేయనూ అక్కర లేదు. ఎవరితో మాట్లాడాలో ఆ వ్యక్తి పేరు ఆ టెలిఫోన్‌కు చెప్పేస్తే ఇక మిగిలినది అంతా ఆ టెలిఫోనే చూసుకుంటుంది.

'వ్యక్తుల కంఠధ్వని గుర్తింపు' అని ఈ క్రొత్త టెలిఫోన్‌కు పేరు పెట్టారు శ్రీ ఎక్‌సన్. ఈయన స్వీడిష్ టెలిఫోన్ కంపెనీ స్టాక్‌హోం పెట్టాలి కిటాకాల భాగస్వామ్యంతో ఇది రూపొందిన బిడ్డ. ఈ టెలిఫోన్ 3500 పేర్లు గుర్తుంచుకుంటుంది. పేరు చెప్పగానే ఆ వ్యక్తిని పిలుస్తుంది. దానికి ముందుగా ఒక కోడ్ నొక్కాలి. మరొకరిని పిలిచే ప్రమాదం వుండదు.

అయితే దీనిని ప్రసుతం ఇంటర్నేషనల్ టెలిఫోన్ సిస్టంలోనే వాడకం చేయాలి. ఈ క్రొత్త టెలిఫోన్ తన యజమాని ఆదేశిస్తేనే ఎవరి పిలుస్తుంది. మరెవరిమాట వినదట!

స్మగ్లింగ్‌ను గట్టిగా నిరోధించడానికి రాజ్యాంగ సవరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 13

రాజ్యాంగంలో 24 (5) అధికరణాన్ని సవరించకుండా స్మగ్లింగ్ సమస్యను ప్రభుత్వం గట్టిగా ఎదుర్కోడం సాధ్యంగాదని రాజ్యసభకు ఆర్థికమంత్రి శ్రీ ప్రణబ్‌ముఖర్జీ తెలియచేశారు.

విదేశీమారకం పొదుపు, స్మగ్లింగ్ కార్యకలాపాల నిరోధదట్టాన్నిమాత్రమే సవరించడంవల్ల ప్రయోజనం ఉండబోదని సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా ఆయన అన్నారు.

ఈ చట్టంకింద నేరస్తులను నిర్బంధిస్తే కోర్టులనుంచి స్టే ఆర్డర్లు తెచ్చి వారు తప్పించుకుంటున్నారని ఆయన తెలిపారు.

"పంటను తక్కువ దరకు అమ్మేందుకు నిరాకరిస్తేనే రైతులకు గుర్తింపు"

బందరు, అక్టోబరు 13: దేశానికి స్వాతంత్ర్యంవచ్చి 35 సంవత్సరాలు అయినా మన రాష్ట్రానికి ఈనాటికి కూడా న్యాయం జరగడం లేదు. తెలుగు ప్రజలకు న్యాయం చేకూర్చేందుకు తాను ముందుండి నడిపే పోరాటానికి తెలుగు ప్రజలు అండదండలు సమకూర్చాలన్న సమ్మకం నాకు ఉంది. తెలుగుదేశంలోని ప్రతి యువకుడు ఒక కొడవలి పింపితే అని తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ ఎన్. టి. రామారావు చెప్పారు.

రైతుకు వ్యవసాయంలో గిట్టుబాటు ధర లభించడం లేదు. పంట పండించడం విరమించడం లేదా పండిన పంటను తక్కువ ధరకు అమ్మేందుకు నిరాకరిస్తే తప్ప రైతులకు గుర్తింపు రాదన్నారు.

ఎంతో చరిత్ర కలిగిన స్వాతంత్ర్య వీరులు, మహనీయులు జన్మించిన ఈ రాష్ట్రంలోని ప్రజలకు జరుగుతున్న అన్యాయం సహించలేక సినిమారంగంలో అప్పటి అనుభవిస్తున్న ప్రజా సేవ చేయాలన్న ఆదేశనతో ఈ రంగంలోకిదిగాను. అందుకు నా పర్యటనలో తెలుగు ప్రజలు చూపే ఆదరాభిమానాలే నాకు అందదండలుగా అగుపిస్తున్నాయి అని ఆయన అన్నారు. తమ పాలనలో డొనేషనులు వసూలు చేసే విద్యాసంస్థలను రద్దు చేస్తామన్నారు. వర కట్నం దురాచారాలు పోవాలంటే స్త్రీలకు ఆస్తులలో సమాన హక్కులు కావాలి. అందుకు తమ పార్టీ పూనుకుంటుంది. మానభంగాలకు ఉరిశిక్షలు విధించబడతాయన్నారు.

దేశంలో కొందరు మోతుబరులు బయలు దేరి ధన సేకరణ చేసి కొంత తాము తిని కొంత నాయకులకు చెల్లించుతున్నారని ఈ దళారీలు ఆట తాము కట్టిస్తామని అన్నారు.

తెలుగు ప్రజల అండదండలు చాలా కాలంగా ఇస్తున్నా శ్రీమతి గాంధి తెలుగు వారికి సరి అయిన స్థానం కల్పించడంలేదు. మన మంత్రులంతా ఢిల్లీకి వెళ్లి అమ్మా, అయ్యా అంటూ అవులిస్తుండటం నిద్ర లేనిసమయటి నుంచి ఒక కార్యక్రమంగా వారు తయారు చేస్తున్నారు. తెలుగు పౌరుల గౌరవాన్ని మంటగలిపిన ఈ కాంగ్రెసువారికి గుణపాఠం చెప్పేందుకు అంతా తెలుగు దేశం పార్టీలో చేరాల్సిందిగా శ్రీ ఎన్. టి. రామారావు కోరారు.

నిన్న జరగవలసి ఉన్న శ్రీ రామారావు కార్యక్రమాలను నిర్వాహకులు రద్దు చేశారు. అయితే గత రాత్రి బహిరంగ సభకు అల స్వంగానయినా తాము రాగలమని చెప్పినా నిర్వాహకులు సభ రద్దు చేసినందుకు శ్రీ ఎన్. టి. ఆర్. ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను కష్టపెంచమని కోరారు.

ఈ తెల్లవారు రూమున బందరు వచ్చిన శ్రీ ఎన్. టి. ఆర్. పట్టణ పరిహద్దులోని ఒక పంట కాలువలో ఎరుకలవారితో కలిసి స్నానంచేసి తమవ్యానులో ఉదయం పదిగంటలకు రోడ్డెక్కారు. కోనేరు సెంటరులో వ్యాను మీదనే ఎండలో ఉండి ప్రసంగం కొనసాగించారు.

ఎంతో పవిత్ర చరిత్ర గలిగిన ఈ కోనేరు సెంటరులో స్వాతంత్ర్యానికి పూర్వం జెండా ప్రతిష్టానికు సర్వశక్తి ధారపోసిన జెండా వీరుడు తోట్ట నరసయ్యను గుర్తుచేసుకొని తాను ప్రసంగం ఇక్కడ చేయ దలచుకొన్నట్లు చెప్పారు.

నేడుమహిళలకు విడిగానభ జరుగుతుందని అశించి వచ్చిన మహిళలకు ఒక సినిమా పాట పద్య ఆశాభంగం పాడటంతోపాటు కొందరు మంగళహారాలు, బంగారు ఆభరణాలు పోగొట్టుకొన్నారు. కోనేరు సెంటరులోకూడా కొందరు తమ జేబులోనిని జేబు దొంగలకు సమర్పించుకొనటం జరిగింది.

సైనుండి పెద్దవారు ముందుగా వచ్చి ఏర్పాట్ల విషయం పర్యవేక్షణ చేయనందున చాలా వివరములకు గురికావటం జరిగింది. (వి)

షష్టిపూర్తి ఉత్సవసందర్భంగా సినీనటుడు శ్రీ అల్లు రామలింగయ్యను ఆరోగ్యమంత్రి శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి శ్రీనృత్యభారతి నికేతన్ అధ్వర్యాన సన్మానించారు.

ఆహార సంస్థ లావాదేవీలపై దర్యాప్తు సంఘం ఏర్పాటుకు మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, అక్టోబరు 13

భారత ఆహారసంస్థ (ఎఫ్.సి.ఐ.) వ్యవహారాలను, లావాదేవీలు గురించి దర్యాప్తు జరిపేందుకు ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపక్షాల డిమాండును వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఆర్. వి. స్వామినాథన్ తిరస్కరించారు.

రు. 13 కోట్లు విలువగల గోధుమలు ఎఫ్. సి. ఐ. గోదాములలో ముక్కిపోయాయని ఆడిటర్ జనరల్ నివేదికలో పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించి భారత ఆహారసంస్థను భారత అవినీతి సంస్థగా శ్రీ రామ్ జెఠ్‌మలానీ అభివర్ణించారు. ఎఫ్. సి. ఐ. వ్యవహారం విచారించేందుకు ఒక ఉన్నతాధికార సంఘాన్ని వేయాలని కోరారు.

ఎఫ్. సి. ఐ లో రు. 200 కోట్లు స్వాహా అయిపోయాయని శ్రీ రాజేశ్ కుమార్ చేసిన ఆరోపణను స్వామినాథన్ విరాకరించారు.

గత అయిదేండ్లుగా ఈ సంస్థ భారీ ఎత్తున నష్టపోతోందన్న తమ ఆరోపణకు సమాధానం రాలేదని శ్రీ రాజేశ్ కుమార్ అన్నారు. దానికి సమాధానంగా అసలు ఎఫ్. సి. ఐ. లావాదేవీలు వాణిజ్య పరమైనవి కావని శ్రీ స్వామినాథన్ అన్నారు.

ప్రభుత్వ ఆహార విధానాన్ని అనుసరించి ఆహారధాన్యాల పేకరణ, విల్వ చేయడం, రవాణా పంపిణీ అనే పనులు ఈ సంస్థ చూస్తూ ఉంటుందని మంత్రి వివరించారు. ఈ పనులకయ్యే ఖర్చు, ప్రభుత్వం నిర్ణయించిన అమ్మకం ధరల ద్వారా వచ్చిన ఆదాయాల మధ్య తేడాను కేంద్రం సబ్సిడీ క్రింద ఇస్తూ ఉంటుందని అన్నారు. గత అయిదేండ్లలో ఎఫ్. సి. ఐ. కి సబ్సిడీ క్రింద రు.3700 కోట్లు చెల్లించారని చెప్పారు. అదే కాలంలో రైల్వేలకు డైమరేజి క్రింద ఎఫ్ సి. ఐ రు 8.26 కోట్లు చెల్లించిందని చెప్పారు.

ఎఫ్ సి. ఐ. కార్యకలాపాలు విరుషంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలూ తీసుకోవడం జరుగుతోందని ఆయన అన్నారు.

డెమరేజి తగ్గించేందుకు కాంట్రాక్టర్ల నుంచి నాణ్యతా రాబట్టేందుకు ఈ సంస్థ యత్నిస్తోందని అన్నారు.

ఆయుధాలపై ఖర్చు: శ్రీమతి గాంధి వెఖరి

న్యూఢిల్లీ, అక్టోబరు 13.

ఆయుధాల విల్వలు పెరిపోంటం దుకోవాలనే ఉద్దేశం భారతీకు లేదనీ, అయితే ఈ రంగంలో ఖర్చు చేయుత తప్పటంలేదనీ విజానికి ఈ పదులను అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించగలిగితే సంతోషించి వుండేవారమనీ ప్రధాని శ్రీమతి గాంధీ ప్రధాని రక్షణ మంత్రి శ్రీ శరద్ పవార్ హెచ్చరించారు అన్నారు.

శ్రీ హెగ్డే శ్రీమతి గాంధీతో అరగంటసేపు చర్చలు జరిపారు. ఈ సమావేశంలో శ్రీమతి గాంధీ ఆయుధాల పోటీ విల్వలు పెరిగిపోవటం పట్ల తమ ఆందోళన వ్యక్తం చేశారు. పాకిస్థాన్ ఆంధ్రుడు శ్రీ బిటిరాండ్ నా కోసం ఎదురు చూస్తున్నారని ఆమె అన్నారు.

ప్రధానితో సమావేశం అనంతరం శ్రీ హెగ్డే పత్రికల వారితో మాట్లాడుతూ తాను పరస్పర సైనిక సంబంధాలను గురించి చర్చించలేదనీ, విదేశీ యుద్ధకిరణ ఆయుధాల పోటీ, ఆయుధాల విల్వల మున్నగు వానిని గురించి మాట్లాడానని అన్నారు.

సికిందరాబాదు 8, 9 సర్కిళ్ల రేషన్ షాపులు బంద్

హైదరాబాదు, అక్టోబర్ 13

సికిందరాబాదు 8, 9 రేషనింగ్ సర్కిలు ప్రాంతాలలోని చౌకదుకాణాల యజమానులు 16, 17, 18 తేదీలలో తీర్థయాత్రలకు వెడుతున్నట్లు హైదరాబాదు ప్రధాన రేషనింగ్ ఆఫీసరుకి అనుమతికోసం వ్రాశారు. ఆ ప్రాంతాలలోని దుకాణాలపై నోటీసులు కూడా అంటించి ఉన్నారు. అయా సర్కిల్ ప్రాంతాలలోని కార్డు హోల్డర్లు తమ కావలసిన సరుకులను తెచ్చుకోవడానికి 16 వరకు దుకాణాలు తెరచి ఉంటాయి. లేకపోతే 19న తేదీ తరవాత వారు సరుకులు తెచ్చుకోవలసి ఉంటుంది.

జ్ఞానానందకవికి 'కవితాశ్రీనాథ' బిరుదు

రామచంద్రపురం, అక్టోబరు 13: స్థానిక జానియర్ కళాశాలలో నవయుగ కవి చక్రవర్తి స్వర్గీయ గుర్రం జాషువాకవి 88 వ జయంతి సందర్భంగా సుప్రసిద్ధ కవి, అధికార భాషా సంఘ సభ్యులు, బహుకావ్య నిర్మాత డాక్టర్ యస్. టి. జ్ఞానానందకవికి రామచంద్రపురం సాంఘిక సేవా సమితివారు ఘన సన్మానం చేశారు.

సభకు జిల్లా డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ యం. సెబాస్టియన్‌రాజు అధ్యక్షత వహించారు.

బుర్రకథావతంసుడు శ్రీ పై. లూక్ బాబూరావు వందేమాతరం గీతాన్ని గానం చేశారు. సాంఘిక సేవా సమితి వ్యవస్థాపకులు శ్రీ గొడాత జేకబు స్వాగత వచనాలు పలికారు.

స్వర్గీయ జాషువా కవి చాయాచిత్రాన్ని రెవరెండ్ పాల్ విక్టర్ ఆవిష్కరణ చేశారు. జిల్లాలోని అనేక గ్రామాలనుండి వచ్చిన సాహితీ అభిమానులు డాక్టర్ జ్ఞానానంద కవిని పుష్పమాలలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ డి. సుబ్బారావు సారథ్యం వహించారు.

ప్రఖ్యాత పండిత కవులు శ్రీ వెలమకన్ని శ్రీరామమూర్తి సన్మానపత్రం సమర్పించారు.

రామచంద్రపురం మ్యునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ గరికిపాటి సూర్యనారాయణ మూర్తి డాక్టర్ జ్ఞానానందకవికి చందన తాంబూల ఫల పుష్పాదులతోపాటు నగదును సాంఘిక సేవా సమితి తరపున సమర్పించారు.

అధ్యక్షులు శ్రీ యం. సెబాస్టియన్ రాజనవ్య మహాశయుల హర్షధ్వానాల మధ్య డాక్టర్ జ్ఞానానందకవికి "కవితా శ్రీనాథ బిరుద ప్రదానం చేశారు.

శ్రీ జ్ఞానానంద కవి జీవితంలో పడిన పలు బాధలను గాథలను వివరిస్తూ అకుంఠిత దీక్ష, ఆత్మవిశ్వాసం అనవరతాధ్యయనంవలన శ్రీ జ్ఞానానందకవి నేటి కవితా ప్రపంచంలో కాలు నిలద్రొక్కు కొన్నారని, కనకాభిషేక, కవి గండ పెండార సన్మానాన్ని అందుకొన్నారని ఆంధ్ర విశ్వ విద్యాలయ ఆచార్యులైన శ్రీ బి. వి. యస్. పాత్రుడు అభిభాషించారు.

సర్వశ్రీ ఖండవల్లి రాజారావు, పి. సంపాసు, పి. సుదర్శనం, వై. యస్. మోహనరావు, కె. కాంతరాజు, డాక్టర్ సి. విజయ కుమార్, వాగిలెడ్డి వల్భరాజు, ఎం. రుద్రశ్రీ, శ్రీ జ్ఞానానంద కవి గుణగణాల్ని, కవితా ప్రాశస్త్యాన్ని ఉగ్గడిస్తూ పద్య గద్య గేయప్రసూన మాలికలు సమర్పించారు.

డాక్టర్ జ్ఞానానందకవి తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు.

"1999 లో మరో ప్రపంచ యుద్ధం: భారత్‌పై దాడి"

1999లో తృతీయ ప్రపంచ సంగ్రామం ఆరంభమవుతుందని, అది 2026 వరకు సాగుతుందని 16వ శతాబ్దపు ప్రఖ్యాత నాస్ట్రాడమస్ జోస్యం చెప్పినట్లుగా పారిస్‌లో ప్రచురించబడిన ఒక క్రొత్త పుస్తకంలో వెల్లడించబడింది.

శ్రీ మవురిస్ చాటెలైన్ అనే వారు లాక్‌డ్యూమెండే అనే పేరిట వ్రాసిన ఆ పుస్తకం ప్రకారం 3797 సంవత్సరంనాటికి భూమిమీద ప్రాణికోటి నశించిపోతుంది.

నాస్ట్రాడమస్ గురించి నిరుడు ప్రచురించబడ్డ ఒక ప్రఖ్యాత పుస్తకం తెగ అమ్ముడుపోయింది. గత 3వ శతాబ్దాలలో ఆయన గురించి వందలాది పుస్తకాలు వ్రాయబడ్డాయి. ఈ కొత్త పుస్తకంలో ఆయన జోస్యాల కాలగణనానికి ఖగోళశాస్త్ర జ్ఞానం ఉపయోగించబడింది.

మాయా నాగరికతలో కాలగణనం 2020 సంవత్సరం వరకే ఉందని, అంటే అప్పటితో కథ ముగిసిపోతుందని భావించబడింది, అయితే నాస్ట్రాడమస్ మాత్రం ఆ సమయంలో ప్రపంచ యుద్ధం వస్తుందని భావించారని ఆ పుస్తకంలో వివరించబడింది.

ఈ తృతీయ ప్రపంచయుద్ధంలో అరబ్బులు చైనాతో చేతులు కలుపుతారని, భారతదేశం, ఇండోనేసియాలపై దాడి జరుగుతుందని అందు జోస్యం చెప్పబడింది.

మధ్య యూరప్‌లో రష్యా 60 లక్షలమందిని కోల్పోతుందని, ఫ్రాన్స్‌పై దాడి చేసే ప్రయత్నంలో మరి 10 లక్షలమందిని కోల్పోతుందని, జర్మనీయాలో మరొక రష్యను సైన్యం తుచిపెట్టబడుతుందని ఆ జోస్యాలలో చెప్పబడింది. అయితే ఆ యుద్ధంలో పారిస్ మాత్రం ధ్వంసం కాదని కూడా చెప్పబడింది.

మత సంఘర్షణల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు

న్యూఢిల్లీ, అక్టోబరు 13

మత సంఘర్షణలకు సంబంధించిన నేరాల విచారణకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్రాలకు కేంద్రం కోరగలదని లోక్‌సభలో దేశీయాంగ మంత్రి శ్రీ ప్రకాశ్ చంద్రసేఠీ ప్రకటించారు.

దేశంలో మత సంఘర్షణలపై జరిగిన 6 గంటల చర్చకు సమాధానం ఇస్తూ అలాంటి కోర్టులు ఆంధ్రప్రదేశ్‌లో ఇదివరకే పనిచేస్తున్నాయని ఆయన అన్నారు, ఇతర రాష్ట్రాలు కూడా అలాంటి కోర్టులు ఏర్పాటు చేయాలని కేంద్రం ఆశిస్తోందని చెప్పారు. ఈ విషయమై తన అభిప్రాయం తెలియచేయమని న్యాయశాఖను కోరుతామన్నారు,

దీని ఇలాంటి మత సంఘర్షణలు జరగకుండా ప్రజాసహకారాన్ని సమీకరించడంలో ప్రజాసంఘాల సహకారాన్ని శ్రీ సేఠీ అర్థించారు.

మీరట్‌ను సందర్శించిన పార్లమెంటు సభ్యుల రహస్య సమావేశాన్ని ఏర్పాటు చేయదలచామని ఆయన అన్నారు. అతడుశాత ఇలాంటి సంఘటన జరగకుండా తగు చర్యలు తీసుకో గలమని చెప్పారు.

యాడికి కాల్పులపై ఏ. ఐ.వై.ఎఫ్. ఖండన

హైదరాబాదు, అక్టోబర్ 13

అనంతపురం జిల్లా యాడికి గ్రామములో ప్రకాంతియులంగా 6వ తేదీన ప్రదర్శ చేస్తున్న ప్రదర్శకులపై పోలీసులు జరిపిన అమానుషమైన కాల్పులకు అఖిలభారత యువజన సమాఖ్య నగర సమితి తనఆగ్రహాన్ని ప్రకటించింది.

తిరుపతిలో రాష్ట్రస్థాయి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సభ

హైదరాబాద్, అక్టోబర్ 13:

అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల రాష్ట్రస్థాయి సదస్సు నవంబరు 21వ తిరుపతిలో జరుగుతుంది. న్యాయశాఖ మంత్రి శ్రీ వి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు.

ఎన్నికల సంఘం సిఫార్సులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 13

ఇటీవల ఎన్నికల సంఘం చేసిన సిఫార్సులలో రెండు కొత్త సిఫార్సులు ఉన్నాయని, వాటిలో ఒకటి పార్టీ ఫిరాయింపులకు సంబంధించినదని న్యాయశాఖ మంత్రి శ్రీ జగన్నాథరావు లోక్‌సభలో తెల్పారు.

మరో కొత్త ప్రతిపాదన ఎన్నికల సంఘం నిష్పక్షపాతానికి హక్కులు, సౌకర్యాలు, రక్షణలు పెంచడానికి రాజ్యాంగాన్ని సవరించడానికి ఉద్దేశించబడింది.

పార్టీ ఫిరాయింపులపై ఎన్నికల సంఘం, సభ్యత్వం రద్దుకు పార్టీ ఫిరాయింపును ఒక కారణంగా చేర్చడానికి వీలుకలిగిస్తూ ప్రజాప్రతినిధుల చట్టం, 1951 ను సవరించాలని సిఫార్సు చేసింది.

అక్కినేని నాగేశ్వరరావు కళాశాల
గుడివాడ

కెమిస్ట్రీలో లెక్చరర్ పుద్యోగానికి దరఖాస్తులు కోరడమైనది. పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ మెరిట్ క్లాసులోగాని సెకండ్‌క్లాసులో గాని (లేదా 55% అంతకు మించినమార్కులు) పుత్తీర్ణులై యుండవలెను. పిహెచ్‌డి లేదా ఎం. ఫిల్ డిగ్రీ గల అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడును. దరఖాస్తులు ఈ దిగువ సంతకందారునికి ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 15 రోజులలోగా ఈ క్రింది సంతకపు దారునికి అందవలెను. దరఖాస్తు కాపీలను రిజిస్ట్రార్, ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు మరియు జిల్లా విద్యాశాఖాధికారి, కృష్ణా, మచిలీపట్నం వారికి పంపవలెను.
జి. ఒ. ఎం. ఎస్. నెం. 905 ఎడ్యుకేషన్ తేది 21—9—1976 ననుసరించి పుద్యోగ నియామకం జరుగును.

సెక్రటరి & కరస్పాండెంట్

మీ మేధస్సు పరీక్షించుకోండి
విలువచేసే బహుమతులు గెలవండి.



ప్రధాన బహుమతి : రు. 2,500 లేదా టీవి.
రెండవ బహుమతి : టేప్ రికార్డర్ లేదా రు. 1000 నగదు
కన్సోలేషన్ బహుమతులు: (1) ఏవన్ మిక్సర్—గ్రైండర్, రు.240 తగ్గింపు ధరకు (2) ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ కేవలం రు.165 కే. ఇది 'చైప్—లింక్' అమ్మకాల ప్రోత్సాహ పథకం. మూ ఏ వన్ మిక్సర్—గ్రైండర్‌ని ప్రజాదరణ పొందేట్టు చేసేందుకు ఇది తలపెట్టాం.
మీరు చేయవలసింది :
క్రింద యిచ్చిన మూడువరసలలో మేము 9 నుంచి 17 వరకు ఉన్న అంకెలను, ఎటు నైపునుంచి కూడినా 39 వచ్చే విధంగా ఉపయోగించాము.

ఉదాహరణకు :
పది పదిహేను పర్నాలుగు
పదిహేడు పదమూడు తొమ్మిది
పన్నెండు పదకొండు పదహారు.
ఇదేవిధంగా మీరు 10నుంచి 18 వరకు అంకెలను ఎటు నుంచికూడినా 42వచ్చే విధంగామూడు వరసలలోఉపయోగించండి. ఒకఅంకెనుఒకసారిమాత్రమేఉపయోగించాలి
నిబంధనలు : ఒక కుటుంబం నుంచి ఒకే ఒక ఎంట్రీ స్వీకరిస్తారు. ఎంట్రీ తెల్లకాగితంమీద, లేదా పోస్ట్ కార్డుమీద వ్రాసివంపవచ్చు. వచ్చిన పరిస్కార మాత్రాలకు బహుమతులు ఇస్తారు. ఫలితాలు తెలియగానే విజేతలకుతెలియబరుస్తాం. యాజమాన్యం వారి నిర్ణయం తుది నిర్ణయం.
మీఎంట్రీని15 రోజుల్లోగా పంపండి మీ చిరునామా ఇంగ్లీషు లేదా హిందీలో మాత్రమే వ్రాయండి.

AVON ELECTRONICS
WZ 173/1A, Shadi Pur
Near D.D.A. Colony, New Delhi-110008



ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. ఆశ్వయుజ బ. ద్వాదశి : గురువారం

1982వ సం. అక్టోబరు 14, గురువారం, బ. ద్వాదశి : వ 8.39, వూ. వ: సా. 6.49, వర్జ్యం: రా. 1.51 మొదలు 3.25 వరకు.

1982వ సం. అక్టోబరు 15 శుక్రవారం, త్రయోదశి : ఉ. 7.15, ఉ.వ.: సా. 6.15, వర్జ్యం : రా. 2.35 మొదలు 4.10 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మపతములకెల్లన్.

[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. ఆశ్వయుజ బ. ద్వాదశి · గురువారం

మహారాష్ట్ర మంత్రివర్గ విస్తరణ

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భోసన్‌లే తనమంత్రివర్గాన్ని పెద్దది చేసుకున్నారు. బొంబాయి మహానగరం రాజధానిగాకల ఈ రాష్ట్రం యొక్క మంత్రివర్గంలో పంతొమ్మిది మంది మాత్రమే ఉంటే శ్రీ భోసన్‌లే ఈ అంకెని ముప్పయి ఎనిమిదికి పెంచారు — అంటే రెట్టింపు అన్నమాట! ఒకప్పుడు మదరాసు రాష్ట్రానికి కీ. శే. కామరాజనాడారు హయాములో ఎనిమిది మంది మంత్రులు మాత్రమే ఉండేవారు. దీనివలన పరిపాలనకి ఏమీ కష్టం వచ్చినట్లు తోచదు. బాగా పెద్ద మంత్రివర్గాలని వేసుకోవటం పంజాబు, హర్యానాలలో మొదలయినదనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా "చిన్న" మంత్రివర్గాలు ఎవరిని సంతృప్తి పరచటంలేదు. శ్రీ అంజయ్య నిర్మించుకున్న మంత్రివర్గాన్ని "ఎయిర్ బస్ కాబినెట్" అనేవారు. శ్రీ విజయభాస్కరరెడ్డి మంత్రివర్గంలో పాతికమంది కన్నా ఎక్కువే ఉన్నప్పటికీ అసంతృప్తికి తక్కువలేదు. మహారాష్ట్ర రాజధాని బొంబాయి కావటంచేత అక్కడి పరిస్థితులకి కొన్ని ప్రత్యేకతలు ఉంటాయి. అదీకాకుండా "నాగరిక గుణా"లనతగినవి ఇక్కడ భారతదేశంలోని తక్కిన చోటులకన్నా అధికంగా అభివృద్ధిచెంది ఉంటాయి. బి జి ఖేర్, మొరార్జీదేశాయివంటి వారి అనంతరం వై. బి చవాన్ కొంతవరకు ముఖ్యమంత్రి పదవి ఔన్నత్యాన్ని నిలబెట్టగలిగారు. శ్రీ అంతూలే ఈ పదవికి ఏ మాత్రం గౌరవం మిగిలిఉన్నా దానిని దాదాపు నాశనం చేసి వేశారు. శ్రీ భోసన్‌లేని ఎందరో శ్రీ అంజయ్యని హేళన చేసినట్లు హేళన చేస్తూ ఉంటారు. ఆయన అన్నిటిని తట్టుకుంటూ ఒక పెద్ద మంత్రి వర్గం విస్తరణ ద్వారా ఎన్నో రకాల వర్గాల వారికి తమ మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం కల్పిస్తున్నారు. ఇది శ్రీమతి గాంధీ లేదా ఆమె అంతరంగికుల అనుమతితోనే జరిగిఉంటుందని భావించాలి. శ్రీ గులాబ్‌రావు పాటిల్ అనే ఆయన తమకి మంత్రి పదవి అక్కరలేదని అన్నారు. [ఆంధ్రప్రదేశ్‌లో ఇలాగ వద్దనేవారు ఉన్నారా?] పరిశ్రమలు, రాజకీయాలు, పౌరజీవితం - పిటన్నిటిలో నూ దేశంలో అగ్రస్థానం అలంకరిస్తూ వచ్చిన బొంబాయి బాగా మారిపోతోంది. ఇది కాలానికి తగిన పరిణామమే కావచ్చు; కాని, కలకత్తాకి పట్టిన గతి బొంబాయికి పట్టుదని అశించే వారు ఎందరో ఉన్నారు.

అకాలీల దౌర్జన్య ధోరణి

న్యూఢిల్లీలో పార్లమెంటు భవనంవద్ద అకాలీ ప్రదర్శకుల మీద పోలీసులు కాలుపులు జరపారు. నలుగురు మరణించారు అకాలీల ప్రతినిధుల బృందం ఒకటి లోకసభ సీకరుని ఒక మహజరు సమర్పించటానికి నిశ్చయించుకున్నారు కొందరు మాత్రమే లోపలికి వచ్చి మహజరుని ఇవ్వవచ్చునని అధికారులు అంటే అకాలీల బృందంవారందరూ లోపలికి వెళ్లటానికి ప్రయత్నించినట్లు తెలుస్తోంది. దానితో అలజడి చెలరేగి చివరికి పోలీసులు తుపాకులు పేల్చారు. ఈ సంఘటనవలన అకాలీవర్గంలో ఆవేశాలు మరింత అధికం కాగలవనటంలో సందేహంలేదు. స్వీకరికి సమర్పించిన మహజరులో సిక్కుమతంయొక్క తీవ్రాభిమానులు తాము సాధారణంగా కోరే అంశాలనే పేర్కొన్నారు. అమృతసర్‌ని పవిత్రనగరంగా ప్రకటించాలని, అక్కడి బంగారుగుడిలో "గురుబాణి"ని ప్రసారం చేసేందుకు ఒక రేడియో స్టేషన్‌ని నెలకొల్పాలని, అమృతసర్‌లో పొగాకు-సారాయి అమ్మకాలు నిషేధించాలని, పంజాబీభాష మాటలాడే ప్రాంతాలని మరికొన్నిటిని పంజాబులో చేర్చాలని, ఆనందపూర్ సాహెబ్ తీర్మానాలని ప్రభుత్వం వారు స్వీకరించాలని అకాలీల కోరిక. భారతదేశం ఒక లౌకిక రాజ్యం. ఇక్కడ క్రైస్తవ, మహమ్మదీయమతాలు కాకుండా ఇతర విశ్వాసాలు కలవారిదే అత్యధిక సంఖ్య. హిందువులుగా పిలువబడే వారిలో చాలా వైవిధ్యం ఉంది. నేడు సిక్కులుగా పరిగణింపబడే వారు ఒక "హైందవశాఖ"కి చెందినవారే అంటే కాదని నిరూపించటం కష్టం; కాని, అకాలీ తీవ్రవాదులు తమది వేరే మతం అంటున్నారు. వారు దౌర్జన్యాలు చెయ్యటానికి వెనుకాడరు. కనుకనే పంజాబులో కాంగ్రెస్ (ఇందిర) వారి ప్రభుత్వం పడుతున్నప్పటికీ అకాలీలని బహిరంగంగా విమర్శించటానికి ఇంచుమించు అందరికీ భయం. భయపడని వారిలో కీ. శే. జగత్ నారాయణ్ ఒకరు. ఈయన తమ పత్రికలో ధైర్యంగా సంపాదకీయాలు రాసేవారు. జగత్ నారాయణ్‌ని సిక్కు దురభిమానులు హత్యచేశారు. హంతకులు ఇంతవరకూ పట్టుబడలేదు. దక్షిణప్రాంతంలో భాషా ప్రాంతం-వీటికి సంబంధించిన అలజడులు చెలరేగినప్పుడు జరిగిన అన్యాచారాలని సయితం అప్పటిలో ఖండించినవారు చాలా తక్కువ అని గుర్తుచేసుకోనివచ్చు.

ప్రగతిపథంలో పల్లపట్ల సమితి

పల్లపట్ల పంచాయతీ సమితిలో 96 జనన్యూ గ్రామములు 42 [illegible] విస్తీర్ణము 425 చ. కి. [illegible] జనాభా 145703. ఆంధ్రదేశపు, సరిహద్దుప్రదేశపు అజాతశత్రువు గుంటూరు జిల్లా యడ్లగట్టర్క్ శ్రీ కాసు కృష్ణారెడ్డి వర్గ [illegible] శ్రీ తుంగల రాధాకృష్ణమూర్తి అభ్యర్థన అన్ని రంగములలో పురోగమిస్తోంది.

ఈ సమితిలో ముఖ్యవృత్తి వ్యవసాయం. 57,200 [illegible] లో సగటున ఒకటోటి పదునాలుగు లక్షల వలబడేలా బస్తాల ధాన్యమును పండించుచున్నారు.

మరియు రబీ సీజనులో 16 వేల ఎకరములలో ఒక కోటి ఇరువది ఎనిమిదిలక్షల బస్తాల వేరుశనగను పండించుచున్నారు. తర్వాత మత్స్య పరిశ్రమ: ఈ సమితిలో 18 కి.మీ. పొడవుగల సముద్రమున్నది. సుమారు 10,000 మంది మత్స్య పరిశ్రామికులు నివాసపట్టణ, కొత్తపాలెంలో కేంద్రములుగా నివసిస్తూ మత్స్య పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ ప్రాంతము సంవత్సరమునకు ఆరు నాలుగు వేల పట్టులకు అనువైనదిగా వేసారక ద్రవ్యములు వార్షించు చున్నది. నీరక మొదలగు లోయ్యలు విస్తారముగలభ్యమగును. సాంకేతిక మగ అభివృద్ధి చెందిన నైలాను వలలతోను యాంత్రిక పడవలతోను లోయ్యలను పట్టి మద్రాసు, కలకత్తా మొదలగు దూర ప్రాంతములకు ఎగుమతిచేయుదురు. ప్రభుత్వము వారు నిజాం పట్టణం రేవుయొక్క ప్రాధాన్యతను గుర్తించిఇర్చుటమూలు కోట్ల రూపాయలతో చేపల పట్టులను నిర్మించుచున్నారు. ముఖ్యముగా సముద్రపు మొగనులోతు చేసి రెండు వైపున గోడను కట్టి నప్పుడు నిజాంపట్టణం రేవును దేశములోని ముఖ్య రేవులలో నొకటిగ మధ్య ఎరిహా వాణిజ్య రేవుగ రూపునందుకొని కోటి ఏబది లక్షల రూపాయల విలువ చేయు మత్స్య సంపద నందించుసదిగను నిజాం పట్టణం హార్బరు దేశంలోని ఒక ప్రధాన కేంద్రంగా నిలవిల్ల గలదు.

జాతీయ గ్రామీణాభివృద్ధి

జిల్లా గ్రామీణాభివృద్ధి (డి. ఆర్. డి.) పథకము, జాతీయ గ్రామీణాభివృద్ధి (యన్. ఆర్. పి.) పథకముల క్రింద ఇండ్లస్థలము లను నిరుపేదలకు ఇండ్లు నిర్మించుట ప్రారంభించారు. 15 పంచాయతీలలో యు. 30—51 సెంట్ల స్థలమును బదులక్షలవను బడినాలుగు వేల ఐదు వందల రూపాయల ఖర్చుతో మెరక చేశారు. ఇందు వలన 727 మంది షెడ్యూలు తెగల షెడ్యూలు జాతుల వారు ప్రయోజనము పొందారు. ఈ పథకముల క్రిందనే మెరక చేసినస్థలములలో 322 మంది షెడ్యూలు కులముల వారికి 65 మంది షెడ్యూలు తెగల వారికి ఒక్కొక్కటి వేయి రూపాయలతో నాలుగు లక్షల తొమ్మిది వేల వెచ్చించి గుడిసెలను నిర్మించారు. సెమీపర్మనెంటు గృహములను ఒక్కొక్కటి రు. 2500 ఖర్చుతో ఇరువది నిర్మించారు. మరియు వెనుకబడినరగతుల వారి నిమిత్తం ఒక్కొక్కటి వాలుగువేల ఖర్చుతో వివిధ గ్రామములలో 296 గృహముల నిర్మాణమున్న చేపట్టారు.

యు.కె. ఆర్. పి. క్రింద 16 రోడ్డుపనులను ఆరు లక్షలతోను, ఎనిమిదిపాఠశాల భవనములను రెండు లక్షల తోను 15 బంగినీటి బావులను, ఏడు కాలనీలోని రోడ్డులను ఒకలక్ష ఖర్చుతో నిర్మించారు.

బలహీన వర్గముల సంక్షేమము కొరకై సాంఘిక అడవులపెంపకము క్రింద ఐదు వేల ఆరు వందలు కొబ్బరిమొక్కలు, రెండు వేల్ల వండ్లజాతి మొక్కలు, పన్నెండు వేల ఉడ్కాలక్కన్ మొక్కలు పంపిణీ చేశారు. 86 మంది షెడ్యూలు కులముల వారికి కాల్వకట్టలపై మొక్కలు పెంచే కార్యక్రమము క్రింద పట్టాలు ఇచ్చారు.

బలహీన వర్గాల అభ్యున్నతి పథకము క్రింద 81—82లో 237 కుటుంబముల వారికి రెండు లక్షల ముప్పది ఐదువే నాలుగువందల ఇరువది రూపాయలు అప్పుగానుపబ్సిడీగాను ఇచ్చారు.

షెడ్యూలుకులములు తెగల కార్పొరేషన్ గుంటూరు వారి హాయములో పైరుబండ్ల తయారు చేయు కార్మాగారమును వెనుకబడి తరగతుల వారి నిమిత్తం ఒక్కొక్కటి వాలుగువేల ఖర్చుతో వివిధ గ్రామములలో 296 గృహముల నిర్మాణమున్న చేపట్టారు.

స్త్రీ సంక్షేమం

23 మంది స్త్రీలకు పల్లపట్ల సమితి ఆఫీసు భవనము వద్ద ట్రైజెమ్ పథకము క్రింద కుట్టు అల్లికలలో పనిలో ఆరు నెలల కాలము శిక్షణ నిచ్చారు. శిక్షణ కాలములో ఒక్కొక్కరికి నెలకు రు. 125 ఉపకారవేతన మిచ్చి శిక్షణానంతరము సబ్సిడీతో కుట్టు యంత్రము కూడ నిచ్చారు. 30 మందిచిన్న పిల్లలతో కొత్తపాలెంలోనర్సరీ పాటశాలప్రారంభించి పోషణ ఆహార పథకము క్రింద ఆరు వందల మంది చిన్న పిల్లలకు, గర్భిణీస్త్రీలకు పౌష్టికాహార మిచ్చుచున్నారు.

ఈ సమితిలో 154 ప్రాథమికపాటశాలలు నడుపబడుచున్నవి. ఇందు 54 పాటశాలలకు సొంత భవనములున్నవి. 385 మంది ఉపాధ్యాయులున్నారు. ఇందు నాలుగు ప్రాథమికోన్నత పాటశాలలు ఒక ఉర్దూ ప్రాథమికోన్నత పాటశాల కలవు. ఇరువది వేల మంది బాల బాలికలు విద్యనభ్యసిస్తున్నారు.

నిజాంపట్టణం—చెరుకుపల్లి—మంత్రిపాలెం లలో అభ్యుదయపాటశాలలు నడుపబడుచున్నవి. 2500 మందికి మధ్యాహ్న భోజనసమితి కల్పింపబడినది. వెనుకబడిన బాలబాలికలకు ఉచితముగ పాట్యపుస్తకములు, దుస్తులు పంపిణీ చేశారు. సుమారు నాలుగు వేల ఆరువందల మంది హరిజన గిరిజన బాలబాలికలకు ప్రభుత్వ ఉపకార వేతన మివ్వబడుతోంది.

సహకారము

ఈ సమితిలో 117 సహకార సంఘములు పనిచేయుచున్నవి. వీనిలో 23 సహకార వ్యవసాయదరపతి సంఘములు. దిగుంటూరుజిల్లా కేంద్ర సహకార బాంకు లిమిటెడ్ రేపల్లె బ్రాంచి ద్వారా సారవాసంట అప్పు రైతులకు 81—82లో 52.67 లక్షల రూపాయలు పంపిణీ చేశారు.

నిజాంపట్నములోని హరిజన, మత్స్య పారిశ్రామిక, ఎక్సునర్వీస్ మెన్‌లాండు కాన్జైజేషన్ సొసైటీవారి భూములను మరమత్తులకు' పంటకాల్వలు నిర్మించుటకు గాను పదకొండు లక్షల అరువది ఐదు వేల రూపాయలతో ఎస్టిమేట్లు మంజూరు అయినవి. అముదాలపల్లి హరిజనలాండు కాలనైజేషన్ సొసైటీ యొక్క భూమి ఇరువదియైదు యకరములు మరమ్మత్తు చేసి, అభివృద్ధిపరచుటకు రు. 73,500 లు అప్పుగా గుంటూరు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థవారు మంజూరు చేశారు.

పాతూరి సత్యనారాయణ.



పల్లపట్ల పంచాయతీ సమితివారు లింగదేనివారిపాలెములో సెమీ పర్మనెంటు భవనములు [20] కాలని రూ. 2500 లతో నిర్మించారు. రాతిగోడలు ముందు వెనుకల వసారాలతో పూరికప్పులతో నిర్మింపబడిన భవన సముదాయము.

యుద్ధకాండ

మూలబల పద్మనాభస్వామి

22 వ సర్గ

అయం సౌమ్య సలోనామ
తనయో విశ్వకర్మణః
పిత్రాదత్త వరశ్రీమాన్
ప్రతిమో విశ్వకర్మణః 41
ఏష సేతుం మహోత్సాహః
కరోతు మయివానరః
తమహం ధారయిష్యామి
యథా హ్యేష పితాతథా 42

ఆ తండ్రికి తగినకొడుకు. ఆ తండ్రి ఈకొడుకుకి శిల్పనిర్మాణములో అనుపమానచాతురీ సంపత్తికలిగేటు వరం ఇచ్చాడు. అతడు నాపై సేతువునిర్మించనీ. నేను దానిని నిర్విఘ్నంగాధరిస్తాను. ఈలాటిపనులలో ఆ తండ్రి ఎంతవాడో యీ కొడుకు అంతవాడు. ఆతణ్ణి గౌరవించినట్టే ఇతణ్ణి గౌరవించి వెనుకకు చేపే శిల్పవ్యాపారాన్ని నిస్పందేహంగా ధరిస్తా.

ఏవముక్త్వా దదిర్నిషః
సముతాయ నలస్తదా
అబ్రవీద్వా నరశ్రేష్ఠో
వాక్యంరామం మహాబలః 43

అలా సేతునిర్మాణం ప్రోత్సహించి సముద్రుడు అంతర్హితుడైనాడు. వెంటనే నలుడులేచి రామునితో ఇలాగన్నాడు.

—: బొను :—

అహం సేతుం కరిష్యామి
విస్తీర్ణే వరుణాలయే
పితుస్సామర్థ్య మాసాద్య
తత్వమాహ మహోదధిః 44

బొను సేతువునిర్మించాలి ప్రభూ! నేను చేస్తాను అనని. ఈ సముద్రం ఎంత విస్తీర్ణంఉందో అంతాకావాలంటే సేతు నిర్మాణంచేయగలను. అది నా తండ్రి వల్ల నాకు సంక్రమించినశక్తి. సముద్రుడుచెప్పినదంతా నిజమే.

[సశేషం]

తెఫలు

ప్రార్థన

అర్యా 1969నం ము మిల్కు ప్రాజెక్టువారు పాల విక్రయమునకు కమీషన్ ఏజెంట్లను నియమించినారు. అప్పుడు పాల అమ్మకముపై లీటరుకు 2 పైసలు చొప్పున ఇచ్చెడివారు 1970 సం. ములో కమీషనును లీటరుకు 1.6 పైసలకు తగ్గించినారు. 1976సం. ములో లీటరుకు 3 పైసలకు పెంచియున్నారు 1978 సం ములో 4 పైసలకు పెంచుచున్నట్లు ప్రకటించి పెంచి యుండలేదు కాని పాల రేటు 6 సార్లు పెంచియున్నారు పాల రేటు పెంచినప్పుడిల్లా మా కమీషను రేటు కూడా పెంచగలము అని చెప్పియున్నారు మేము ఎన్నోసార్లు మంత్రిగారికి చెర్మన్‌గారికి మేనేజింగ్ డైరెక్టరుగారికి మనవి చేసుకున్నా ప్రయోజనము లేకపోయెను

రాను రాను నిత్యావసర వస్తువుల ధరలు ఇంటి అద్దెలు పెరిగి వచ్చు కమీషను సరిపోక కుటుంబమును పోషించుకొనుట చాలా దుర్లభముగా ఉన్నది. మేము ప్రతి రాత్రి 2 నుండి ఉదయం 6 గంటల వరకు మరియు మధ్యాహ్నం 1 నుండి 6 గంటలవరకు పని చేయుచున్నాము రాత్రి నిద్రలేమి కారణముచే పేరు వ్యాపకములు చేయుటకు కుదరంలం లేదు ఘమారు 12 సం ముల నుండి అలవాటు పడియున్నాము 8 సం. ముల నుండి మా కమీషను పెంచియుండలేదు కనుక దయతో కమీషన్ పెంచి న్యాయము చేకూర్చవలసి విజ్ఞప్తి చేయుచున్నాము

రాజధానిలోని పాల కమీషన్ ఏజెంట్లరిలే నిరసనలు జయప్రదంగాకొరుచూ విజయవాడ కమీషన్ ఏజెంట్లు కూడా హర్తాలు ప్రకటించి వారి కోరికలు మా కోరికలుగా భావించి వెంటనే పరిష్కరించి న్యాయము చేయ ప్రార్థన.

— ఆం.ప్రదే. డి. కా పాలవ్యాపారుల ఏజెంట్ల సంక్షేమ సంఘం కార్యదర్శి కలపాల నరబ్రహ్మయ్య విజయవాడ.

పాపం సత్తా లేదు

అర్యా, మన రాష్ట్రంలో కాంగ్రెసు(ఐ) కి అసెంబ్లిలో 250 మంది ఎమ్ ఎల్. ఏ లు ఉన్నా ఇక్కడ ఉన్న వారికి ఎవరి సలాలేదు అని, పైనుండి క్రిందకి శ్రీ విజయభాస్కర్ రెడ్డిగార్ని దించి, 6 కోట్లు ఆంధ్రులకు ముఖ్యమంత్రిని చేసారు మన ప్రధానిగారు

— ఎమ్. రమణారావు డా॥ ఎన్ టి.ఆర్ పేన్స్ ఎసోషియేషన్. సోంపేట (శ్రీకాకుళం)

శీతకన్ను

అర్యా హైదరాబాద్ ఆఫ్‌స్పిన్నర్ శివలాల్‌యాదవ్ పై మన గవస్కార్ ఎప్పుడూ శీత కన్ను వేయడము వలన ఈ యువ క్రీడాకారునకు ఎప్పుడు నిరుత్సాహమే ఎదురు అవుచున్నది. మొన్న ఇంగ్లాండ్‌లో భారత క్రికెట్ జట్టుకి "టెస్ట్" మాచ్‌లు ఆడినప్పుడు ఒక్క టెస్ట్‌లో కూడా అవకాశము ఇవ్వకపోవడము ఆశ్చర్యకరము

— ఎన్. ఆదినారాయణ టీచరు పి. బి. వి. యు. పి తెలుగుస్కూలు, 10వ లేను, కమాటిపూరా. బొంబాయి—400008

మనవి

అర్యా ప్రధానమంత్రి శ్రీమతి గాంధి నియోజక వర్గంలోని దోమకొండలో. కామారెడ్డి తాలూకాలో ఎన్నో గ్రామాలలో తపాలా సౌకర్యాలు లేవు.

కొనాపూర్ సంతాయి పేట అక్కాపూర్ ర్యాగిట్లపల్లి, శాబ్దిపూర్ కిన్నాపూర్ తిర్మన్‌పల్లి దేవునిపల్లి గ్రామాలల్లో నయినా తపాలా సదుపాయాలు ఏర్పాటు చెయ్యాలని మనవి

— డి నారాయణ ప్రధాన కార్యదర్శి తాలూకా కాంగ్రెస్(ఐ) కార్యాలయం, కామారెడ్డి మెదకు)



రాజధానిముచ్చట్లు

అక్టోబరు 3న మా విజయనగర్‌కాలనీవెల్ఫేర్‌అసోసియేషన్‌పంచవర్షిక సర్వసభ్య సమావేశంజరిగింది. మధ్యాహ్నంమూడుగంటలకు మొదలుకావలసిన కార్యక్రమం 'కోరం'కోసం దాదాపు ఒకగంటసేపు తాళవలసివచ్చింది. అటుపైన పుర్లాకెడ్డిమిటాయితోతియ్యగా ప్రారంభమై సమావేశం కొంచెంసేపట్లోనే 'కారంకారం'గామారి మనలసెంట్రీ, పార్లమెంటు సమావేశాలను జ్ఞప్తికితెచ్చింది. కేకలు, అరుపులు, ఆవేశాలు, ఉద్రేకాలతో విన్నపెద్ద తారతమ్యం ఏమీకానిపించలేదు. నానరసనకూచున్నవారూలేరు 'మా రాజకీయసమావేశాలే నయమే' అన్నారంటే ఆఉద్రతిని వూహించుకోవచ్చు. బహుశా మనజాతి ప్రవర్తనావరోళే ఈవిధంగా పరిణమిస్తున్నదేమో! శాంతంగా, సమరసంగా, అభిప్రాయాలువెల్లడించి, చర్చించి నిర్ణయాలు తీర్మానాలు చేసుకునేరోజులు మరిరావేమో!!

* * *

ఇక్కడి ముకరంజాహిల్స్‌రోడ్‌లోని 'హాండ్‌లూమ్‌హౌస్'నెలకొని నాలుగైదేండ్లుఅయినా లోపలికివెళ్లటం ఇటీవలే తటస్థించింది. తొలిదర్శనంలో ఒకమయసభవలె వుండి ఎక్కడ ఏవస్త్రాలు దొరుకుతాయోతెలిసేటోర్లులు అన్నీఇంగ్లీషులో ఉన్నాయి. ఈదుకాణంఇంగ్లీషు వచ్చినవారికే ఉద్దేశించబడిందేమో మరి!

ముందు నాకు 'సిల్కులు'అన్నబోర్డులే కనిపించినందున మాలుబట్టలు ఎక్కడ అని ఆడగవలసివచ్చింది. అవిమేడమీదఉన్నాయి.. లక్కరంగు గోరంచుపంచలు ఆంధ్రుల ప్రత్యేకత అని ఎందుకో నామనసులో నిలిచిపోయింది. అవిఅంటేనాకు చాలాఇష్టం. ఈమధ్య అవి ఎక్కడా కనిపించటంలేదు. ఇక్కడ ఉన్నవేమో అనిఅడిగాను. అటువంటివి ఇప్పుడు రావటం లేదన్నారు.

ఉత్తరీయాలవలె కనిపించినవాటినిచూపి అవేమిటి అనిఅడిగితే 'అంగవస్త్రాలు'అని చెప్పారు!

ఆహా! ఇడ్లీవడ, దోసె, సాంబారు, రసంవలె తమిళులు 'అంగవస్త్రం'కూడా తెలుగైపోయిందిగదా అనిపించింది. ఇకఆంధ్రుల 'అంగవస్త్రాలు' ఇటువంటి హైక్లాస్ అంగళ్లలో ఎందుకు వుంటాయి.

* * *

అంతాతిరిగి చూసిన మీదట వివిధ ప్రాంతాల చేనేతవస్త్రాలుఅమ్మే ఈ అంగడిలో ఆయా ప్రాంతాలవాటిని విడివిడిగా కనిపించేటట్లు పెడితే బాగుంటుందని అనిపించింది. పోల్చి చూసి నచ్చినవి కొనుక్కునేందుకు ఆ పద్ధతిబాగా [illegible] అంతేకాదు. చిన్నాంపేట పట్టుచీరచూసి బిహారుసిల్కుచీర అనిచెప్పేఅమ్మకుండా [illegible] ఇదొక మార్గం. లేదా ఆయాబట్టలపై వాటితయారీవగైరా వివరాలు తెలిపే చీటీలు అయినా వుండాలి.

* * *

ఈమధ్య నాపేర ఒక ఉత్తరంవచ్చింది. ఇన్‌లాండ్‌లెటర్ అడ్రస్ ఇంగ్లీషులోవుంది. [illegible] అపరిచితంగా కనిపించితే పరిశీలనగా చూశాను. ఎరిగినవారెవరి దస్తూరీకాదు. ఎక్కడనుంచాఅని తపాలాముద్రలూచూస్తే, ఇంగ్లీషులో 'యు కాండ్రె' అని చివరి అక్షరాలు, హిందీలో 'నివా'అని మొదట్లో ఉన్న అక్షరంలో మాత్రం తెలిశాయి. చించిచూస్తే అంతా ఇంగ్లీషు చేత్రవాలే. వోం తిరుపతి శ్రీ వేంకటాచలపతి సహాయం అనిప్రారంభం. క్రింద శ్రీ వేంకటాచలపతి అని సంతకంతో ముగింపు.

* * *

అదేమి ఉత్తరమో ఈసరికే పలువురు పటిటులకు బోధపడి వుంటుంది. తిరుపతి వేంకటేశ్వరస్వామిపేరిట ప్రచారంఅయి గొలుసుఉత్తరం. ఈగొలుసును పెంచితే దైవప్రసన్నత ఐశ్వర్యవంతులు అవుతారనీ తెంచితే ఇదుములపాలవుతారనీ, అందులోని సందేశం. అందిన 96 గంటలలోగా దానికి20 ప్రతులుతీసి 'సజ్జనుల'కు పంపాలట. అట్లాపంపిన ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసరుకి 5లక్షల రూపాయలువచ్చాయట. వెంకటరాఘవన్ అనేఆయనకు 21 లక్షలు వచ్చి, అతడుగొలుసును తెంచటంవల్ల అంతాపోయిందిట! రమేశ్‌అనేఆయన 20 ప్రతులు పంపగా లాటరీలో లక్షరూపాయలు వచ్చాయట. అనంతరామఅయ్యర్ అనేవారుతప్పనిసరిగా వచ్చిన ఇటువంటి ఉత్తరాన్ని ఎక్కడోపెట్టి మరిచిపోతే కొన్నిరోజులలోనే ఆయన ఉద్యోగంకాస్తా వూడిపోయిందిట. దరిమిలా ఉత్తరం కనిపించగా 20 ప్రతులుతీసిపంపినమీదటనే రోజులతో పూర్వంకంటే మంచిఉద్యోగం దొరికిందిట!

* * *

సత్యనారాయణవ్రతం కథలమాదిరిగాఉన్న సంఘటనలు ఉదహరించి ఈరోజులలో ఇంకా ఇటువంటి 'భక్తిప్రచారం' సాగుతున్నదంటే ఏమనుకోవాలో తెలియటంలేదు. వీటిని నమ్మి, ఐశ్వర్యం ఆశించి, ఆరేడురూపాయలు తగలేసుకునేవారు వుంటారా అంటే ఎందుకు వుండరు? వివిధరాష్ట్ర ప్రభుత్వాల లాటరీలను చూడటంలేదా? ఎట్టి శ్రమలేకుండ లక్షాధికారులుకావాలనే పేరాశతో ప్రతినెలా పదీ,పరకా, పాతికాటరీటిక్కెట్లకు వెచ్చించేవారు దేవునిపేరిట మరి పదిరూపాయలు ఖర్చుపెట్టటానికి వెనుదీస్తారా? ఆశాపాశము దాగదున్ నిడువుగదా!

* * *

ఇంతకీ నాకువచ్చిన ఉత్తరంలో ఉదహరించినపేర్లు చూస్తే—అది తమిళనాడులో ఎక్కడినుంచో వచ్చిందని అనుకోవచ్చు. అదిప్రాసిన ఆ మహానుభావుడు నాపేరు, చిరునామా ఎట్లా సంపాదించాడో మరి!

— ఎం. ఎస్. శర్మ.

దినఫలం

14.10.1982 గురువారం

శక సం. 1904 ఆశ్వయుజం-22

• మేషం : దినమంతా హడావుడితో పోతుంది. భారీ వ్యాపారమయిన పత్రికా ప్రకటనమైన సాహితీరంగ పరిశ్రమయినా సుకరంగా సాగిపోతుందిగాని. ధనార్జనకు శ్రమించాలి.

• వృషభం : వ్యాపారంలో సుగుణం కనిపిస్తుంది అనుకున్నంతలాభం కనిపించకపోయినా అన్నివిధాలా బాగున్నదనిపిస్తుంది ప్రణయరంగంలో మీకు సదవకాశాలు లభిస్తాయి.

• మిథునం : అధికారులవలని జరుగదగినపనులున్నా గ్రామపెద్దలవలన పరిష్కరింపబడవలసిన వ్యవహారాలున్నా ఆస్తిసంబంధమైన వ్యవహారాలున్నా ఈదినాన శుభపర్యవసానమే

• కర్కాటకం : ధనాదాయం తృప్తికరంగాఉంటుంది. చేయివదలిపోయిన డబ్బు అందటం. అవసరాలుగడచిపోవటం జరుగుతుంది నూతనవిషయాలు తెలిసికోగలరు

• సింహం : మాటకుమర్యాద పెంపు వృత్తియందు అభివృద్ధి అంతో ఇంతో ఆదాయం కళాసాహిత్యరంగాలలో చెయిరిగిఉంటే. సదవకాశాలు లభిస్తాయి

• కన్య : ప్రసిద్ధులయినవారినో ఆప్తమిత్రులనో ఆత్మీయులనో కలసికోవటం జరుగుతుంది. వృత్తిఉద్యోగాలందు మీ ప్రయత్నాలు రాణిస్తాయి.

• తుల : ఆరోగ్యలోపం ఏర్పడుతుందేమో జాగ్రత్తగాచూచుకోవాలి. పది మందిలో పేరు ప్రతిష్ఠలు అతిశయింపగలవు క్రయవిక్రయాలందు లాభదాయకమైన దినం.

• వృశ్చికం : పేరు తెచ్చుకోవాలనిగాని. కీర్తి వృద్ధినొందించుకోవాలనిగాని ధార్మికుడనే పేరు పొందాలనిగాని ప్రయత్నించి చాలా ఉదాసంగాఉండరాదు. ఎదుటకుడబ్బుయివ్వటం క్షేమంగాదు.

• ధనుస్సు : ఇతరుల చేతికిపోయిన డబ్బు తిరిగిరాలేదని ఆవేదనపడుతారు. కొందరుకు దైనందినవ్యవహారాలకు డబ్బుచాలక ఇబ్బందిపడుతారు కొందరకుదినమంతా వ్యర్థఅవుతుంది.

• మకరం : ప్రయాణాలు చేయవలసిరావటం చేసేవ్యాపారాలలో ఇబ్బందికనిపించటం. వస్తుసేకరణకు తాపత్రయపడటం అందులకు కోడుకుటుంబఇబ్బందులు కోడవుతాయి.

• కుంభం : వస్తువాహనాలు కొనుగోలుచేయటం వ్యాపారమిత్తం ప్రయాణించటం దూరదేశప్రయాణాలనుగూర్చి ఆలోచించటం ఈదినం మీకు చెప్పదగినఅంశాలు

• మీనం : ఉదయాన్నేఎవరో హఠాత్తుగా ఇల్లుచేరుతారు. సంగీతం, నాట్యం వాద్యములందు ప్రావీణ్యం గలవారికి హితకరులకు పత్రికా రచయితలకు మేలైనదినం

పిద్వానికొటనత్యరంగయ్యశాస్త్రి

అమెరికా కెనడా ఓడరేవులకు ప్రయాణం యాత్ర!

జలకన్య "స్నేహానంద్"

(నిన్నటి సంచిక తరువాయి)

7

మరునటిరోజు ఉదయం కృష్ణ అన్నయ్యకు బాగాలేదని టెలిగ్రాం రావటంతో బయల్దేరి వెళ్ళాము మా యింటికి.

కృష్ణ అన్నయ్యకు చాలా రోజులుగా నలతగాఉన్నది. ఈ మధ్య తరచూ జ్వరం రావటంతో పరీక్షలుచేసి బ్లడ్ క్యాన్సర్ అని తేల్చారట.

బలంగా, దృఢంగా ఉండే అన్న పీనుగులా తయారయాడు. అన్న నా స్థితిలో చూచి అత్త కళ్ళనీళ్ళు పెట్టుకుంది

డాక్టర్ల సలహాపై అన్నను హైదరాబాదు కాన్సరు హాస్పిటలుకు తీసికొని వెళ్ళాం నేను. అమ్మా-నాన్న

అత్త-మామ తిరిగి వాళ్ళ ఊరు వెళ్ళిపోయారు

హైదరాబాదులో అన్నకు మళ్ళీ ఎన్నో పరీక్షలుజరిపి కరెంటు వైద్యం. బ్లడ్ కాన్సరుకు కొత్తగా వచ్చిన టాబ్లెట్లు ఇచ్చారు. దాదాపు నెల రోజుల తర్వాత ఇంటికి పంపారు

కాలేజీకి వెళ్ళలేదే ముందు నాగాయితిప్ప వెళ్ళాను. జలకన్యను చూద్దామని.

అన్నయ్య గూర్చి సమాచారం ఆరిగాక అత్త "చూశావా జగన్ "ఫాదర్ పోస్"కు అర్థాంతరంగా ఆఫ్రికాలోని ఏదో దేశానికి ట్రాన్స్‌ఫర్ అయింది. మేము మీ ఊరి నుండి వస్తేనరికే వెళ్ళిపోయారు అడ్రసు కూడా ఎవరకూ ఇచ్చి వెళ్ళలేదు" అన్నది.

"ఎంతో స్నేహంగా ఉండేవాడు. ఉత్తరం వ్రాద్దామంటే అడ్రసు లేదు బందరు వెళ్ళినపుడు బిషప్‌గారి నడిగి అయినా తెలిసికోవాలి "ఫాదర్ అడ్రస్" అని అన్నాడు రామయ్య.

ఏదో చెప్పలేని విరుత్సాహం మనసును ఆవహించింది.

అత్త-మామ ఉండమని అంటున్నా వినకుండా బయల్దేరాను. బందరులో అగి బిషప్‌గారిని కనుక్కుంటే "ఫాదర్" అడ్రసు తెలియదనీ. ఎమర్జెన్సీ ట్రాన్స్‌ఫర్ వచ్చి వెళ్ళిపోయాడనీ చెప్పాడు.

+ + + + +

గుంటూరువచ్చి మరలా కాలేజి జీవితంలోకి తొరవడ్డాను.

అఖరు సంవత్సరం నాలుగు పరీక్షలు పానవాలి. చదువుతో కుస్తీ పట్టటానికే తీరదు. జలకన్య మాత్రం ఎప్పుడూ అత్త ఇచ్చిన నూలు చీరె కట్టుకొని, బొట్టు-కాటుక పెట్టుకొని గాజులు ధరించి మనోనేత్రం ముందు ప్రత్యక్షం అవుతూనే ఉంది.

పవన్ మాత్రం "నీవా కామినీ పిశాచి బారి నుండి తప్పించుకొని సభ్యవంతే దాలు" అనేవాడు.

ఏమి సమాధానం చెప్పేవాడ్నికాదు.

ఉత్తరం వ్రాయటానికి జలకన్య అడ్రసు కాని. తండ్రి పేరు కాని కూడ తెలిసికోకముందే అకస్మాత్తుగా అన్న అనారోగ్యంవలన వచ్చిపేళానాయె. యం. బి; బి. యస్. పాసయినాక కెనడాలో జలకన్యవాళ్ళ ఊరికి వెళ్ళి అమెను కనులారా చూస్తే కాని నాకు మనశ్శాంతి ఉండదనిపించింది.

పరీక్షలకు ప్రిపేర్ అవటంతో అఖరు సంవత్సరం త్వరగా గడిచి పోయింది.

అఖరు సంవత్సరము అనేక విధాల మెడిసిన్ చదివే విద్యార్థి జీవితంలో ప్రాధాన్యత సంతరించుకొంటుంది. బాల్యం పూర్తిగా కడసి స్థితిలో మెడికల్ కాలేజీలో చేరిన విద్యార్థి మానసికంగానూ శారీరకంగానూ పూర్ణ యవ్వన దశకు చేరి వయసుకు మించిన అనుభవాన్ని అన్ని విధాల తెలిసికొని సంపూర్ణ విశ్వాసంతో భావి జీవితంలో అడుగుపెట్టటానికి సంసిద్ధు డియిపోతాడు.

రెండు మూడు సంవత్సరాలక్రితంనుంచీ సహాధ్యాయినితోనో స్టూడెంట్ నర్సుతోనో ఏర్పడ్డ మోహానికి అనుబంధం కొంచెం విషయంలోనయినా ప్రబలమయి దాంపత్యజీవితంలో అడుగుపెట్టటానికి ఉవ్విళ్ళూరుతూ ఉంటారు అఖరు సంవత్సరం వైద్య విద్యార్థులు. అమెరికా వెళ్లాలనుకొన్నాను

హౌస్ సర్జనుగా పని చేస్తుండగానే ఫిలిఫైన్స్ వెళ్ళి ఇ. సి. యఫ్. యమ్. జి. పరీక్ష పాసయ్యాను. ఆ పరీక్ష పాసయితే గాని అమెరికాలోని హాస్పటల్స్‌లో ఉద్యోగం దొరకదు

అన్న ఆరోగ్యం బాగాలేదు. నువ్వు అమెరికా వెళ్ళటం ఎందుకని అమ్మా-నాన్న పొరపాగారు.

ఇక్కడ ఉంటే ఉద్యోగం దొరకదు ప్రైవేటు ప్రాక్టీసు చేసుకోటాని కనువైన ఊర్లులేవు. అందువలన వైద్యశాస్త్రంలో అధునాతనమైన విధానాలను నేర్చుకోటానికి అమెరికా వెళ్ళితీరాలన్నాను

ఇక ఎటు తిరిగీ వెళ్ళిపోతానని నిర్ధారణ చేసుకొన్నదో ఏమో అమ్మ పెళ్ళిసేసుకోమని తొందర పెటసాగింది

హౌస్ సర్జన్లుగా ఉండగానే నా స్నేహితులలో కొంతమంది సహాధ్యాయినులను మరికొంతమంది నర్సు కొర్సు చదివే యువతులను ప్రేమించటం అమ్మకు తెలుసు.

అందులో కొందరు పెద్దలకు విషయం తెలియపరచి సాంప్రదాయిక పద్ధతిలో వివాహం జరిపించుకొన్నారు.

పెద్దలు ఒప్పుకొంటాన్న ధైర్యంలేనివాళ్ళు తెంపుచేసుకొని స్నేహితుల సమక్షంలో రిజిష్టరు మెరేజి చేసికోటం—తల్లీ-తండ్రీ ముందట ఎడముఖంగా ఉన్నా కొద్దిరోజులలోనే కులాంతర మతాంతర వివాహం చేసికొన్న కొడుకులనూ, కూతుర్లనూ కూడా ఆదరించటం అమ్మ చూచింది.

వివాహ సయినాక ఎట్టి పరిస్థితిలోనూ తమను ఇంట్లోకి రానివ్వరు అని నిర్ధారణ చేసికొన్న కొందరు నా స్నేహితులు గుటు చప్పుడు కాకుండా విదేశాలకు వెళ్ళటానికి అన్నీ ఏర్పాట్లు చేసుకొని చలి మోహసరంగా అంటూ తమకు నచ్చిన యువతితో సహా వెళ్ళిపోవటమూ అమ్మ ఎరుగును.

అటు విదేశాలకు వెళ్ళే తెంపులేక ఇటు ఇంటి దగ్గర తల్లితండ్రులను ఒప్పించగల ధైర్యం లేక ప్రేమించిన వ్యక్తికి దూరమవటానికి మనసొప్పక ఏమి చేతగాని తోచని నిస్సహాయ నిరుత్సాహ స్థితిలో పిచ్చిపనులు చేయబోయేవారి సంగతులూ అమ్మకు తెలుసు.

నా సహాధ్యాయిని జలజ తల్లి-తండ్రులను ఒప్పించలేక మనసిచ్చిన వాడిని మరచిపోలేక మానసికి తొలిసు తట్టుకోలేని స్థితిలో ఉన్నాదిని కావటం తరువాత అందరూ చివాట్లుపెడ్తే పెద్దవాళ్ళు దారికివచ్చి అమె వివాహం కోరుకున్నవాడితో జరిపించటం చాలా మందికి కనువిప్పు కల్గించింది.

"నాకు నచ్చిన కన్య దొరికినప్పుడు తప్పక వివాహం చేసికొంటానని. వివాహం చేసికొన్న వెంటనే యింటికి తీసికొనివచ్చి అమ్మకు చూపుతా"నని చెప్పాను.

నేను వివాహం చేసుకోటం ముఖ్యం కాని ఎవరిని చేసుకొంటాననేది ముఖ్యం కాదనీ నాకు నచ్చిన పిల్లకి స్వాగతం చెపుతాననీ అంది అమ్మ.

"నువ్వు నీ మాట నిలబెట్టుకోవా 'లన్నా నేను.

"నువ్వు నీ మాట నిలబెట్టుకోవాలి" అంది అమ్మ.

× × × × ×

నాకు హౌస్ సర్జన్ అయే సరికి న్యూయార్క్‌లో నిక్కర్ బోకర్ హాస్పిటల్‌లో ఇన్‌టర్నీగా ఉద్యోగం యిస్తూ ఆర్డరు పంపారు

పాస్‌పోర్టుకోసం ఢిల్లీ వెళ్ళినపుడు కెనెడియన్ ఎంబసీలో కనుక్కున్నాను "ఫాదర్" అడ్రసుకోసం. ఏమి ఫలితం కనపడలేదు.

ఢిల్లీలో రోమన్ కాథలికి అర్చి బిషప్‌ని కనుక్కున్నాను. జలకన్య అన్న ఆఫ్రికాలోని మారుమూల ప్రాంతంలో ఎక్కడో ఉన్నాడని పూర్తి చిరునామా తెలియదని చెప్పాడు.

ఆయన అడ్రస్ తెలిసికొని నాకు వ్రాయమని నా న్యూయార్క్ నిక్కర్ బోకర్ హాస్పిటల్ ఎడ్రస్ వ్రాసిన కవరొకటి ఆయన కందించాను. పంపుతాడన్న నమ్మకం లేదుగాని ఆశ చెడ్డది కదా.

జలకన్య అన్న భోగట్టా తెలిస్తే తప్పకుండా నాకు తెలియజేస్తాననే చెప్పాడు అర్చి బిషప్.

(ఇంకా వుంది)

పెళ్లిచూపులు కాదు నరకం!

నేటి వనితల ప్రధాన సమస్యలు - వాటి పరిష్కారం -

రచన: శ్రీమతి వడ్డాది పార్వతీదేవి

రచయిత్రి పరిచయం

పోటీలో నావ్యాసానికి ప్రతేక బహుమతి ప్రకటించారనితెలిసి నేనెంతగానో ఆనందించాను.

నా జీవితంలో చెప్పుకోదగ్గ విశేషాలు లేవు నా పేరలాలు మాత్రం క్లుప్తంగా చెలియపర్చుకుంటాను వయసు: ఇరవై ఒకటి చదువు: పదవతరగతి. సంతానం: ఇద్దరు (ఒకపాప ఒకబాబు) అభిరుచులు: సినిమాలు చూడటం ఎత్రికిలు చదవటం ఆలవాట్లు: వీలున్నప్పుడు కట్లు అలికిలు ముగ్గులు వెయ్యటం ఇటీనీ యింటి పరిసరాల్ని శుభ్రంగావుంచుకోవడం. బాధ్యతలు: సంసారాన్ని చక్కదిద్దుకోవడం పిల్లల్ని సక్రమపద్ధతిలో పెంచాలనుకోవడం. ఈ వ్యాసం పత్రికలో ప్రచురింపబడిన నా మొట్టమొదటిరచన.... 'ఆంధ్రపత్రిక' ద్వారా నా రచన పరిచయంకావడం నాజీవితంలో మొదటివిశేషంగా భావిస్తున్నాను.

శ్రీమతి వి. పార్వతీదేవి

సువిశాలసృష్టిలో స్త్రీల సంఖ్య ఎంతుందో. వాళ్ళకున్న సమస్యల సంఖ్యకూడా అంతే వుందనడంలో అతిశయోక్తి ఏమాత్రంలేదు

ఆడపిల్లగా పుట్టడమే పెద్దసమస్య అనుకొంటున్న యీరోజుల్లో "ప్రధాన సమస్యలు".... "అప్రధానసమస్యలు" అంటూ వేరువేరుగాలేవు కాబట్టి ఆడవాళ్లుగా మనకెదురయే ఏ చిన్నసమస్య అయినా ప్రధానసమస్యగానే భావించాలి ఎందుకంటే—

"అయ్యో ఆడపిల్లా!" అన్న పిటూర్పుతో పురిట్లో మొదలవుతుంది ఆడపుట్టుక మొదటిసమస్య.... ఆ పిల్ల పెరిగి పైచేళాక చుట్టూవున్నసమాజం వల్ల అనలైన సమస్యలు మొలవుతాయి ... ఎందరి ఆశలిచూపుల్నుంచో మరెందరి అల్లరిదృష్టల్నుంచో తనని తాను రక్షించుకోవాల్సివుంటుంది.

అసలు ఆడపిల్ల పుట్టుకవట్ల చిన్నపిల్లలకి చదువెంతో అవసరం. కాబట్టి చదివించితీరాలి. నిష్పాక్షికంగా వివాహ విషయానికొస్తే ఆడపిల్లలు ఎదుర్కొనే సమస్యలు అన్నీ యిన్నీకావు పెళ్లి జరగాలంటే కులం-గోత్రం.... అస్తి అంతస్తు.. డబ్బు - దస్కం.... కట్నాలు-కానుకలు.....అందం-గుణం ... యివన్నీ కుదిరితేనే అప్పుడే పెళ్ళి.

వీటన్నిటికీ ముందు మరో తతంగ ముంది....అదే పెళ్ళి చూపులు వయసులోవున్న ఆడపిల్ల జీవితంలో చదువుతో మధురమైన సరికం' యీ పెళ్లి చూపులు .... శారీరకమైన అందాన్ని కళ్ళతో కొలుచుకోవడం తప్ప మానసికమైన అభిప్రాయాలకి తావులేదు.... పోనీ పిల్ల నచ్చిందికదా అని పెళ్లి జరిపించరు 'కట్నం' పెద్ద బ్రేకు వేసి బేరం పెడతారు .... బేరం కుదిరితేనే పెళ్ళి జరిపిస్తారు. ఆ తర్వాత తమ చూపు చూపేధోరణి మార్చుకోవాలి. "పుత్రుడు పుటినంతనె...." అన్న పద్యంలా పెరిగినతర్వాతకిదా ఎవరు వుద్ధరిస్తారన్నది.... కాకపోతే మగపిల్లాడు అనిగానే పెద్దయ్యాక కట్నం తెచ్చిపెడతాడని ఆశ

ఇక చదువు విషయానికొస్తే.... యిక్కడా ఆడపిల్లకి అన్యాయమే.

"ఆడపిల్లకి చదువెందుకు ? .... వుద్యోగాలుచెయ్యాలా వూళ్లేలాలా ?. చాల్లె యీ చదువు. యింకెందుకు?...." అని తీపిపారేస్తాడు మధ్యలో చదువు మానిపించేస్తారు. చదువుకోవాలన్న శ్రద్ధ వున్నప్పటికీ ! అదే మగడైనా తే శ్రద్ధలేకున్నా. ప్రతియేడూతప్పుతున్నా పట్టు బట్టి పీఱలుకట్టి బలవంతాన చదివిస్తారు.... వుద్యోగంచేసి పోషిస్తాడనో లేక కట్నం తెచ్చిపెడతాడనో.

యీ పక్షపాతధోరణి మానుకోవాలి శ్రద్ధవుండి చదువుకొనేవాళ్ళని ఆడయినా మగయినా చదివించాలి అరికాస్తోమతనిబట్టి. యీ రోజుల్లో ఆడవుద్యోగాలుచేసే స్త్రీలక్కూడ ఆర్థిక స్వాతంత్ర్యం వుండడంచే ఆశ్చర్యం కాదు....యీనాటి మన సమాజంలో. సంసారంలో స్త్రీ పాత్ర. సహకారం ఎంతో వుంది కాబటి ఆమెకి ఆర్థిక స్వాతంత్ర్యం చాలా అవసరం .... యిది కేవలం స్త్రీ-పురుషుల మధ్య ఏర్పడే సదవగాహన ద్వారా మాత్రమే పరిష్కారమవుతుంది....

—శ్రీమతి వడ్డాది పార్వతి

రూ. 150 లు బహుమతి పొందిన వ్యాసం

చట్టంవున్నా అమలుసున్నా

బందరు రజకుల కష్టాలు: హెచ్చరికలు

ఆంధ్రప్రదేశ్ రజక అభివృద్ధి సంస్థ,కృష్ణా జిల్లాశాఖఅధ్యక్షులు పూకంటిసోములు, ప్రదానకార్యదర్శి ఉప్పిరెట్ల వెంకటేశ్వరరావు ప్రాంతీయ కార్యదర్శి శ్రీ కర్లేసల్లిరాజనాథం లతో జరిపిన సమావేశంలో వీరు సమస్యలపై వివరించిన అభిప్రాయాలే ఇవి.

"మానవ సమాజము వస్త్రధారణ చేయడం నేర్చినప్పటి నుండి ప్రతిగ్రామం, పట్టణములో రజకవృత్తి సౌభ్యం కొరకు వృత్తిచెరువులు కేటాయించబడి వివిధ ప్రదేశాలుగా పరిగణిస్తూ ప్రభుత్వ రికార్డులలో జిల్లాబోర్డుల చట్టం, జి. ఒ. నెం.3838/ జి. ఒ. నెం. 1009 తేది 19.3.37లో నమోదు చేయబడింది. 1920 ప్రజారోగ్య చట్టం 24వ నిబంధన ప్రకారం రజకవృత్తి చెరువులకుఅంతరాయంకల్గించటం,నీటినికలుషితం చేసినా జైలుశిక్షకు బాధ్యులనేర్కొనబడింది. 1950 గ్రామ పంచాయతీచట్టం కూడా వీరికి వృత్తి రక్షణ కల్పించబడింది. జి. ఒ. ఎం. ఎస్. 892 ప్రకారం పంచాయతీలు, పురపాలక సంఘాలు ఈ వృత్తి దారులకు ఒక చెరువును ప్రత్యేకంగా కేటాయించి, ఆ విధంగా కేటాయించిన చెరువుల్లో నీరు ఎండిపోయినప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన చెరువులలో మాత్రమేచేపల పెంపకం అమలు జరపాలని, ఈ చెరువుల్లో పూడిక వగైరా ఖర్చుకు వార్షిక బడ్జెటులో కేటాయింపు జరగాలని, యిలా జరిగిన చెరువుల్లో చేపలు పట్టుకునే హక్కు రజకులకు లీజుయివ్వాలని, ఉత్తర్వులుయిచ్చి, వీటినిఅమలు పరచాలని—పురపాలకసంఘాల అధికారులు అమలు జరపాలని జరీలాలు జారీ చేయటం, యిందుకు జి. ఒ. నెం 343 తేది 10—4—78 లో లీజు నిర్ణయాలకు పంచాయతీ అధికారులకు అధికారాలు యిచ్చినప్పారు. 5 సం.రాలు ఈ చెరువుల అభివృద్ధికి అయ్యేఖర్చు, పంచాయతీ సిబ్బందితో చేయబడిన చేపపిల్లల ఖరీదు పిటిషనర్కొటులో అమ్మకధర వల్ల వచ్చిన ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని లీజు నిర్ణయించాలని సూత్రీకరించటం,జి. ఒ. 364 పంచాయతీ రాజ 20.5.82 ప్రకారం ఈ లీజు రేటు ప్రతి 3 సం.రాలకు ఒక పర్యాయం జరిపి లీజు సొమ్ము వాయిదాల పద్ధతిపై చెల్లించాలని ఆదేశించటం కూడా జరిగింది.

ఒందరు బలరాముని పేటలో ప్రత్యేకంగా దోభీఖానాలు లేక చిన్న గుంటల్లో బట్టలు వుతుక్కుంటున్న రజకులు

అయితే పంచాయతీలు,పురపాలకసంఘాలు ఈ ఉత్తర్వులు ప్రక్కకు నెట్టి వీటిని, ఆచరణలో పెట్టకుండా, నేలాది రూపాయలు నిర్మించుండం లీజు కట్ట నిచో యితరులకు అనుమతించటం చెరువుల చుట్టూ వుండే కాలి ప్రదేశాలలో ఆక్రమణలకు అనుమతించటం, వృత్తియే జీవనాధారంగా బ్రతుకు రజకుల జీవనోపాధికి అంతరాయం కలిగేలాగున పంచాయతీ అధికారులు ప్రవర్తిస్తున్నారని, నుల్లపోలు, రామచంద్రపేట, గోవవరం, అలూరు,భట్లపెనుమర్రు,పమిడిముక్కల,పట చెరువు విస్తర్ణపేట వగైరా గ్రామాలకు చెందిన, పంచాయతీ రికార్డులు తనిఖీ చేస్తే ఈ వాస్తవసత్యం నెల్లడవుతుందని చెపుతున్నారు.

పూర్వకాలంనుండిరజకవృత్తి చెరువులుగా వున్న చెరువులుకూడా ఈ నాడు రజకవృత్తివి కావని, అసలు రజకుల వృత్తికి చెరువులు కేటాయించాల్సిన అవసరం లేదని, జిల్లా కలెక్టరు ఉత్తర్వులు తోసే అప్పుడు సరిదిద్దటం జరుగుతుందనిపంచాయతీ పాలకులు అంటున్నారని, తమకిష్టంలేని వార్డికి నివేదికల సమీక్షా సమయంలో బడ్జెటు కేటాయింపులలో గాని, రజకవృత్తి చెరువుల విషయం సౌకర్యం పంచాయతీ అధికారులుప్రస్తావించటం జరగటం లేదని ఈ నాయకులు ఆరోపిస్తున్నారు.

పబ్లిక్ హెల్త్ శాఖవారు, కూడా దీనిని గురించి పంచాయతీ అధికారుల, పాలకులకు బాధ్యత గుర్తింపచేసేచట్టరీత్యా అమలు జరిపించటంలేదని కూడా వీరు అంటున్నారు. ఈ విషయంపై జి.ఒ. నెం. 892, జి.ఒ. నెం. 343 ను పై భాగంలో వివరించినట్టు అమలు జరపాలని తాము కోరుతున్నామని, తమ సంఘ రాష్ట్రం మొత్తానికి సాపైటీ చట్ట ంక్రింద రిజిష్టర్ కాబడిందని, అందుచేత ఈ సంఘ సభ్యులు గ్రామసంఘాలు తాలూకా,జిల్లా, ప్రాంతీయ సంఘాలు తమ అనుబంధశాఖలేనని,అందుచేతనే సంఘాలు విడిగా రిజిస్ట్రేషను చేయించాల్సిన నిర్బంధం లేకుండా మా అనుబంధ సంస్థలకుచెరువులు విడిగా కేటాయించేలాగు పంచాయతీలకు ఆదేశాలు యివ్వాల్సిన అవసరం వుందని ఈ నాయకులు వాదిస్తున్నారు.

[ఇంకా వుంది]

ఏలూరులో 15 శాతం అద్దె అలవెన్సుకు విజ్ఞప్తి

ఏలూరు, అక్టోబరు 13: రాష్ట్ర ప్రభుత్వం ఇంటి అద్దె అలవెన్సును 15 శాతంకు పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వు కాకినాడ, రాజమండ్రి, కర్నూలు, నెల్లూరు పట్టణాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు వర్తిస్తున్నది. అయితే 1981 జనాభా లెక్కల అనుసరించి ఏలూరు పట్టణ జనాభా 2 లక్షల లోపు ఉన్నందున ఈ ఉత్తర్వు వర్తింపు చేయుట లేదు.

మూడు జిల్లాలకు అనగా కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు కేంద్రంగా అనగా సెంట్రల్ జోన్ (11)కు ముఖ్య పట్టణంగా వున్న ఏలూరులో ఎన్నో మూడు జిల్లాల ప్రాంతీయ కార్యాలయాలు వుండటంతో వందల కొలది ప్రభుత్వోద్యోగులు ఇక్కడ పని చేస్తున్నారు. అంతేగాక సత్రంపాడు హాస్టలుకాలని వగైరా పరిసర ప్రాంతాల జనాభా ఏలూరులో చేర్చలేదు. అందువల్ల 2 లక్షలకు తగ్గినది.

అంతేగాక జనాభా లెక్కల సేకరణలో అనేక అవకతవకలు జరిగినవి. ఈ కారణములు పురస్కరించుకొని 2 లక్షల మించిన జనాభాగల ఏలూరు పట్టణ మును 15శాతం ఇంటి అద్దె అలవెన్సు వర్తింపు జేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వ టైపిస్టులు, స్టెనోల సంఘం పశ్చిమ గోదావరి జిల్లా శాఖ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. (స్వ.వి)

పేదలకు ఉపయోగించని ప్రణాళికలు: డా. మూర్తి విమర్శ

గుంటూరు, అక్టోబరు 13: మనదేశంలో ప్రతి గ్రామంలో అయిదుగురు, ప్రతి బ్లాకులో 25 మంది డాక్టరు శాస్త్రవేత్తలను, సాంకేతిక నిపుణులను కలిగి ప్రపంచంలో శాస్త్రీయ సంపదలో 3వ స్థానం కలిగి యున్నామని పేదరికం నిర్మూలించాలని. కోట్లాది రూపాయలను ఖర్చు పెడుతున్నాం గానీ పేదరికం ఇంకా పెరుగుతున్నదేగానీ తగ్గడం లేదని డా.డి. కె. మూర్తి అన్నారు

లైట్రిషనే ప్రోగ్రాం వారి శిక్షణశాలకుల శిబిరాన్ని ప్రారంభిస్తూ కొనూరు వ్యవసాయ విశ్వవిద్యాలయ మాజీ ఉపాధ్యక్షుడు డా. మూర్తి నేడు మనకు కావలసింది డబ్బు, సాంకేతిక పరిజ్ఞానంకాదని సానికంగా గ్రామాలలో సామూహికనాయకత్వం, గ్రామీణులతో కలసి పని చేయగల సామాజిక కార్యకర్తలని ఆయన అన్నారు. ప్రారంభంలో శ్రీ జి. హనుమంతరావు స్వాగతం పలికారు.

దేశంలో ఏ ప్రాంతంలో ఖర్చు పెట్టని డబ్బును గత ఒక సంవత్సరంలో పిడకోజిల్లాలోరు. 5 కోట్లకుపైగా ఖర్చు పెట్టారని, కాని మరెరాడా కనిపించని పేదరికం అక్కడ కనిపిస్తుందని డా. మూర్తి చెప్పారు.

ఇాటులో తప్ప మన ప్రణాళికలు పేదలకు సహకారిగా లేవని ఆయన విమర్శించారు. పేదవారికని ఏర్పాటుచేసిన ప్రణాళికలను, వారికేని కాలానికి అడగకుండానే మేధావులనబడే వారు రూపొందిస్తున్నారని ఆయన అన్నారు. అభివృద్ధి వల్ల జరిగే లాభాలను వారికి అర్థమయ్యే విధంగా కృషి చేసి, వారే తమస్వయంగా రూపు దిద్దుకొనే విధంగా చూడాలన్నారు.

పాల సేకరణను భారీఎత్తున చేయుట ద్వారా గ్రామీణుల పేదరికం పోలేదు. పాల ఉత్పత్తి పెరగలేదు. కానీ గ్రామాలలోని పాలు పట్టణాలకు తరలించబడి పేదల ఆరోగ్యాన్ని మాని చేకూరుస్తున్నామని డా. మూర్తి ఆలోచించారు.

పేదల కొరకై ఉద్దేశించిన అనేక పథకాలు చిత్తశుద్ధి లోపించి వాస్తవికతలేనందున పేదరికాన్ని మరింతగా పెంచుతున్నవని, పేదలలో స్వయంపమృద్ధి పెంచగలమనే ఆత్మవిశ్వాసాన్ని రూపొందించాలన్నారు. (స్వ.వి)

ఒప్పందం ప్రతుల దహనం: ఉపాధ్యాయుల ప్రత్యక్ష చర్య

బందరు, అక్టోబరు 13: కృష్ణాజిల్లా కలెక్టరుకు యూనియన్ అధ్యక్షులు శ్రీ పి. శీతారామ శర్మ, మున్సిపల్ టీచర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ టి.కె.ఆర్. తులసీదాస్, ఎ.పి.టి. ఆర్గనైజింగు కార్యదర్శి శ్రీ ఎం. హెచ్. ఎల్. కాంతారావు, ఎ. పి. ఎన్. టి. యు. ఆర్గనైజింగు కార్యదర్శి శ్రీ సర్రా వెంకటరత్నం, బందరు, పామర్రు, మొవ్వ సమితి కన్వీనరు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని గర్హిస్తూ ఉపాధ్యాయులు సమైక్యంగా పోరాడవలసిన అవశ్యకతను గుర్తు చేశారు. వివిధ సమితుల నుండి, పట్టణముల నుండిపెక్కుమంది ఉపాధ్యాయులు యీ కార్యక్రమములో పాల్గొన్నారు. ముఖ్య వక్తగా శ్రీకొమరగిరి కృష్ణమోహనరావుగారు పాల్గొన్నారు. (వి)

పరిచయం

మంచాల ఏసుదాసు

చిన్న వయస్సులోనే చిత్ర లేఖనంలో ప్రథమబహుమతులందుకుంటున్న మంచాల ఏసుదాసు వయస్సు 17, బందరులోని ప్రభుత్వ రాంజీ హైస్కూలులో పదవతరగతి పరీక్ష కూడా 1981—82 సం. వ్రాశాడు.

పట్టణ, జిల్లాస్థాయిలో జరిగిన అనేక చిత్రలేఖన పోటీల్లో పాల్గొని బహుమతులు, సర్టిఫికెట్లు సంపాదించుకున్నాడు.

1979లో జీవితభీమా సంస్థ ఉద్యోగుల లలితకళల సంఘం నిర్వహించిన అంతర్జాతీయ బాలల సంవత్సరం ఉత్సవాల్లో డ్రాయింగ్‌లో ప్రథమ బహుమతి, ఆ సంవత్సరంనవంబరులోజిల్లా గ్రంథాలయసంస్థ నిర్వహించిన చిత్ర లేఖనంలో ప్రథమ బహుమతి, మెరిట్ సర్టిఫికేట్ 1980లో గ్రంథాలయ సంస్థ నిర్వహించిన పోటీలో ద్వితీయస్థానంలో ఎన్నిక, 1980 నవంబరు 14 ఆంధ్రప్రదేశ్ బాలల ప్రతిభా అకాడమీ హైదరాబాద్ నిర్వహించిన బాలల ప్రతిభాపాటవ పోటీల్లో జిల్లాలోనిసీనియర్స్ వర్ణచిత్రణపోటీల్లో ప్రథమస్థానం, రాష్ట్రస్థాయి ప్రతిభా పత్రం 1982 ఫిబ్రవరి 14లో అందుకున్నారు.

1981లో ఆర్టు కాంపిటీషనులో లోటరీక్లబ్ మెరిట్ అవార్డు, ఉత్తమ బహుమతి, ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడెమీ హైదరాబాద్ నిర్వహించిన 'పెయింటింగ్' పోటీ సెకండరి స్థాయి విద్యార్థులకు చిత్రకళా సంపద్ నిర్వహించిన దానిలో కూడా ప్రథమ బహుమతి అందుకున్న ఏసుదాసు 1965లో మంచాల వెంటయ్య మరియమ్మ దంపతులకు జన్మించిన సంతానంలో పెద్దకుమారుడు.

పిడుగు రామలింగయ్య

బొబ్బిలి మున్సిపాలిటీ కమిటీలకు ఎన్నిక

బొబ్బిలి, అక్టోబరు 13: బొబ్బిలి మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన ఎన్నికలలో కాంట్రాక్టు కమిటీ సభ్యులుగా శ్రీయుతులు బొబ్బిలి సత్యం, పాలచిన్నం నాయుడు, ముప్పాల అప్పారావు, కర్రి నరసింహులు నాయుడు, శ్రీమతి మందాపి నుపాలక్ష్మి, అంట్యాకుల గోపాలం, ఎస్.వి.జి.ఎస్.ఎస్. ప్రకాశరావు అపాయింట్‌మెంట్ కమిటీ సభ్యులుగా శ్రీయుతులు చింతల వెంకటనాయుడు, శనపతి వెంకట్రావు, కాకర అప్పలస్వామి, డర్రా శంకరరావు, రావు వెంకట సూర్యనారాయణ స్వామి, గెడ్డపాటి సత్యనారాయణ, మజ్జి గోపాలం ఎన్నికైనట్లు గాను, ఈ సభ్యత్వం ఒక సంవత్సర కాల ముండునని మున్సిపల్ కమీషనర్ శ్రీ పి. సూర్యనారాయణగారు తెలియజేశారు. (కం)

—o—

పొన్నూరు బట్టల వర్తక సంఘ కార్యవర్గం

పొన్నూరు, అక్టోబరు 13: పొన్నూరు పట్టణ బట్టల వర్తకుల సంఘ వార్షికోత్సవం శ్రీ వెంకటేశ్వర కల్యాణమంటపంలో జరిగింది.

ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వస్త్రము లపై ప్రవేశ రుసుం తొలగించాలనికోరుతూ సమావేశం తీర్మానించింది.

1982—83 సంవత్సరానికి ఈ క్రింది వారిని కార్యవర్గానికి ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు— శ్రీ టి. వరదరాజులు.ఉపాధ్యక్షుడు—.శ్రీ ఎ. జాలేశ్వరరావు. కార్యదర్శి — శ్రీ పి. హెచ్. రంగారావు. ఉప కార్యదర్శి—శ్రీ సిహెచ్. ఆదిశేషగిరిరావు.సభ్యులు — శ్రీ పి. శ్రీరంగ నాయకులు, శ్రీ పి. పోతురాజు, శ్రీ ఆర్.మోహనరావు, శ్రీ కె. సాంబశివరావు. (కం)

జీతాల చెల్లింపులో జాగు: 'ఆక్టా' విమర్శ

గుడివాడ, అక్టోబరు 13: గందరగోళమైన ఆచరణవిధాన వ్రక్రియలవలన, డి.ఇ.వో. ఆ చే, జీతాల చెల్లింపులో ఆలస్యాలు జరుగుతూ వుండటాన్ని గురించి "ఆక్టా", వివరం ప్రకటించింది.

సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలనీ, లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కొనవలసివుంటుందనీ, ప్రభుత్వానికి హెచ్చరిక చేయబడింది. (కం)

నాకు నచ్చిన సన్నివేశం రచనను పంపేవారు జతపరచవలసిన కూపన్

..... కత్తిరించాలి .....

నాకు నచ్చిన సన్నివేశం

ఆంధ్రపత్రిక దినపత్రిక

పేరు .....

చిరునామా .....

పిన్ .....

పార్టీలో క్రమశిక్షణా రాహిత్యాన్ని సహించేది లేదు: రాజీవ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబరు 13:

రాష్ట్రానికి వచ్చిన సందర్భంగా ఎన్నికలు అనివార్యతలో ఉందేమోనని పార్లమెంటు సభ్యుడు యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్ గాంధీ సూచన ప్రాయంగా తెలిపారు. రాష్ట్రానికి రెండు మూడు రోజుల పర్యటన కోసం ఢిల్లీ నుంచి విమానంలో బ్యాడికి వచ్చిన శ్రీ రాజీవ్ గాంధీకి బేగంపేట విమానాశ్రయంలో విలేకరులు తెలుసుకొని మీడియా ఎన్నికల ఫర్యటనా అని ప్రశ్నించగా శ్రీ గాంధీ ఎన్నికల జరుగబోతున్నాయా అంటూ ఫన్నగా సమాధానం చెప్పారు.

ఎన్నికలు త్వరలోనే ఉండబోవచ్చునని ఆ తర్వాత విదానంగా ఆయన విలేకరులకు చెప్పారు. అయితే ఆ సందర్భమే నిర్ణయించుకొని, ఎన్నికల విషయం ముఖ్యమంత్రిని అడిగితే మంచిదని వారే ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ఇం. కాం. వాయకుల ఢిల్లీ యాత్రతర్వాత రాష్ట్రానికి ఇం. కాంలో పరిస్థితి చక్కబడిందని, ఇప్పుడు అంతా సవ్యంగానే ఉందని ఒక ప్రశ్నకు బదులుగా ఆయన చెప్పారు.

మరో ముఖ్యమంత్రులు ఢిల్లీ ఆహ్వానం అందుకోకపోవటమే ప్రకటించడం వ్యాప్తి ప్రశ్నను దెబ్బతీయడం కాదా అని ప్రశ్నించగా, తాను ఢిల్లీకి వచ్చినదే అని ఆయన ఎదురుప్రశ్న వేశారు.

మొదటగా ఢిల్లీకి వెళ్ళకపోవడం వల్ల ప్రజలకు ఏరోపాలు గుర్తు చేయగా పార్టీలో ప్రజలకి భావ ప్రకటన స్వేచ్ఛ ఉందని ఇందులో తప్పేం అయినా ఈ సంగతిని మీరు తప్పుగా అర్థం చేసుకున్నట్లు లేదని ఒక విలేకరి వ్యాఖ్యానించగా, అలా అనుకోవడానికి పార్టీ అధిష్ఠానవర్గం ఏ కారణమైనా క్రమశిక్షణా రాహిత్యాన్ని అధిష్ఠాన వర్గం ఎప్పుడూ తీవ్రమైన అపరాధంగా పరిగణిస్తుందని శ్రీ రాజీవ్ అన్నారు.

ఎన్నికలు త్వరలోనే ఉండబోవచ్చునని ఆ తర్వాత విదానంగా ఆయన విలేకరులకు చెప్పారు. అయితే ఆ సందర్భమే నిర్ణయించుకొని, ఎన్నికల విషయం ముఖ్యమంత్రిని అడిగితే మంచిదని వారే ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ఇం. కాం. వాయకుల ఢిల్లీ యాత్రతర్వాత రాష్ట్రానికి ఇం. కాంలో పరిస్థితి చక్కబడిందని, ఇప్పుడు అంతా సవ్యంగానే ఉందని ఒక ప్రశ్నకు బదులుగా ఆయన చెప్పారు.

మరో ముఖ్యమంత్రులు ఢిల్లీ ఆహ్వానం అందుకోకపోవటమే ప్రకటించడం వ్యాప్తి ప్రశ్నను దెబ్బతీయడం కాదా అని ప్రశ్నించగా, తాను ఢిల్లీకి వచ్చినదే అని ఆయన ఎదురుప్రశ్న వేశారు.

మొదటగా ఢిల్లీకి వెళ్ళకపోవడం వల్ల ప్రజలకు ఏరోపాలు గుర్తు చేయగా పార్టీలో ప్రజాస్వామ్యానికి భావ ప్రకటన స్వేచ్ఛ ఉందని ఇందులో తప్పేం అయినా ఈ సంగతిని మీరు తప్పుగా అర్థం చేసుకున్నట్లు లేదని ఒక విలేకరి వ్యాఖ్యానించగా, అలా అనుకోవడానికి పార్టీ అధిష్ఠానవర్గం ఏ కారణమైనా క్రమశిక్షణా రాహిత్యాన్ని అధిష్ఠాన వర్గం ఎప్పుడూ తీవ్రమైన అపరాధంగా పరిగణిస్తుందని శ్రీ రాజీవ్ అన్నారు.

పాదయాత్ర

శ్రీ రాజీవ్ హైదరాబాదుకు ముందు సోమవారం దిగిన వెంటనే ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి వ్యవసాయ మంత్రి శ్రీ జనార్దన్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి కార్యాలయంలో పాదయాత్రకు ఇవ్వబోతారు.

మహాత్మాగాంధీ వద్ద సహాయకుడిగా పనిచేసిన మురళీధరరావు ఆయన పనిచేసిన రోజులు గుర్తుచేసుకుని కొద్దిసేపు మాట్లాడారు. ఒకరోజు ఆయన తమ ఇంటికి, ఒక ఉప్పరి ఇంటికి వెళ్ళారని యోగక్షేమాలు విచారించారు. వ్యయం ఉన్నదిగంగా 100 మంది మహిళలకోసం సెప్టిక్ ఎర్పాటు చేసిన పైప్ పంపిణీ తయారీ కేంద్రాన్ని సందర్శించి రోజుకు ఎంత అదాయం వస్తుందని మహిళలను అడిగారు.

శ్రీ రాజీవ్ పాదయాత్ర సందర్భంగా ఎక్కడా పెద్దగా పోలీసు బందోబస్తు కన్పించలేదు. పెద్ద ఎత్తున మంత్రులు అధికారులతో ఆయన వెంట వెళ్ళారు. "అచ్చం ఇందిరాగాంధీ లెక్కనే ఉంది" అని మహాత్మాగాంధీ సెంటర్లో ఒక వృద్ధురాలు వ్యాఖ్యానించగా, "తాతనోట్లెక్కిల్లి ఈ పిల్లకు వచ్చింది" అని మరో వృద్ధుడు అన్నాడు.

అటుమంచి శ్రీ రాజీవ్‌గాంధీ కరీంనగర్‌లోని రంగనాథ్ ముదిరాజ్‌ను ఎదర్పించారు. ప్రజలు వ్యయంతో కిక్కిరిసి ఆనందపడే అనేక సన్నివేశాలు చేసటాలనేదని తమ ఆశయమని అక్కడి ఆయన తమ ప్రస్తావనంగంలో చెప్పారు. అటు నుండి నరసరావుపేట విమానాశ్రయానికి వెళ్ళి, ఏ. ఐ. ఏ. లాంజ్‌లో విశ్రాంతి తీసుకున్నారు. ఆ యన విలేకరులకు సూట్లాడి, అల్పాహారం తీసుకున్నారు. కొద్ది సేపు శ్రీ విజయ భాస్కరరెడ్డి తోను, జనార్దనరెడ్డితోను రాష్ట్ర రాజకీయాలు ముచ్చటించారు.

భవనం గైర్ హాజర్

రాజీవ్‌గాంధీకి స్వాగతం చెప్పడానికి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య కొద్ది సేపే సమావేశంలో ఉండి వెళ్ళిపోయారు. "మీరు మా మీద దయ ఉంచాలి" అని ముఖ్యమంత్రి శ్రీ విజయ భాస్కర రెడ్డి వస్తూ శ్రీ అంజయ్యను పలకరించారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్‌రాం విమానాశ్రయానికి రాకపోవడం కొట్టవచ్చినట్లు కన్పించింది.

అనేకమంది మంత్రులు, కానన సభ్యులు స్వాగతం చెప్పడానికి వచ్చినా స్వాగత సన్నాహాల ఆర్భాటాలేమీ కన్పించలేదు. పూలమాలలు కూడా తక్కువే యాత్రి కాంగ్రెస్ తిరుపతిలో ఆనే వివాదాలు మాత్రమే విన్పించాయి.

మధ్యప్రదేశ్ మంత్రివర్గం విస్తరణ: ముగ్గురికి ఉద్వాసన

భోపాల్, అక్టోబరు 13:

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ అర్జున్ సింగ్ బుధవారం తమ మంత్రివర్గం నుండి ముగ్గురు సీనియర్ మంత్రులను తొలగించారు. 10 మంది కొత్త వారిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు.

పదవీచ్యుతులైన కొత్త మంత్రివర్గంలో ఆ మంది కొత్తవారితో సహా 18 మంది మంత్రులు నేడు ప్రమాణ స్వీకారం చేశారు. ఒక కొత్త మంత్రి మాత్రము ప్రమాణ స్వీకారానికి సకాలంలో రాలేక వెనుదిరిగిపోయారు.

శ్రీ అర్జున్‌సింగ్ మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించడం యిది రెండవసారి.

హోంమంత్రిని, అటవీశాఖమంత్రిని, ఆహార, పౌర సరఫరాల మంత్రిని మంత్రివర్గం నుండి తొలగించారు. ఆరుగురు సహాయమంత్రులను కాబినెట్ మంత్రులుగాను, ముగ్గురు ఉపమంత్రులను సహాయ మంత్రులుగాను చేశారు.

ముఖ్యమంత్రి విలేకరులకు చెప్పారు.

పదవి నుండి తొలగించబడిన అటవీశాఖ మంత్రి శ్రీ వెదరామ్ ఆటవీ రాష్ట్రి జనాభాలో 30 శాతం వున్న ఆదివాసీల వల్ల ఆదివాసీలకు వెలరిని గురించి మాట్లాడారు.

పదవీచ్యుతుడైన హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బాబాలాల్‌ను అసెంబ్లీలో ప్రవేశం తరు దుర్యోధనట్టారు. ప్రమాణ స్వీకారం సందర్భంలో ఆయన బంధువులు ప్రవేశించి ముందనే ఆరోపణలపై ఆయన స్థానం పదవి నుండి తొలగించాలని కోరారు.

పదవి కోల్పోయిన మూడవ మంత్రి శ్రీ హుదవలాల్ దూబే

న్యూఢిల్లీ, అక్టోబరు 13.

భారత ఆహార సంస్థ అధ్యక్షులు శ్రీ వి. రామచంద్రన్ కేరళ గవర్నరుగా నియమిస్తున్నారు.

డాన్స్కో నౌకాకేంద్రంవద్ద సైనిక ఆంక్షలు విధింపు

కార్వార్, అక్టోబరు 13:

డాన్స్కోలో రెండవ నౌకా నిర్మాణ కేంద్రం వద్ద తలెత్తవుయిన సైనిక నిర్బంధాలు విధించారు. రెండు రోజులుగా సమ్మెలు, ఏడులలో ఘర్షణలు జరిగిన విధన ఈ ఆంక్షలు ప్రయోగించారు. ఈ ఆంక్షలు మూలంగా కార్మికులు ఉత్తర్వులు పాటించక పరారయినవి ఉద్యోగం నుంచి తప్పుకోదలచిన అది అనివేయకుగా పరిగణించబడుతుంది. వెంటనే వారిని సైనిక న్యాయస్థానంలో విచారిస్తారు. పెరిగిన జీతం ఇవ్వడం తెలిపింది.

పోలీసులు సాధారణ కార్యకర్తలతో పోరాటాలు సాగించారని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. 149 మంది నిర్బంధంలోకి తీసుకోబడ్డారు.

పత్రికాలలాలు బాష్పవాయువు ప్రయోగించాయి. వీటి గొట్టాలను పడిలాలు. పొగ బాంబులు విసిరారు. సుమారు 3 వేలమంది ప్రదర్శకులు స్థానిక కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం వద్దకు ఊరేగింపుగా వెళుతుండగా ఈ గొడవ జరిగింది. గుంపులు ఆస్తులను ధ్వంసం చేశాయని. పోలీసు కథనాలు దగ్గం చేశాయని వారు సంస్థ పి. ఏ. ఏ. వెల్లడించింది.

వంతిగా అడిక్ ప్రమాణస్వీకారం

బొంబాయి, అక్టోబర్ 13

శ్రీ బాబాసాహెబ్ భోసలే మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా శ్రీ రామారావు అడిక్ ఈ రోజు ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు.

గవర్నరు శ్రీ ఇద్రిస్ హసన్ లతీఫ్ ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. మంత్రివర్గ సభ్యుల సంఖ్య ఇప్పుడు 34 కి పెరిగింది.

రాష్ట్రంలో అల్పసంఖ్యాక వర్గాలపట్ల ఉన్నత నాయకుల నిర్లక్ష్యం: అనిస్‌పాషా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబరు 13

రాష్ట్రంలో అల్పసంఖ్యాక వర్గాల వారికి సరైన ప్రాతినిధ్యంలేక వారు విస్మృతి చెందిన్నారని ఆంధ్రప్రదేశ్ అల్పసంఖ్యాక వర్గాల కమీషన్ అధ్యక్షులు శ్రీ అనిస్‌పాషా వెల్లడించారు.

రాష్ట్రస్థాయిలో ఉన్నత నాయకులనే అల్పసంఖ్యాక వర్గాలు విస్మరించే అడుతున్నాయని శ్రీ పాషా ఆరోపించారు. కాంగ్రెస్ (ఐ) పార్టీ ప్రాతినిధ్యం ఇవ్వడంలో న్యాయం చేయకపోతే మార్పుకోసం తెలుగుదేశంలో చేరే పార్టీలలోకి వారు వెళ్ళిపోయినా వెళ్ళిపోగలరని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలో 23 జిల్లా పరిషత్ అధ్యక్షస్థానాలు ఉపాధ్యక్ష స్థానాలు, 23 జిల్లా సహకార సంఘ అధ్యక్ష పదవులు 23 జిల్లా సహకార కేంద్ర బాంకు అధ్యక్ష పదవులలో ఒక్కరు కూడా అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన వారు లేరని, 340 పంచాయతి సమితి అధ్యక్షులలో ఒక్క మైనారిటీ వర్గానికి చెందినవారు లేరని ఆయన అన్నారు. 23 మంది హైకోర్టు న్యాయమూర్తులలో మైనారిటీ వర్గాలకు చెందిన వారు ఒక్కరు కూడా లేరని, జిల్లా స్థాయిలో 70 మంది న్యాయమూర్తులలో ఒక్కరే మైనారిటీ వర్గానికి చెందిన వారు ఉన్నారని, ఈ విషయాన్ని తాము కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాన మంత్రికి తెలిపామని శ్రీ పాషా బుధవారం పదిహేనుగంటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

మైనారిటీలకు అన్యాయం జరుగుతున్నందున వారు పార్టీకి రాజీనామా ఇస్తారా అని ఒక విలేకరి ప్రశ్నించగా తాము పార్టీ విడిచి పోవడంవల్ల మైనారిటీలకు లాభం చేకూరేదమంటే తాము పార్టీకి రాజీనామా ఇవ్వడానికి వెనుకాడమని ఆయన సమాధానమిచ్చారు.

రాష్ట్రంలో సుమారు కోటి మంది మైనారిటీలు ఉన్నారని, అందులో 60 లక్షలమంది ముస్లింలు ఉన్నారని ఆయన చెప్పారు.

గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్రలలో మైనారిటీల జనాభా ఇక్కడి కంటే తక్కువగానే ఉన్నప్పటికీ ఆ రాష్ట్రాలలో మైనారిటీల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టబడ్డాయని, ఆయన అన్నారు.

మైనారిటీల సంక్షేమానికి సంబంధించి న్యాయమూర్తి అన్వారీ 1980 మే నెలలో, 1981 మే నెలలో రెండు నివేదికలు ప్రభుత్వానికి సమర్పించినప్పటికీ, ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోకుండా ఆ నివేదికలను బుట్టదాఖలు చేసిందని శ్రీ పాషా విమర్శించారు.

తమ సంఘ నివేదిక తయారు చేసిందని ముఖ్యమంత్రికి త్వరలో సమర్పిస్తామని ఆయన చెప్పారు. [illegible] ముఖ్యమంత్రి తగిన చర్యలు తీసుకోగలరన్న ఆశాభావాన్ని శ్రీ పాషా వ్యక్తపరిచారు.

సుప్రీంకోర్టులో దిగంబర సన్యాసిని మంగమ్మవ్వ అర్జీ త్రోసివేత

న్యూఢిల్లీ, అక్టోబరు 13.

దిగంబర యోగిని మంగమ్మవ్వ తనపైగల హత్యా కేసును కర్నూలు జిల్లాకు కాకుండా మరొక్కడి కోర్టుకైనా మార్చమని కోరుతూ పెట్టుకున్న అర్జీని సుప్రీంకోర్టు త్రోసివేసింది.

కర్నూలు సెషన్స్ జడ్జి తనను దోషులుగా నిర్ణయించి కోర్టుధిక్కారం అవమాన అదేశించారని, సర్వోన్నత న్యాయస్థానం తాను ఎక్కడా దుస్తులు ధరించలేదని అడ్డుపడ్డ కేసును మరో కోర్టుకు బదిలీ చేయాలని ఆమె సుప్రీంకోర్టును కోరింది.

ఇదే అభ్యర్థనను ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో చేయగా సెప్టెంబరు 14న హైకోర్టు దానిని తోసిపుచ్చింది. ఆ పిటిషన్‌ను ముంగమ్మవ్వ స్పెషల్ లీవ్ పిటిషన్ పెట్టుకుంది.

ముంగమ్మవ్వ విజయవాడ శివపురాలు దుస్తులు ధరించరాదనది ఆమె మత స్వాతంత్ర్యం. దుస్తులు ధరించమని బలవంతం చేసే ఆమె మానవికి విరుద్ధాన్ని కోల్పోవచ్చు" అని ఆమె తరపున వ్యాయవాది శ్రీ కె. కె. వేణుగోపాల్ వాదించారు. కుటుంబమైన స్వేచ్ఛకుగల హక్కులన్నవే నిగ్నంగా వుంటే హక్కు కూడా ఇమిడివుందని ఆయన అన్నారు.

ఇక స్వేచ్ఛా హక్కు కోర్టు నియమ నిబంధనలకు అతిక్రమించి రాదని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. కోర్టులో ఆమెను ప్రవేశ పెట్టినప్పుడు ఆమె చుట్టూ ఒక వస్త్రాన్ని చుట్టుకుని కిక్కుడు పోలీసులు ఒక న్యాయమూర్తి సూచించారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు చెందిన ఒక న్యాయమూర్తి సెప్టెంబరు 14న తన అర్జీని కొట్టివేస్తూ, "ఏది ఎమైనా ఈ దశలో నేను కేసును బదిలీ చేయలేను" అన్నారని ముంగమ్మవ్వ సుప్రీంకోర్టుకు విన్నవించింది.

ముంగమ్మవ్వ మరో ఇద్దరు ఒక హత్య కేసులో ముద్దాయిలనే విషయం తెలిసినదే.

ప్రొ క్యూషన్ కథనం ఇదీ: గత సంవత్సరం మే 11న తన ముగ్గురూ కలిసి రాయకోటిరెడ్డి అనే ఆసామిని గొంతు నులిమి చంపారు. తానెప్పుడూ ఆలూరు కాలువలోని తన ఆశ్రమం వద్ద పెట్టుకుంటే ముంగమ్మవ్వ ఎదో ది ఆమె ప్రశ్రమంలోకి 10 కి.మీ. దూరంలో జరిగిన ఆసెంబోట అడ్డగా కొండపై వుంది. తాను ఆ కిటాన్ని పడిపోకుండా చాలా అడుతుంది, ఏటా ఆరేడు పూజకు కొన్ని వెలమంది కలుస్తారని ఆమె తెలిపింది.

అలూరులో పస్తుకాన్‌జడిషియల్ మేజిస్ట్రేటు ముందు అరెస్టు అయిన తమిళ ప్రొపీడింగ్సులు తాను దిగంబరంగానే హాజరైనట్లు ఆమె చెప్పుకుంది. గత సంవత్సరం డిసెంబరు 18 వ తేదీన కర్నూలు సెషన్సుకోర్టు ఆమె తనమీద మంజూరు చేసింది. అయితే కర్నూలు సెషన్సుజడ్జి శ్రీ డి. జె. జగన్నాథరావు ఆమె కోర్టుకు విచ్చేసినప్పుడు దుస్తులు ధరించితిరాలని ఆదేశించారు. అందుకు విరాకరించినందుతో ఆమె తనమీద చేసిన రిమాండ్‌కు సంబంధించి.

అరెస్టవాక ముంగమ్మవ్వ హైకోర్టులో అర్జీ దాఖలు చేయగా ఆమెకు తనను అరెస్టు చేయగా ఆమెను విడుదల చేయడం జరిగింది. అ తరువాత ఆమె వ్యయంగా కోర్టుకు హాజరు కాకపోయినందున వారంటు జారీ అయ్యాక తిరిగి ఆమెను అరెస్టు చేసి కర్నూలు జిల్లా జైలుకు పంపారు. తానెప్పుడూ ఆలూరు కాలువలోని తన ఆశ్రమం వద్ద పెట్టుకుంటే ఆమె ప్రశ్రమంలోకి 10 కి.మీ. దూరంలో జరిగిన ఆసెంబోట అడ్డగా కొండపై వుంది. తాను ఆ కిటాన్ని పడిపోకుండా చాలా అడుతుంది, ఏటా ఆరేడు పూజకు కొన్ని వెలమంది కలుస్తారని ఆమె తెలిపింది.

అలూరులో పస్తుకాన్‌జడిషియల్ మేజిస్ట్రేటు ముందు అరెస్టు అయిన తమిళ ప్రొపీడింగ్సులు తాను దిగంబరంగానే హాజరైనట్లు ఆమె చెప్పుకుంది. గత సంవత్సరం డిసెంబరు 18 వ తేదీన కర్నూలు సెషన్సుకోర్టు ఆమె తనమీద మంజూరు చేసింది. అయితే కర్నూలు సెషన్సుజడ్జి శ్రీ డి. జె. జగన్నాథరావు ఆమె కోర్టుకు విచ్చేసినప్పుడు దుస్తులు ధరించితిరాలని ఆదేశించారు. అందుకు విరాకరించినందుతో ఆమె తనమీద చేసిన రిమాండ్‌కు సంబంధించి.

అరెస్టవాక ముంగమ్మవ్వ హైకోర్టులో అర్జీ దాఖలు చేయగా ఆమెకు తనను అరెస్టు చేయగా ఆమెను విడుదల చేయడం జరిగింది. అ తరువాత ఆమె వ్యయంగా కోర్టుకు హాజరు కాకపోయినందున వారంటు జారీ అయ్యాక తిరిగి ఆమెను అరెస్టు చేసి కర్నూలు జిల్లా జైలుకు పంపారు. తానెప్పుడూ ఆలూరు కాలువలోని తన ఆశ్రమం వద్ద పెట్టుకుంటే ఆమె ప్రశ్రమంలోకి 10 కి.మీ. దూరంలో జరిగిన ఆసెంబోట అడ్డగా కొండపై వుంది. తాను ఆ కిటాన్ని పడిపోకుండా చాలా అడుతుంది, ఏటా ఆరేడు పూజకు కొన్ని వెలమంది కలుస్తారని ఆమె తెలిపింది.

దేవరకొండ తాలూకా భారత్ సేవక్ సమాజ్ అధ్యక్షుడుగా నామినేటు చేయబడిన దేవరకొండ గ్రామ సర్పంచ్ శ్రీ కాశీనాథ్.

రాబడిపన్ను ఎగవేసిన దొంగ సహకార సంఘాల పట్టివేత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబర్ 13

సహకార సంఘాల పేరుతో ఇళ్ళ స్థలాల వ్యాపారం సాగిస్తూ, లక్షలకొద్దీ గుత్తదారం సంపాదించుకొన్న అనేక మందిని రాబడిపన్ను అధికారులు పట్టుకొన్నారు.

వీరిని అధికారులు జంటనగరాలలోని అనేక సహకార సంస్థలపై ఆకస్మికదాడులు జరిపారు.

పాల సహకార సంఘం పేరుతో ఒకవంద గత 20 ఎళ్ళుగా రోజుకు 2 వేల లీటర్ పాలను పాలు విక్రయిస్తోందని, అయితే అదాయ, వ్యయాలకు సంబంధించి ఎక్కడమైన లెక్కలు లేవని రాబడిపన్ను కార్యాలయ (దత్యాన సర్వే) కమీషనర్ శ్రీ కె. కె. వీర్ ఇక్కడి ఒక పత్రికా గోష్ఠిలో బుధవారం చెప్పారు. ఈ సహకార సంఘానికి బంజారాహిల్స్‌లో 137 ఎకరాల స్థలం ఉందనీ, దాని విలువ ఎంత తక్కువగా చూసినా కోటి రూపాయలకు పైనే ఉంటుందని అయన చెప్పారు. ఇలా సహకార సంఘాల ముసుగులో చాలామంది పన్నుల రూపాన్ని మితి పట్టారు పండి. సంవత్సరం పన్ను సుమారు తప్పించుకొంటున్నారని ఆయన చెప్పారు.

రాబడిపన్ను అధికారులు ఇటీవల దాడులలో నేరాలను దుర్వినియోగపరచే అనేక వస్తువులు దొరికాయి.

ఈస్ట్ మారేడ్‌పల్లి, బంజారాహిల్స్ ముసారంబాగ్, కాంచన్‌బాగ్, అత్తగుట్ట ప్రాంతాలలో అనేక భవనాలు నిర్మిస్తున్న ఒక నిర్మాణసంస్థపైన సహకార సంఘాలపైన జరిపిన దాడులలో రు. 1.67 కోట్లవరకు ఆదాయం ఉన్నట్లు గుర్తించేపని వస్తువులు దొరికాయి. ఈ వ్యవహారంతో సంబంధం గల ఇద్దరు వ్యక్తులు ఆనలు రాబడి పన్నుగాని, సంపదపన్నుగాని చెల్లించడం లేదు. వీరిలో ఒక్క వ్యక్తి ఇచ్చిందే రు. 13 లక్షలు పైగా ఉంది. ఇందుకు సంబంధించి తాను తత్ఫలితంగా మరెన్నో సంగతులు ఇవ్వలేక పోయారు.

కొందరు తాము కొన్న స్థలాలను అమ్మినట్లు ప్రదర్శన చేసి అధికారులకు చెప్పారు. అయితే ఇవి పుచ్చుకున్న వారి లెక్కలలో జమ చేసినట్లు చూపలేదు ఈ సహకార సంఘాల వ్యవహారాల గురించి అధికారులు సమగ్రంగా దర్యాప్తు జరుపుతున్నారు.

సినిమా రంగానికి సంబంధించి రాబడి పన్ను వ్యవహారాలు పరిశీలించేందుకు ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్లు శ్రీ వీర్ తెలిపారు.

సినారే 'విశ్వంభర'కు 'బిల్హారా' బహుమతి

హైదరాబాదు, అక్టోబరు 13:

ప్రసిద్ధకవి, అధికార భాషా సంఘం అధ్యక్షులు డా. సి. నారాయణరెడ్డి వ్రాసిన "విశ్వంభర" తెలుగు కావ్యానికి కలకత్తాకు చెందిన భారతీయ భాషా సంస్థవారు తమ "బిల్హారా" బహుమతి ఇస్తున్నట్లు ప్రకటించారు. తెలుగులో ఈ బహుమతి రావడం ఇదే ప్రథమం. సెప్టెంబరు 30 న జరిగిన సభలో రు. 11,000 బహూకరిస్తారు. బహుమతి ప్రదానోత్సవం కలకత్తాలో డిసెంబరు మొదటివారంలో జరుగుతుంది.

హుస్సేన్‌తో చర్చలపట్ల అరాఫత్ సంతృప్తి

అమ్మాన్, అక్టోబరు 13:

జోర్డాన్‌తాజా హుస్సేన్‌తో చర్చలు విజ్ఞాణత్మకము ఫలప్రదము అని పి. ఎల్. ఓ నాయకుడు శ్రీ యాసర్ అరాఫత్ ఇప్పుడు జోర్డాన్-పి. ఎల్. ఓ మధ్య బహిరంగ వివిధ్దం చేయడానికి సంయుక్త కమిటీ ఏర్పాటు చేసే విషయమై సిద్ధమయిన నివేదిక కిదిరించినట్లు తెలిపారు.

గత మూడురోజులుగా తాము జరిపిన చర్చలలో అరబ్‌ల ఐక్యతపట్ల అరబ్ అధినాయకుల సమావేశ నిర్ణయాలు పాలస్తీనా జోర్డాన్‌ల సమస్యలు హుస్సేన్ ప్రతిపాదన మున్నగునవి ప్రస్తావనకు వచ్చినట్లు పెల్లడించారు. సమస్యల పరిష్కారంపై పాలస్తీనా జాతీయమండలి నిర్ణయించాలని సూచించారు.

మెదక్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు

హైదరాబాదు, అక్టోబరు 13:

యువజన కాంగ్రెస్ మెదక్ జిల్లా కొత్త అధ్యక్షుడుగా శ్రీ కె. బంగారయ్యను (దుబ్బాక) రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. హనుమంతరావు నియమించారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, అక్టోబరు 13:

హైదరాబాద్ మార్కెట్‌లో శనివారం ఈ విధంగా వున్నాయి.

బియ్యం :	
సుజాత పాతది	రు. 320.00
సాంబారు పాతది	రు. 300.00
హంస పాతది	రు. 260.00
హంస కొత్తది	రు. 240.00
కొత్తవి తెల్లవి	రు. 210.00
ఎచ్చివి	రు. 140.00
మొక్క జొన్న	
తెల్లవి	రు. 130.00
రాగులు	రు. 115.00
జజ్జలు	రు. 120.00
కందులు	రు. 280.00
ఉలవలు	రు. 200.00
గోధుమలు ఎప్పి	రు. 300.00
పెర్చిత	రు. 280.00
ఆముదాలు	రు. 310.00
నువ్వులు	రు. 580.00
మిర్చి పేలిరకం	రు. 920.00
దొడ్డు	రు. 800.00
పసుపు కొమ్ములు	
కొడుగులి	రు. 350.00
పాలిషు	రు. 500.00
ఉర్లిపాయలు	రు. 95.00
ధనియాలు	రు. 550.00
చింతపండు	రు. 850.00
వెల్లుల్లి	
అవకాయకర్రకం	రు. 250.00
నిజామాబాద్ రకం	రు. 180.00
10 కిలోల మార్గాయిల ధరలు:	
పట్టిమండి.	
బంగాళదుంపలు	రు. 17.00
బెండకాయలు	రు. 13.00
వంకాయలు	రు. 18.00
నిచ్చిమిర్చి	రు. 11.00
హైస్కూలుగంటి—	
బంగాళాదుంపలు	రు. 14.00
బంగాళాలు	రు. 15.00
బెండకాయలు	రు. 14.00
వంకాయలు	రు. 10.00
నిచ్చిమిర్చి	రు. 12.00
మీరాలం మండి :	
బంగాళాదుంపలు	రు. 14.00
బంగాళాలు	రు. 14.50
బెండకాయలు	రు. 14.00
వంకాయలు	రు. 9.00
నిచ్చిమిర్చి	రు. 10.50
పళ్ళమార్కెట్‌లో ధరలు :	
నిచ్చిఅరటిపళ్ళ గెల	రు. 28.00
మొనంతి 100	రు. 40.00
ఆపిల్ 100	
రాయల్ డెలిసియస్	రు. 190.00
రాయల్ సిమ్లా	రు. 120.00
గోల్డెన్ సిమ్లా	రు. 70.00
దాడి కె.జి.అనార్ షాహి	రు. 5.00

వెండి, బంగారు ధరలు

బొంబాయి, అక్టోబర్ 13:

వెండి ప్రారంభధర	రు. 665.00
ముగింపు ధర	రు. 2655.00
పాండరు బంగారం	రు. 1720.00
ముగింపు ధర	రు. 1720.00
22 కారట్ల బంగారం	రు. 1577.00
ముగింపు ధర	రు. 1577.00

స్వేచ్ఛగా ఎన్నికలు, అసెంబ్లీ రద్దుకు శేదర్ రెడ్డి డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబరు 13:

రాష్ట్రంలో స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు జరపడానికి వీలుగా, కానన సభను వెంటనే రద్దు చేయాలని, అఖిల భారత యువజనత అధ్యక్షుడు డాక్టర్ ఎం. శ్రీధర్ రెడ్డి బుధవారం ఉదయం ఇక్కడ డిమాండ్ చేశారు.

డాక్టర్ శ్రీధర్ రెడ్డి ప్రెస్ క్లబ్‌లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వం లేదని, పరిపాలన నిర్వహణ కాంగ్రెస్ (ఐ) పార్టీ కొందరు ప్రముఖులకు మాత్రమే తోడ్పడుతుందనే భావం ప్రజలలో ఏర్పడిందని పేర్కొన్నారు.

ప్రతిపక్షాలు అన్నీనమస్కారాలు ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టాలని ప్రజలు కోరుకున్నారని, అప్పుడే కాంగ్రెస్ (ఐ) పార్టీని అధికారంలో కి రాకుండా నోడించడానికి వీలు కలుగుతుందని డాక్టర్ శ్రీధర్ రెడ్డి వివరించారు.

శ్రీ రాజీవ్ గాంధీ రాష్ట్ర పర్యటనకు అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని యువజనత నాయకుడు ఆరోపించారు. శ్రీ రాజీవ్ గాంధీ ప్రధాని కుమారుడుగా గాక, ఏ హోదాలో రాష్ట్రంలో సర్వటనున్నారో తమకు ఆశ్చర్యం కలిగిస్తోందని డాక్టర్ శ్రీధర్ రెడ్డి అన్నారు.

దుర్భిక్ష నివారణ కార్యక్రమాల వర్యవేక్షణకు, అఖిలపక్ష సంప్రదింపులు చేయాలని ఆయన మూడు పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

"జన జాగరణ" కార్యక్రమంలో దేశవ్యాప్తంగా పదిలక్షలమంది యువ జనతా కార్యకర్తలు పాల్గొన్నారని, ఆందోళనవల్ల ప్రభుత్వ యంత్రాంగం స్తంభించి పోయిందని ఆయన పరిహసించారు.

జన జాగరణ కార్యక్రమంలోని డాక్టర్ శ్రీధర్ రెడ్డి నగరంలోని హిమాయత్‌నగర్ లో సభ జరిపి నియోజకవర్గంలో ఆరురోజులపాటు పాదయాత్ర చేశారు. నగరంలో నే పెక్కు హరిజన బస్తీలకు విద్యుత్ సరఫరా లేదని ఆయన అన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధీ నియంతృత్వ పాలన మూలంగా ప్రజాస్వామ్యం మోరికి విడ్డలు పట్టి కొట్టుకు పోయాయని రేగిన కొంత భద్రతలు కోరినప్పుడు దొమ్మీలు, ఆందోళనలు, హింసాకాండ, మతకల్లోలాలు జరిగి మార్కెటింగ్, మానభంగాలు, నిత్యావసర వస్తువులకు కొరత ప్రబలి పోయాయని డాక్టర్ శ

APPSC Advt. No.

ఏ. పి. మెడికల్ అండ్ హెల్తు సర్వీసులు మరియు ఏ. పి. ఇన్స్యూరెన్సు మెడికల్ సర్వీసులయందు సివిల్ అసిస్టెంట్ సర్జన్ల ఉద్యోగాలకై రిక్రూట్ మెంటు

సివిల్ అసిస్టెంటు సర్జన్ల ఉద్యోగాలయందు నియామకమునకు గాను ఈ కమీషన్‌చే నిర్వహింపబడిన పోటీ పరీక్షల ఫలితాలపై ఈక్రింది ఇవ్వబడిన నెంబర్లు గల అభ్యర్థులు ఎన్నికైనారు. అభ్యర్థులందరికీ ప్రవర్తన మరియు పూర్వచరిత్ర కురించి ఆవసరమైనచో ఈ నియామకాలపై దర్యాప్తు జరిపిన తర్వాత ఈ ఉద్యోగాలలో నియామకమునకు అన్ని విధాలా అర్హులవారని తేలి, శారీరికంగా తగినవారని ప్రభుత్వం సంతృప్తి చెందినమీదటను మరియు కొన్ని సందర్భాలలో అభ్యర్థులు దాఖలు పర్చిన సర్టిఫికేట్ల పరిశీలనకు లోబడి అభ్యర్థులను తాత్కాలికంగా నియమింపబడుదురు.

ఈ జాబితాలో రిజిస్టర్డు నెంబర్లు చేర్చని అభ్యర్థులు ఎన్నికగుటకు అర్హులు కారు.

1. ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్తు సర్వీసెసు

(ఎ) స్పెషలిటీస్

అనస్థీషియా: 105 858 990 1007 1147 1341 2127 2339 2364 2578 2838 3040 3359 3520
డయాగ్నోస్టిక్ రేడియాలజీ 553 4460
వెనిరియాలజీ: 16 8 1676 3743 3972 5303
సైకియాట్రీ: 228 1195 1548
డెర్మాటాలజీ: 1521 1762 1906 2094 2259
పబ్లిక్ హెల్తు: 83 1796 2382
ట్యూబర్క్యులసిస్: 1486 2983 3352
పీడియాలజీ: 351 మాత్రమే
బయో-కెమిస్ట్రీ: 1607 2795 3967
ఫార్మాకాలజీ: 213 968 1753 1996 3927
పథాలజీ: 543 614 836 1301 2421 2867 2885 3417 3610 4764
మైక్రో-బయాలజీ: 79 131 1312 2250 2854
సోషియల్ & ప్రివెంటివ్ మెడిసిన్: 3941 మాత్రమే
పోస్టల్ మెడిసిన్: 333 672 1664 2131 2269 5182
కార్డియాలజీ: 3508 మాత్రమే
న్యూరో-సర్జరీ: 1334 మాత్రమే.
యురాలజీ: 2188 మాత్రమే.
ప్లాస్టిక్ సర్జరీ: 899 మాత్రమే.
కార్డియో-వాస్కులర్ పథాలజీ: 4360 మాత్రమే.
కార్డియో తెరాసిక్ సర్జరీ: 4457 మాత్రమే.
పీడియాట్రిక్ సర్జరీ: 5505 మాత్రమే.

(బి) జనరల్

10 23 24 28 29 30 45 46 54 58 65 66 71 72 74 82 85 87 92 97 102 111 118 122 125 130 133 139 140 141 142 143 146 149 151 155 158 160 163 173 187 188 194 197 200 203 205 206 210 219 222 223 230 231 233 250 254 258 264 268 278 269 279 309 319 332 324 325 332 339 340 343 346 349 353 376 379 388 394 399 417 421 426 430 465 470 477 492 501 502 512 519 525 526 529 536 557 560 563 575 576 581 589 593 594 595 604 606 610 613 620 623 632 633 635 636 642 645 646 648 649 650 653 662 663 666 671 676 679 685 686 688 693 694 696 697 698 699 700 702 706 711 717 719 720 724 738 744 745 753 762 764 765 767 770 774 775 776 777 778 784 797 798 801 802 806 818 837 838 840 842 844 848 849 850 852 853 857 862 866 872 882 889 893 894 897 900 907 910 914 917 924 929 930 960 980 983 997 1005 1006 1029 1037 1046 1051 1052 1057 1065 1076 1095 1104 1129 1131 1132 1134 1150 1152 1164 1177 1178 1180 1194 1204 1205 1207 1213 1215 1216 1218 1240 1244 1248 1253 1254 1259 1261 1265 1274 1295 1297 1305 1329 1339 1345 1351 1355 1361 1364 1366 1380 1391 1398 1404 1405 1413 1422 1424 1425 1428 1433 1434 1436 1440 1441 1448 1450 1451 1452 1456 1460 1468 1469 1476 1480 1483 1484 1487 1489 1492 1502 1509 1512 1514 1516 1527 1538 1544 1549 1552 1556 1557 1559 1563 1575 1594 1600 1602 1617 1620 1621 1626 1633 1635 1636 1639 1640 1670 1672 1679 1682 1684 1685 1687 1688 1689 1690 1697 1716 1719 1728 1729 1738 1768 1771 1776 1779 1785 1798 1799 1802 1805 1819 1820 1825 1826 1834 1840 1851 1855 1867 1894 1902 1906-A 1918 1924 1927 1947 1960 1966 1977 1992 1993 2002 2005 2007 2012 2013 2023 2031 2035 2044 2048 2053 2056 2059 2062 2070 2071 2072 2073 2074 2076 2082 2084 2088 2101 2102 2111 2113 2122 2124 2134 2136 2137 2140 2150 2152 2158 2186 2189 2199 2218 2232 2233 2238 2243 2246 2251 2253 2255 2258 2271 2274 2278 2288 2293 2303 2333 2334 2347 2352 2355 2356 2358 2370 2374 2379 2391 2394 2399 2417 2436 2449 2450 2461 2462 2468 2482 2487 2517 2525 2534 2540 2554 2560 2569 2570 2577 2579 2581 2598 2606 2610 2618 2622 2628 2643 2645 2658 2660 2666 2667 2669 2674 2675 2676 2692 2696 2708 2713 2716 2725 2729 2730 2732 2743 2746 2747 2753 2758 2769 2773 2789 2792 2794 2798 2806 2807 2813 2814 2817 2825 2829 2830 2840 2842 2845 2849 2853 2862 2864 2865 2874-H 2876 2879-H 2884 2888 2891 2902 2904 2906 2909 2911 2917 2920 2925 2927 2934 2946 2952 2958 2965 2970 2986 2991 2999 3014 3025 4039 3045 3066-K 3078 3091 3106 3110 3112 3122 3124 3144 3148 3154 3163 3187 3202 3207 3208-K 3208-T 3209 3210 3214 3215 3216 3218 3232 3241 3243 3258 3271 3274 3276 3277 3280 3284 3286 3294 3299 3304 3307 3332 3342-T 3346 3367 3370 3372 3378 3382 3385 3388 3389 3390 3392 3401 3402 3408 3409 3411 3412 3413 3414 3416 3418 3422 3430 3432 3448 3449 3462 3475 3480 3485 3487 3488 3490 3498 3500 3505 3509 3518 3528 3537 3538 3552 3555 3556 2563 3566 3569 3570 3579 3580 3590 3592 3596 3626 3647 3659 3660 3662 3666 3668 3669 3678 3679 3681 3685 3686 3693 3701 3745 3755 3760 3775 3777 3780 3782 3785 3788 3792 3801 3802 3811 3813 3817 3839 3863 3675 3877 3879 3881 3884 3899 3900 3901 3902 3917 3922 3925 3926 3933 3943 3946 3949 3970 3974 3977 4016 4029 4038 4041 4049 4061 4076 4085 4087 4092 4093 4101 4102 4106 4111 4112 4117 4119 4133 4139 4141 4169 4170 4174 4187 4192 4193 4194 4202 4210 4213 4229 4232 4237 4239 4245 4249 4250 4251 4254 4262 4263 4264 4266 4270 4280 4284 4285 4293 4297-T 4302 4308 4318 4319 4322 4326 4327 4335 4337 4349 4352 4353 4361 4366 4367 4370 4377 4398 4399 4408 4419 4427 4439 4458 4464 4466 4469 4475 4478 4480 4481 4483 4485 4496 4501 4503 4509 4511 4518 4521 4524 4526 4529 4541 4554 4556 4572 4580 4593 4598 4604 4634 4644 4661 4671 4681 4690 4694 4699 4703 4707 4714 4716 4723 4724 4726 4733 4738 4746 4747 4754 4755 4760 4767 4770 4772 4778 4791 4793 4794 4795 4797 4800 4806 4807 4808 4809 4810 4811 4816 4829 4834 4835 4838 4853 4856 4858 4879 4882 4887 4906 4922 4929 4938 4940 4992 5001 5012 5020 5024 5035 5040 5046 5052 5055 5061 5065 5091 5094 5100 5112 5115 5128 5129 5137 5140 5142 5152 5159 5162 5176 5186 5187 5193 5197 5201 5202 5207 5218 5229 5230 5231 5232 5258 5262 5275 5277 5285 5297 5305 5314 5318 5321 5338 5348 5356 5372 5374 5377 5378 5786 5391 5409 5411 5415 5423 5428 5439 5440 5441 5443 5449 5465 5467 5470 5472 5486 5543.

ఆంధ్రప్రదేశ్ ఇన్స్యూరెన్స్ మెడికల్ సర్వీస్.

8 19 53 55 75 77 152 500 619 723 911 918 995 1000 1049 1093 1144 1268 1362 1365 1592 1614 1695 1708 1709 1736 1775 1793 1875 1895 2009 2178 2182 2190 2266 2312 2381 2419 2448 2457 2512 2564 2613 2697 2774 2837 2848 2897 2901 2929 2994 3053 3186 3249 3335 3457 3465 3491 3499 3532 3562 3857 3861 3876 3992 4066 4135 4247 4392 4411 4491 4576 4601 4656 4785 4884 4917 4965 5070 5135 5156 5183 మరియు 5448.

కొన్ని డాక్యుమెంట్లు పరిశీలించవలసి వున్నందున ఈక్రింది నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు విలిపివేయబడినవి.

86 596 981 3102 4004 4124 4919 5073.

DIPR No. 1879/Advt./C2/82.

హిందూపురం మునిసిపాలిటీ — టెండరు నోటీసు

ఈ దిగువ కవరదిన పనులు చేయుటకు తేది 30-10-1982 సాయంత్రం 4 గంటలకు కమీషనర్ గారిచే గాని లేదా వారి అధికారం పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరింపబడును. టెండరు షెడ్యూలు వెల, డిపాజిటు దిల్లీంచుటకు ఆఖరు తేది 29-10-1982. ఆ విధంగా రాబడిన టెండర్లు అదేదినం సాయంత్రం 4-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. షెడ్యూలు నందు రేట్లు అక్షరములు, అంకెలలో కూడా వ్రాయవలయును. మిగిలిన వివరాలు తెలుసుకొన గోరువారు ఆఫీసు పని చేయు వేళల యందు మునిసిపల్ ఇంజనీర్ గారిని సంప్రదించ వచ్చును.

వ. నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తము	ధరావత్తు	ఏ. వెల
		రూ.	రూ.	రూ.
(1)	ఆబాదేపేట లేఔటు నందు తులుపు నెం. 1-11-68నుండి 1-11-58 B వరకు 9" సిమెంటు కాలువ కట్టుట.	11,600	290	10-50
(2)	-do- ప్లాటు నెం. 26 నుండి 21 వరకు మరియు ఓవర్ హెడ్ టాంకు నుండి ఉర్దూ స్కూల్ వెనుక భాగము వరకు మరియు ప్లాటు నెం. 21 నుండి 20 వరకు 9" సిమెంటు కాలువ కట్టుట	11,800	295	10-50
(3)	-do- తులుపు నెం. 1-11-84 ఏ నుండి 1-11-74 బి వరకు మేషనరీ డ్రెయినేజి కట్టుట.	13,500	338	10-50
(4)	రహమత్‌పురం యందు తులుపు నెం. 5-8-250 ఆర్ నుండి 5-8-211 మరి యు 5-8-69 వరకు 9" సిమెంటు కాలువ కట్టుట.	12,400	310	10-50
(5)	రహమత్‌పురంలో కట్ట నున్న పెప్టిక్ శ్మశానానికు బి. ఐ. పైపులు అదిరరములు వప్పయి చేయుట.	6,400	160	10-50
(6)	రహమత్‌పురం నందు తులుపు నెం. 5-8-250 ఆర్ 7 నుండి 250 ఆర్ 7 బి వరకు మేషనరీ డ్రెయిన్ కట్టుట.	11,000	275	10-50
(7)	-do- తులుపు నెం. 5-8-46 నుండి 5-8-42 ఇ వరకు మేషనరీ డ్రెయిన్ కట్టుట.	13,000	325	10-50
(8)	బోర్‌వెల్స్ రిపేరీ చేయుటకు గనక కావలసిన పరికరములు వప్పయి చేయుట.	1,250	32	10-50

(సం) ఏ. నటరాజన్,
కమీషనర్,
హిందూపురం మునిసిపాలిటీ.

ఆంధ్రపత్రిక
రుధిరోద్గారి సంవత్సరాది సంచికకు

రచయితలు/రచయిత్రులు తమ రచనలను **31-12-1982** తేదీలోపుగా పంపకోరుచున్నాము.

—సంపాదకుడు

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna, Phones: 34992, 35847.

సినీ వార్తలు

'కిష్టి'లో మురళి – సంగీత బహల్.

తెలుగు, హిందీ చిత్రాలలో నటిస్తున్న పంజాబీ అమ్మాయి

మార్యోదియా పిలిం "కిష్టి" రంగులహిందీ చిత్రం మాటింగు మెడక పరిసరప్రాంతాల్లో పూర్తి అయినది. ఈ చిత్రంలో నాయికానాయకులుగా అనిల్ మించే సంగీత బహెల్ నటించారు. ఈ చిత్రదర్శకుడు దేవేందర్ రావు.

ప్రముఖ జర్నలిస్టు కిరోడ్ రంగూన్‌వాలా "పిపి 80 ఎస్" పతాకం క్రింద నిర్మిస్తున్న హిందీ చిత్రం "ఓం స్వాహా"లో నాయికా నాయకులుగా మురళి, సంగీత బహెల్ నటిస్తున్నారు. ఈ చిత్రం సగానికి పైగా తియారయినది.

వద్దారెడ్డి దైరక్టు చేసిన డాక్యుమెంటరీ చిత్రం "స్త్రీ"లో కూడా సంగీతా బహెల్ నటించింది. సుచిత్రా ఇంటర్ నేషనల్ రంగుల తెలుగు చిత్రం "రంగులకల"లో సంగీత బహెల్ ప్రముఖ పాత్రలో నటిస్తున్నది. ఈ చిత్రం దర్శకుడు వరసింహారావు. ఇండిక్రియేటరావు నిర్మిస్తున్న తెలుగుచిత్రం "నిమిషం తుంటరివి"లో నటిస్తున్నది.

ప్రముఖ కాంట్రాక్టరు నిర్మాత, ఎగ్జిబిటరు, డిస్ట్రిబ్యూటరు అయిన ఎం. నరసింహారెడ్డి ఎం, ఎస్. ఆర్. మూవీస్ పతాకం క్రింద తెలుగు చిత్రం "పూతామందిరం"లో నటిస్తున్నది.

సంగీత బహెల్ 1963 లో తిల్లీలో జన్మించింది. హైదరాబాదులో సెంటు ఆన్స్ స్కూలు, సనితాపురహా విద్యాలయాలలో చదువుకున్నది. స్కూలు, కాలేజి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడమేగాక హిందీ—తెలుగు నాటికలలో వివిధ పాత్రలలో నటించినది. తన మాతృభాష పంజాబి అయినా, ఇంగ్లీషు, హిందీ, తెలుగు భాషలలో ధారాళంగా మాట్లాడగలదు.

సంగీత బహెల్ తథక్, డిస్కో, పాశ్చాత్య సంగీతం; మరియు రికార్డు సాంగ్స్‌తో నృత్యములో ప్రావీణ్యత సంపాదించుకున్నది.

పడ్డెర్ల కష్టాలు చిత్రించే 'ఆహుతి'

కడపలు కరగింది కొండలను పిండి చేసే పడ్డెర్ల కష్టసుఖాలను చిత్రిస్తున్న ఆహుతి చిత్రం 30 వ షెడ్యూలు షూటింగు త్వరలో ప్రారంభం కానుందని దర్శకుడు ఎం. మదన్ కుమార్ తెలియజేశారు. భూస్వాములు, కాంట్రాక్టరు దళారీల దోపిడీలో చిక్కుకుని ఈ పడ్డెర్లు ఎలా నలిగిపోతున్నారో ఈ చిత్రం చూపుతుంది. ఈ ప్రజల కష్టాలను న్యాయంకోసం వాడిన న్యాయవాది ఎలా హతమార్చబడ్డాడు? పెత్తందారుల అత్యాచారాలను దాస్తూ విస్మయోయుడుగా వున్న ఈ కాలాకి చెందిన పోలీసు అధికారి చివరకు ఏం చేశాడు? ఎలా తారి అవలు కిట్టించాడు? వీటి సమాధానం ఈ చిత్రం చూపుతుంది.

దర్శకుడు ఎం. మదన్ కుమార్, నిర్మాతలు—మదన్ కుమార్, మొత్యాల కృష్ణారావు, శ్రీమతి ఎల్. జి. బర్త్ అల్వార్స్.

తారాగణం: మొత్యాల కృష్ణారావు, కృష్ణ ప్రసాద్, ఎం. మురళీకృష్ణ, కృష్ణ, టి. ఎస్. సింగ్, డి. కె. రెడ్డి, కె. కేదారనాథ్, గణేశ్, కె. పరశి, ఎం. మధాకరరావు, టి. ఎల్. కృష్ణ, రామచంద్రరావు, కుమారి ఎం. పద్మ, చిత్రలేఖ పీరజ, పల్లిక, పార్వతి, ఎస్. శుక్రవతి, సుమంగళి.

టెక్నీషియన్లు: కెమెరా—విష్ణు, మురళి, పాటలు—ఎం. మదన్ కుమార్, సాహిత్యం, మాటలు—స్వర్ణశ్రీ, సత్యానంద్, సంగీతం—బెజ్వాడ భాస్కర్ రెడ్డి, మేకప్ మదన్ మోహన్, కూర్పు—జయరాజ్.

ఏకలవ్య

కొమ్మినేని కృష్ణారావు నందలి అత్యుత్తమ చిత్రం "ఏకలవ్య" జనవరి 15 న విడుదలకాగలదని తెలిసి, తీరా, పత్రికలలో [illegible] వెంటనే అది తొలగించబడినట్లు చూడాలని కోస్తా ఆంధ్ర రక్షక అభివృద్ధి సంస్థ కిష్టిపాడు శ్రీ నగగడాల బత్తి ఒక ప్రకటనలో కోరారు.

సినీ నిర్మాత హర్షం

చలనచిత్ర వాణిజ్యాన్ని పరిశ్రమగా రాష్ట్రప్రభుత్వం గుర్తించడం ఎంతో సంతోషకరమైన విషయమని, హైదరాబాదును దక్షిణ భారత దేశములోనే భారీ చలనచిత్ర నిర్మాణ కేంద్రంగా తీర్చిదిద్దే ఆశయాన్ని ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి వెలిబుచ్చడం మిక్కిలి ప్రశంసనీయమని నిర్మాత శ్రీ శంకర్ వప్పిదరరెడ్డి తమ ప్రకటనలో పేర్కొన్నారు.

పౌరాణిక ప్రయోజనం కలిగిన విదుపడ్డ పన్ను చిత్రాలకు పన్నుమినహాయింపు ద్వారా ప్రోత్సాహాన్ని కలుగజేయడం చలన చిత్ర నిర్మాతకు మరింత ప్రోత్సాహకరమైన ప్రతిపాదన, అయితే పౌరాణిక ప్రయోజనాలున్న చిత్రాలను మాత్రమే ప్రదర్శనార్హతను కల్పించడం (ప్రతిపాదనలో గల ప్రయోజనాత్మకమైన ఉద్దేశ్యాన్ని నిర్మాతలెంత మరిచి) చిత్ర నిర్మాతకు ఆదాయానికి మార్గ ప్రమాదం కూడా కంటుందని గమనించాలి.

పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి నిజంగా పరిశ్రమలోని ప్రతినిధులతోనే ఒక శాశ్వత సలహా సంఘాన్ని ఏర్పాటు చేయాలన్న అర్థికశాఖామాత్యులు శ్రీ కోన ప్రభాకరరావు సూచన చాలా ఉపయోగకరమైనదని వివరించారు.

'గోడమీద బొమ్మ'లో పూర్ణిమ – ప్రదీప్.

గోడ మీద బొమ్మ

రాకేష్ ఆర్ట్ పిక్చర్స్ "గోడమీద బొమ్మ" రంగుల చిత్రానికి పాటలు చిత్రీకరణ పూర్తి అయినది. దాదాపు సగం భాగంపైన చిత్రం తియారయినట్లు నిర్మాత-దర్శకుడు గిరి తెలిపారు.

ప్రముఖ రచయిత్రి కారదా అశోక వర్ధన్ వ్రాసిన పాటలు రెండు చిత్రీకరించారు. "అల్లిక మాసాన అల్లరిదియ అడ పిల్లలందరికి అవురూప మయ్యా" అన్నపాటను పూర్ణిమలో అన్నపూర్ణ స్టూడియోలోను, జూబిలీహిల్స్‌లోను చిత్రీకరణ జరిగింది. "ఎవరికి తెలియదులే బోపాలా ఏ కళ చేరి పంచిన చేసి" అన్నపాటను పూర్ణిమ ప్రదీప్, జయమాలినితో హైదరాబాదు పరిసర ప్రాంతాల్లో చిత్రీకరించారు.

గోపి, పి. నారాయణ రెడ్డి వ్రాసిన పాటలకు కూడా ఎస్. రాజేశ్ పాటలు చిత్రీకరణ పూర్తి అయింది.

ఈ చిత్రంలో జయమాలిని ఒక విలక్షణ పాత్రలో నటిస్తోందని, పటేలా మె సౌందర్యాన్ని ఈ చిత్రం వెల్లడి చేస్తుందని, దర్శక నిర్మాత గిరి చెప్పారు.

ప్రదీప్, పూర్ణిమ, జయమాలిని, కాంతారావు, సూర్యకాంతం, మమత, అన్నపూర్ణ, పి. ఎల్. నారాయణ, చిట్టిబాబు, మాడా, సారథి, పి. జె. శర్మ, శకుంతల, దేశిరాజు, తాడిమంతి రావు నటిస్తున్నారు.

కథ మాటలు యామిని. కెమెరా—సుఖదేవ్. మేకప్—పి. ఎన్. రాజ్. ఎడిటింగ్ కృష్ణ. ఆర్ట్—పి. డి. డైరెక్షన్—ప్రేమ్‌కుమార్. కొరియోగ్రఫీ—సంపత్తి కుమార్. నృత్యాలు—పి. సంగీతం—సత్యం.

చవిటి భూముల్లో సేద్యం: చైనాలో ముందడుగు

చైనాలో పడుడుదేలిన విస్తారమైన భూములను ఉత్పత్తికి అనువుగా సారవంతమైన భూములుగా మార్చు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం 1960 లో ప్రారంభించబడింది. భూములను సారవంతం చేయడంవల్ల రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు, ఉత్పత్తులు కూడా పెరిగాయి.

చైనా వ్యవసాయ, పశు గణాభివృద్ధి, మత్స్య పారిశ్రామిక శాఖవారు పై విషయాలు తెలియజేశారు. చైనాలో 1960 నుంచి ఇంతవరకు 15 లక్షల 40 వేల హెక్టార్ల చవిటి భూములను సారవంతమైన భూములుగా మార్చు చేశారు. ఈ కార్యక్రమాన్ని అమలు పరచడంలో చైనా వ్యవసాయ శాస్త్ర నిపుణులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు సాధించగలిగారు.

ఉత్తర చైనాలో చైనా ప్రభుత్వం చవిటి భూములను సారవంతం చేయడానికి 12 వేల కోట్ల డాలర్లు ఖర్చు చేసింది. 53 జిల్లాలను ప్రయోగాత్మకం ఎంపిక చేసి జిల్లాకు పదివేల హెక్టార్ల చొప్పున భూములను సారవంతం చేయడం జరిగింది.

ఈకార్యక్రమంలో భాగంగా బావులను త్రవ్వారు. మురుగునీటికాల్వలు త్రవ్వారు, చెట్లు నాటారు. భూమి చదును చేశారు. ఎరువులు వేశారు. ఈ చర్యల ద్వారా పంటలను అభివృద్ధి చేశారు. అంతే కాకుండా క్వింజియాంగ్ ప్రాంతంలో ఎడారి భూములను కూడా సేద్యపు భూములుగా మార్చారని ఈ రాష్ట్రంలో మూడు మాసాలు పర్యటించిన భారతీయ వ్యవసాయశాస్త్ర నిపుణుడుడాక్టర్ కె.ఎమ్.అళలుంకర్ పేర్కొన్నారు.

రాజధాని వార్తలు

సంకర కనకారావుకు షష్టిపూర్తి

రాష్ట్రీయ నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ సంకర కనకారావుకు ఈనెల 16వ రవీంద్రభారతిలో షష్టిపూర్తి జరపడానికి ఒక సంఘం ఏర్పడింది.

తెలుగుదేశంలో చేరిక

రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ బ్లాకులోని హైదరాబాద్ జిల్లా, భారత్ రక్షక సమితి అధ్యక్షులైన శ్రీ జి. మోహనరెడ్డి గారు వారి అనుయాయులైన శ్రీ కె. సురేందర్ రెడ్డి, సర్పంచ్ కొత్తపేట్ ఆర్. వీరారెడ్డి, సర్పంచ్ రాగన్నగూడెం శ్రీ యం. రంగారెడ్డి, సర్పంచ్, కొత్తూరు శ్రీ యం. మోహన్ రెడ్డి యస్. యస్. సి. యస్. టి. వర్గాన్ ఉరయంజార్ తమ చేయి కుంటి మిత్ర కార్యకర్తలతో తెలుగుదేశంలో చేరారు.

భారత డెవలిక్స్ నాటక పోటీలు

ఈ. డి. ఎల్. అసిస్టర్స్ అసోసియేషన్ 1983 జనవరి మొదటివారంలో సాంఘిక జానపద పోటీలు పెద్ద ఎత్తున జరుపనున్నది. అందుకుగాను అన్ని పొట్టిహాస్య నాటక సమాజాలు పాల్గొనవచ్చు. వివరాలకు వెంకట్, కల్పనరీ కమిటీ భారత డెవలిక్స్ లిమిటెడ్ సాంబశివ్ నగర్, హైదరాబాదు 500 258 అని వ్రాయవచ్చు. ఫోను నంబరు 49081/38.

నగర జనతాపార్టీ పాదయాత్ర

మహీధరాబాదు నియోజకవర్గం జనతా పార్టీ నాంపల్లి మండలి 11 వ తేదీ ఉదయం 9 గంటలకు శ్రీ వాయిని నరసింహారెడ్డి (ఎంఎల్ఎ) నాయకత్వాన నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కొరకు పాదయాత్ర జరిగింది.

రాస్తారోకో

అఖిల భారత యువజన సమాఖ్య హైదరాబాదు నగర శివారు ప్రాంతాల ప్రజలకు సమీపంగా 11 వ తేదీ ఉదయం రాస్తారోకో కార్యక్రమం జరిగింది.

మహిళా జూనియర్ డాక్టర్లకు హాస్టలు సదుపాయం

ఉస్మానియా మెడికల్ కాలేజి, ఆస్పత్రులలో మహిళా జూనియర్ డాక్టర్ల మెడికల్ కాలేజి లేడీస్ హాస్టళ్లలో జరగ చేయనున్నారు. వారిని ఈ మధ్య పలువురు భాగ్య చెయ్య వలసిందని నోటీసు ఇచ్చారు. అ జూ ని య ర్ డాక్టర్లకు హాస్టలు సదుపాయం లేక పోగా వారు ఇబ్బందులకు గురి అవుతారని హౌస్ సర్జన్ అసోసియేషన్ ప్రెసిడెంటు డాక్టరు కె. సు రే ష్, డా. జి. పురుషోత్తం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి సరోజిని పుల్లారెడ్డిని తలుపుకోగా, ఆమె వెంటనే వైద్య విద్యాశాఖ డైరక్టరు డాక్టరు వి. ఎస్. అరి, కె హుంబాడ్‌లను, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ అప్పారిలో చర్చలు జరిపి మహిళా జూనియర్ డాక్టరు ప్రస్తుతానికి లేడీస్ హాస్టలులో ఉండవచ్చునని, త్వరలో వారికి మెడికల్ కాలేజి ఆవరణలో ఒక భవనాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

టి. వి. లో బ్రిస్బేన్ కామన్‌వెల్త్ క్రీడలు

హైదరాబాదు, అక్టోబర్ 13:

హైదరాబాదు టి. వి లో 16 వ తేదీనుండి బ్రిస్బేన్‌లో జరిగిన 12 వ కామన్‌వెల్త్ క్రీడలను రోజువారి కార్యక్రమం తరువాత 5.15 నుండి చూపడం జరుగుతుంది.

"పదవీ వ్యామోహం లేదు"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 13: పదవీ వ్యామోహంతోను లేక మూలుగు కట్టుకో దానో తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజల ముందుకురాలేదని విస్పష్టంగా ప్రజలకు సేవ చేసేందుకు మాత్రమే వచ్చానని ఆ పార్టీ అధ్యక్షుడు శ్రీ నందమూరి తారక రామారావు స్పష్టం చేసారు.

శ్రీ రామారావు నిన్నటితో తన వాలుగు రోజుల కృష్ణాజిల్లా పర్యటనను ముగించారు. మంగళవారంనుంచి పశ్చిమ గోదావరిజిల్లాలో పర్యటిస్తారు. తెలుగుదేశం క్షామనివారణ నిధి సమీకరణకోసం యాత్రను శ్రీ రామారావు ప్రారంభించి నేటికి 9 వ రోజు.

కృష్ణాజిల్లాలో కాంగ్రెస్ నియోజక వర్గాలుగా ఉన తిరువూరు మైలవరం, విజయవాడ, కంకిపాడు అవనిగడ్డ ముదినేపల్లి నియోజక వర్గాల్లోఅయన ఈ వాలుగు రోజులుగా పర్యటించడం, అనేక అయన ప్రసంగించిన సభలకు అధికసంఖ్యలో ప్రజలు హాజరుకావడం మొత్తం జిల్లాలోని అన్ని జిల్లాలోను అయనకు జరుగుతున్న నీరాజనం పట్ల జేజేలు పలకడం మానిన రాజకీయ పరిశీలకులు అయన ఈ పర్యటనకు విశేష ప్రాముఖ్యతను ఘనుస్తారు.

శ్రీ రామారావు ప్రదర్శించిన కఠోర వైన దీక్ష ముఖ్యంగా ప్రజలపుకి నిస్పృహం కలిగించింది.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ నిన్నపనేని కోటేశ్వరరావు నియోజక వర్గమైన ముదినేపల్లి సెంటర్‌లో నిన్న జరిగిన బహిరంగ సభకు 30—40 వేలమంది ప్రజానీకం హాజరుకావడంకూడా పెద్ద విశేషంగా అక్కడి ప్రజలు చెప్పుకోవడం విన్పించింది.

శ్రీ రామారావు ఎంధ్యాహ్నం 12 గంటలకు బందరు నుంచి బయలుదేరి పెడన, నందమూరు, ఎలమంజులూరు, అర్తమూరు, బంటుమిల్లి,మల్లేశ్వరం,జయపురం, తుమ్మిడి మల్లపరాజుగూడెం, కొత్తపల్లి,శ్రీ హరిపురం, ఎడాది మీదుగా ముదినేపల్లి చేరేసరికి రాత్రి 7 గం. లు అయింది. అక్కడ సుమారు ఒక గంటసేపు ప్రసంగించి మండవల్లి, కైకలూరు వైపు తన యాత్ర కొనసాగించారు.

శ్రీ రామారావు ఆదివారం రాత్రిఅంతా విరామం లేకుండా తన దినచర్యలాగా పర్యటన సాగించారు. కోడూరు, అవనిగడ్డ,చల్లపల్లిల్లో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభల్లో ప్రసంగించారు.

కోడూరులో బహిరంగసభ ఆయ్యేసరికి తెల్లవారు జాము అయింది. అక్కడి నుంచి పెడనవచ్చి పూరివెలుపల ఒక్క గంటమాత్రం విరామం ఇచ్చి తిరిగి సోమవారం ఉదయం బందరులో పర్యటనను ప్రారంభించారు.

తుమ్మిడి మల్లపరాజుగూడెం గ్రామాల మధ్య సాయంత్రం 3 గం. లకు చేరుకొని, తన కూడా వచ్చేవారికి భోజనం అందేవరకు కదలనని శ్రీ రామారావు భీష్మించుకొనికూర్చున్నారు.

శ్రీ రామారావు ఇవాళ బందరులో మాత్రం పర్యటిస్తారని , బంటుమిల్లి వైపు అయన పర్యటన నేటికి వాయిదా పడిందని ఉదయం ఒక వార్త పొక్కడంతో అయన ప్రయాణం వాయిదా పడిందని అయా గ్రామాల ప్రజలు నిమ్మకుండటం, కారు ఇవాళ వస్తున్నారని తెలిసి పొదావిడిగా ఏర్పాట్లు చేసుకొనడంచేయవలసి వచ్చింది.

కూడా వున్నవారికి పులిహోర,అన్నం పొట్లాలు అందాక వో గంట విరామం ఇచ్చి పర్యటన తిరిగి ప్రారంభించారు.

శ్రీ రామారావు తన బృందం అక్కడ మకాం చేశారని తెలిసి చుట్టు ప్రక్కల నుంచి అనేకమంది అక్కడకు రావడంతో అక్కడ కూడా ఒక బహిరంగ సభగా తయారైంది. శ్రీ రామారావు ముందే ప్రసంగించిన వో పేరు, కొన్ని పాటలు, అక్కడ వినిపించేయడంతో అక్కడ చేరిన వారికి ఉత్సాహం కలిగింది.

అణ్వాయుధ శక్తి గల ఓటు

వోటు ఒక అణువు వంటిది, దానిని శాంతి, సంక్షేమాలకు వాడవచ్చు. వినాశనానికీ వాడవచ్చు ఎటువంటి ఆయుధం మీ చేతిలో ఉంది. ఎలా సద్వినియోగం చేసుకొంటారన్న విషయాన్ని మీకే వదిలి పెడుతున్నాను. అని శ్రీ రామారావు తన ప్రసంగంలో పేర్కొన్నారు.

అధికార వ్యామోహంతో పార్టీనిర్మాణం చేయలేదు., మూటలు కట్టడంకోసం అంతకంటే కాదు. అటువంటి మూటలు నమ్మటమే నిజమాతే మీ వద్దకు వచ్చాను.

తెలుగు దేశం పార్టీని రాష్ట్ర ప్రజలకు అంకితం చేస్తున్నాను. జయాపజయాలతో నాకు పని లేదు. ఆ బాధ్యత మీకే వప్పగిస్తున్నాను అని శ్రీ రామారావు ముదినేపల్లి సభలో పేర్కొన్నారు.

36 ఏళ్లుగా కాంగ్రెస్ నాయకులు చేసే వాగ్దానాలు వట్టి బూటకపు వాగ్దానాలని నీట మీద వ్రాతలని తేలిపోయింది. గ్రామాభివృద్ధి, బడుగు వర్గాల ఉద్ధరణ జరగలేదు. ఇప్పటికైనా వోటును సద్వినియోగం చేసుకోండి అని శ్రీ రామారావు అన్నారు.

కేంద్ర ప్రభుత్వం పక్షపాత బుద్ధితో వ్యవహరిస్తున్నదని, పాలుగున ప్రాంతీయ పార్టీ అధికారంలో వున్న రాష్ట్రం ఎంతో నుండంజ వేస్తున్నదని, ఆరు కోట్లు తెనుగు ప్రజలకు 60కోట్ల సమస్యలు ఉన్నాయని, అయితే బ్రతుకే ఒక సమస్యఅయిపోయిన తెలుగువాడికి భవిష్యత్తు, సమస్యపరిష్కారం ఒక్క తెలుగుదేశంవల్లనే సాధ్యమని ఆయన అన్నారు.

పాలకుల అధికార దుర్వినియోగాన్ని విమర్శిస్తూ, సభ్యతా ప్రపంచంలో ఇంత కంటే మోసం మరొకటి ఉండదని ఆయన అన్నారు.

దేశ సంక్షేమాన్ని అపవిత్రం చేస్తున్న వారికి గుణపాఠం నేర్పమని ఆయన పిలుపు ఇచ్చారు.

బంటుమిల్లివద్ద శ్రీ రామారావు ప్రసంగం ప్రారంభించిన సమయానికి మొదట కేవలం వందమంది ఉండగా, పదు నిముషాల్లోనే 5 వేల మంది ప్రజలు బిలబిలమంటూ వచ్చేశారు.

శ్రీ రామారావు ఎక్కడకు వెళ్లినా తన పార్టీ ఆశయాలను సిద్ధాంతాలను ప్రజల మనస్సుకు పట్టేలా చేయడం కోసం కాలాలు కొంత సుదీర్ఘంగానే ఉపన్యాసాలు చేశారు. తన ఉపన్యాసాలు భావాలు వాటితో ఆలోచనను రేకెత్తింప చేయాలని తాపే తన మాటల్లో చెప్పారు.

అనేక చోట్ల శ్రీ రామారావు వ్యాన్ దిగి పతాకావిష్కరణలు చేశారు. జయపురం , ముదినేపల్లి వద్ద పెద్ద ఎత్తున బారసంచా కాల్చారు.

చిన్న గ్రామమైన తుమ్మిడిలో స్కూలు వద్ద జరిగిన సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు.

మల్లపరాజుగూడెం వద్ద గ్రామంలోనే రెండు చోట్ల ఆపి ప్రసంగించాలని కోరడంతో, శ్రీ రామారావు క్రమశిక్షణ లేనందువల్లనే, ఈ జాతి ఇలా చచ్చిపోయిందని ఆవేదన వెలిబుచ్చారు.

కొత్తపల్లి గుడి వద్ద ప్రసంగిస్తూ దేవుడు ఎక్కడో లేడు, మీలో, నాలో అందరిలో ఉన్నాడు. అదే మానవతవాదం, సూర్యుడిని అరచెయ్యి అడ్డం పెట్టి ఆపలేరు, యువ శక్తిని వృధా చేసుకోవద్దు, క్రమబద్ధంగా చేసుకొని సద్వినియోగం చేసుకోండి అని హితవు చెప్పారు.

సింగరాయ పాలెం, శ్రీహరి పురం మున్నగు చోట్ల వదులు, వందల రూపాయల కరెన్సీని దండలుగా వేసి శ్రీ రామారావుకి సమర్పించారు.

దేశ సౌభాగ్యంకోసం, జాతి గౌరవంకోసం
ప్రజాస్వామ్యపరిరక్షణకోసం, దుష్టశక్తుల్ని
నిర్మూలిస్తానని మాటిస్తూ

అక్టోబర్ 27 విడుదల!

పల్లవి దేవి ప్రొడక్షన్స్

నిర్మాతలు: యస్.వెంకటరత్నం, కె.దేవీవరప్రసాద్
దర్శకత్వం: కె.బాపయ్య

రచన పరుచూరి బ్రదర్స్ పాటలు వేటూరి సంగీతం చక్రవర్తి
ఫొటోగ్రఫీ యస్ వెంకటరత్నం కూర్పు కోటగిరి వెంకటేశ్వరరావు
పీఆర్వో: నవభారత్ స్టిల్స్: రామకృష్ణ ఆంధ్రప్రజ యూనిట్

నేడే ఉదయం ఆటతో గొప్ప ప్రారంభం !

బాలనాగమహేంద్ర
నాగు పెకుమరాజు సమర్పించు
నాగమల్లి

వెంకటేశ్వర ఏ/సి
11-00 2-15 6-00 9-00
మంజు సిద్ధార్థబాబు
(నేడు ఉదయం 11.15 గం.కు) 17నుండి 17 వ తేదీ వరకు ఉ. 10-15 గం.కు
మీరా ఏ/సి
11-00 2-15 6-00 9-00

విమల్ ఏ/సి
11-45 2-30 6-30 9-15
శ్రీ రమణ ఎ.సి
11-30 2-45 6-30 9-30
శ్రీ దేవి ఏ/సి
11-45 3-00 6-45 9-45
గీత ఏ/సి పామర్రు

అడ్వాన్సు బుకింగ్ : వెంకటేశ్వరలో రోజూ ఉ. 11 నుండి 1 గం. వరకు & సా. 4 నుండి 5 గం. వరకు.
— శ్రీనివాసా ఫిలిమ్స్ రిలీజ్

రేపే ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల
ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

ఈ చిత్రంలోని పాత్రలు చేసిన ఎవరినీ ఉద్దేశించినదికాదు

సంగం ఏ/సి—సైదాబాదు
11-00 2-30 6-00 9-00
మీరా డీలక్స్ ఏ/సి—సైదాబాదు
ఉ. 10-45 2-15 5-45 8-45
కోణార్క్ శోభన
ఏ/సి—దిల్‌సుఖ్‌నగర్ బాలాజీ
ఉ. 11-30 2-45 6-15 9-15
చిత్రాణి సికింద్రాబాదు
ఉ. 10-45 2-15 6-00 9-00
సత్యం 70ఎంఎం అనార్కలి
ఉ. 12-15 3-15 6-45 9-45

సాగర్ ఆదిక్స్
ఉ. 11-45 2-45 6-30 9-30
లత ఏ/సి—నాంపల్లి
రోజూ ఉ. 11-15 గంటలకు
దుర్గాకళామందిర్ అశోక్
పరంగర్ పద్మకొండ
జయలక్ష్మి రాఘవమహల్
నిజామాబాదు ఖమ్మం

అడ్వాన్సు బుకింగు:— సంగం ఏ/సి నందు సైదాగలికి రోజూ ఉ. 11 నుండి 1 గం. వరకు. & సా. 4 నుండి 5.30 గం. వరకు గలదు.
—సైదాబాదు శ్రీ విజయకృష్ణా ఫిలిమ్స్.

రెండవ ప్రాంతీయ ఇరిగేషన్ మహాసభ

కడప, అక్టోబర్ 13

విద్యితకాలంలో ఇంజనీరు దుర్భిక్ష పరిస్థితులు తొలగింది ఇరిగేషన్ అవసరాలను పథకాల ద్వారా ఎలా పెంపొందించగలరో తెలుసుకొనేందుకే రెండవ ప్రాంతీయ ఇరిగేషన్ మహాసభ ఇక్కడ జరుపదలిచామని మేజరు ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ పిడిపోలు వెంకటస్వామి. మైనరు ఇరిగేషన్ మంత్రి శ్రీఅగిళం విరన్నవిలేఖరులకు తెలిపారు. అమలులో వున్న 446 పథకాలు పూర్తి కావలసిన శ్రీ వెంకటస్వామి చెప్పారు. ఇందులో 110 పథకాలు రాయలసీమలోనే వున్నాయన్నారు.

ఇరిగేషన్ దర్యాప్తు శాఖ సిబ్బంది తమ పదులను సరిగా నిర్వర్తించడం లేదన్నారు. అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ప్రోత్సాహాలు ఇవ్వాల్సిన అవసరం కలదని మాట్లాడారు. పంటకాల్వల నిర్మాణ లో జాప్యం జరుగుతోందన్నారు. సిమెంటు కరీవి నిరోధించాలని కోరారు. బాకి పన్ని పథకాలను పూర్తిచేయాలని ఇంజనీర్లకు విజ్ఞప్తి చేశారు. రైతుల పట్టిని అమలు చేయవచ్చన్నారు.

రాయలసీమకు సమగ్ర పథకం గురించి ప్రత్యేకంగా అధ్యయనం చేయాలనుకుని, దానిలో చేర్చదగిన ఉప పథకాలు కొన్ని పంచవర్ష ప్రణాళికలోకి, ప్రాంతీయ ప్రణాళికలోకి కలుపవలసి వస్తుందని వివరించారు.

ఏటూరు ధవళేశ్వరం పెద్దవాగు పథకాలను 20 వేల ఎకరాలను సాగుచేయాలని సూచించారు. ఇందుకు రు. 9 లక్షలు ఖర్చవుతుంది. దుర్భిక్ష పరిస్థితులు దృష్ట్యా మైనరు ఇరిగేషన్ పథకాలకు ప్రాముఖ్యం పెరుగుతోందని మంత్రి శ్రీ మీరిపు అన్నారు. ఇందుకు రు. 21 కోటు కేటాయించినట్లు తెలిపారు.

భూగర్భజలాన్ని పెంచి కితియాలని సూచించారు. ఊట చెరువుల నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామన్నారు.

అంతర్జాతీయ క్రికెట్ మహాసభపై కల్లిచరణ్ విమర్శ

దిల్లీ, అక్టోబర్ 13

ప్రపంచ క్రికెట్‌లో జాతి వివక్షత పాటించే దక్షిణాఫ్రికాను తిరిగి చేర్చుకునేందుకు అంతర్జాతీయ క్రికెట్ మహాసభ (ఐ. సి. సి.) విరాళ సేకరణ వెస్టిండీస్ మాజీ కెప్టెన్ అల్విన్ కల్లిచరణ్ విమర్శించారు. త్వరలో ఆదివ్యాంలో జరిగే క్రికెట్ పోటీలలో పాల్గొనేందుకు ఆయన ఇక్కడికి వచ్చారు.

ఈ దేశంలో అన్ని జాతులవారితో క్రికెట్ ఆడాలన్న ఐ. సి. సి. కోర్కెను దక్షిణాఫ్రికా అంగీకరించదని, కాని దక్షిణాఫ్రికాకు తిరిగి సభ్యత్వం ఇచ్చేందుకు ఐ. సి. సి. ఎందుకు విరాళం సేకరించిందో తనకు అర్థం కావడంలేదని ఆయన అన్నారు.

రాష్ట్రపతి ఆరోగ్యం తృప్తికరం

హనన్, అక్టోబర్ 13

రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ తృప్తికరంగా కోలుకుంటున్నట్లు గంగెకాయ వ్యాధుల వంశ్య వైద్యులు తెలిపారు. ఆయన మరో వారం రోజులు ఈ కేంద్రంలో ఉంటారని భావించబడుతున్నది. తమ గదిలో ఇప్పుడిప్పుడే లేచి నడవగలుగుతున్నారు. మామూలు ఆహారం కూడా తీసుకుంటున్నారు.